# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 223 పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం- 21- ఆగస్టు - 2025


## థర్డ్‌క్లాస్ సీఎం పెట్టిన అభ్యర్థిని సమర్థించే ప్రసక్తే



## పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి రాలేదన్న కేటీఆర్



- 2 లక్షల టన్నుల ఎరువులు తీసుకువచ్చేవారికి మద్దతు అన్న కేటీఆర్
- తెలంగాణలో రెండు నెలలుగా దయనీయ పరిస్థితి ఉందని ఆందోళన

హైదరాబాద్: ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తాము ఎవరికి మద్దతు ఇస్తామో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి సెప్టెంబర్ 9 లోపు ఎవరు 2 లక్షల టన్నుల ఎరువులు తీసుకువస్తారో ఆ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందని ఆయన తేల్చి చెప్పారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో రెండు నెలలుగా మిగతా..2లో

## హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకునే వారికి

# ప్రజలే అడ్డుకట్ట వేయాలి

## గచ్చిబౌలి రిజిస్ట్రార్ ఆఫీసులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన

- భాగ్యనగరాన్ని విశ్వనగరాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపు
- 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేశారని కితాబు
- మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని పలు సంస్థలు నిర్మించారని ఆయన గుర్తు చేశారు.



2లో..

హైదరాబాద్ : రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రులుగా వ్యవహరించిన నారా చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని అన్నారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి ముఖ్యమంత్రులు అభివృద్ధి చేసినట్లు ఆయన వెల్లడించారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు? : గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని పలు సంస్థలు

## యూరియా ఇవ్వకపోతే తీవ్ర ఉద్యమమే..

## తేల్చి చెప్పిన హరీష్ రావు



- రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు.
- కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అగ్ర తాంబూలం ఇస్తే రేవంత్ ప్రభుత్వం అద:పాతాళానికి తొక్కుతోందని మండిపడ్డారు.

తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. మిగతా..2లో

## కాంగ్రెస్‌కు ఝలక్.. కేంద్ర బిల్లును స్వాగతించిన శశిథరూర్

కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మరోసారి స్వంత పార్టీకి ఝలక్ ఇచ్చారు.

కాంగ్రెస్ అగ్రనేతలు వ్యతిరేకిస్తున్నా శశిథరూర్ మాత్రం బీజేపీ సర్కారు కొత్తగా తెచ్చిన బిల్లును స్వాగతిస్తున్నారు.



న్యూఢిల్లీ : కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మరోసారి స్వంత పార్టీకి ఝలక్ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేతలు వ్యతిరేకిస్తున్నా శశిథరూర్ మాత్రం బీజేపీ సర్కారు కొత్తగా తెచ్చిన బిల్లును స్వాగతించారు. మంచి బిల్లు అంటూ కితాబిచ్చారు. ఇవాళ లోక్‌సభలో మోదీ సర్కారు కొత్తగా మూడు బిల్లులను ప్రవేశపెట్టింది. అందులో తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరసగా 30 రోజులపాటు కస్టడీలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా, ముఖ్యమంత్రులనైనా మిగతా..2లో

## గోదావరికి పోటెత్తుతున్న వరద

సుడులు తిరుగుతూ సముద్రం వైపు

భారీ వర్షాల కారణంగా గోదావరిలో

కొనసాగుతున్న వరద ప్రవాహం

కోతకు గురై వరద నీటిలో కలిసిపోతున్న

సారవంతమైన లంక భూములు



తూర్పు గోదావరి జిల్లాలోని ధవళేశ్వరం బ్యారేజీ నుంచి సుమారు తొమ్మిదిన్నర లక్షల క్యూసెక్కుల వరద నీటిని సముద్రంలోకి వదలడంతో వృద్ధ గౌతమి, గౌతమీ గోదావరి నది పాయలు పోటెత్తుతున్నాయి. మిగతా..2లో

## పిఠాపురం మహిళలకు పవన్ కల్యాణ్ శ్రావణ శుక్రవారం కానుక

- 10 వేల మందికి చీరలు, పసుపు, కుంకుమల పంపిణీకి ఏర్పాట్లు
- పాదగయ క్షేత్రంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాల నిర్వహణ
- ఆగస్టు 22న ఐదు విడతలుగా కార్యక్రమం
- కూపన్ల ఆధారంగా సమయాల కేటాయింపు
- ఏర్పాట్లలో పోలీసులు, జనసేన వాలంటీర్లు



2లో

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తన నియోజకవర్గ మహిళలకు

## సాక్షి మీడియాపై టీటీడీ ఛైర్మన్ పరువు నష్టం దావా



2

టీటీడీపై అసత్య ప్రచారం విషయంలో సాక్షి మీడియాపై

టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు పరువు నష్టం దావా వేశారు.

తిరుమలపై సాక్షిలో అసత్య ప్రచారం చేస్తున్నారని లీగల్ నోటీసులో తెలిపారు.

సాక్షి మీడియా తక్షణమే టీటీడీకి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

టీటీడీకి రూ.10 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని నోటీసులో పేర్కొన్నారు.

తిరుమల,ఆగస్టు20: టీటీడీపై అసత్య ప్రచారం విషయంలో సాక్షి మీడియాపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు పరువు నష్టం దావా వేశారు. తిరుమలపై సాక్షిలో అసత్య ప్రచారం చేస్తున్నారని లీగల్ నోటీసులో తెలిపారు. సాక్షి మీడియా తక్షణమే టీటీడీకి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## మూఢనమ్మకాల నిర్మూలన చట్టాన్ని చెస్తాం

పిసిసి అధ్యక్షుడు బొమ్మ.మహేష్ కుమార్ గౌడ్.





హైదరాబాద్ , (మరో ఉదయం) : :తెలంగాణ రాష్ట్రం లో త్వరలో జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో మూఢనమ్మకాల నిర్మూలన చట్టం చట్టం చేస్తామని పిసిసి అధ్యక్షుడు,యం ఎల్ సి బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. హేతువాదినరేంద్ర దబ్బోల్కర్ వర్ధంతి, జాతీయ సైంటిఫిక్ టెంపర్ డే పునస్కరించుకొని. మూఢనమ్మకాల నిర్మూలన చట్ట సాధన సమితి అధ్వర్యంలో మూఢనమ్మకాలు నిర్మూలన చట్ట సాధన స పై చర్చా గోష్టి ని బుధవారంనాడు సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఐలమ్మ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అధిగాగా హాజరైన పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ మూఢనమ్మకాల నిర్మూలన ముసాయిదా చట్టాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో మూఢనమ్మకాల నిర్మూలన చట్టం ఎంతో అవసరం వుందన్నారు. నిరక్షరాస్యులే కాకుండా ఉన్నత చదువులు చదివిన వారే మూఢనమ్మకాల భ్రమలో వున్నారన్నారు.ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాజ్యసభలో జాతీయ స్థాయి లో చట్టం చేయాలని డిమాండ్ చెసినందున అది మాకు ఆదేశం అయినందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి చట్టం చెస్తామని అన్ని పార్టీలు కూడ మద్దతు ఇస్తారని ఆశించారు.కాంగ్రెస్, కమ్యూనిస్టు లు కలిసి మతోన్మాదాన్ని అడ్డుకొవాల్సిన అవసరం వుందన్నారు.ఎన్నికల సమయంలో నే రాజకీయాలు అని తర్వాత అభివృద్ధి పై కలిసి పనిచేయాలన్నారు.విద్య,ఆరోగ్యం పై ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ మూఢనమ్మకాలు సమాజాన్ని పట్టిపిడిస్తుందన్నారు. సమాజంలో చైతన్యం పెరిగేకొద్ది మూఢనమ్మకాలు పెరుగుతున్నాయన్నారు. బాణమతి,మంత్రాల పేరుతో ఎస్సీ ,బిసిలను సజీవ దహనం చేస్తున్నారన్నారు.తొమ్మిది రాష్ట్రాలలో మూఢనమ్మకాల నిర్మూలన చట్టాలు చేసినందున తెలంగాణ లో కూడ చట్టం చేయాలని ముఖ్యమంత్రి, డిప్యూటీ సియం లకు నివేదిక సమర్పిస్తామన్నారు.

### రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ

దేశంలో సైంటిఫిక్ టెంపర్ ను మొదటి ప్రధాని నెహ్రూ పెంపొందించారన్నారు. కాంగ్రెస్ సోషలిస్టు దేశంగా మార్చేందుకు పని చెస్తుందన్నారు. బిఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్సి కర్నే ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం చట్టం తీసుకరావాలని మా పార్టీ మద్దతు ఇస్తుందన్నారు. ప్రజల విశ్వాసాన్ని గౌరవిస్తునె మూఢనమ్మకాలను వ్యతిరేకించాలన్నారు. సిపియం రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు అబ్బాస్ మాట్లాడుతూ ఎఐ సాంకేతిక పరిజ్ఞానం తో మూఢ విశ్వాసాలను ప్రచారం చెస్తున్నారన్నారు.మూఢనమ్మకాల నిర్మూలన చట్టం కొసం పొరాడుతమన్నారు.ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి రాష్ట్ర నాయకులు ఝాన్సీ, సిపిఐ యం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు సదానందం, విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలకర శ్రీ నివాస్,మూఢనమ్మకాల నిర్మూలన చట్ట సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ రమేష్ , మానవ వికాస సమితి కేంద్ర నాయకులు సాంబశివరావు,దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, కులనిర్మూలన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వహిద్,జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షురాలు స్వరాజ్య లక్ష్మీ, విజ్ఞానదర్శిని రాష్ట్ర అధ్యక్షుడు అదామ్ రాజ్,వివిధ సంఘాల నాయకులు గుత్తా జొస్నా, స్కైలాబ్,అనసూయ, స్వరూప, అనురాధ,జ్యోతి,కృష్ణ చంద్ ,రవి తేజ,జాన్ తదితరులు పాల్గొన్నారు.


## టిక్ టాక్ అకౌంట్ ను ప్రారంభించిన వైట్ హౌస్..

- నిషేధం కత్తి వేలాడుతున్న తరుణంలో... టిక్ టాక్ లోకి ఎంట్రీ ఇచ్చిన వైట్ హౌస్
- బ్యాన్ చేస్తామన్న యాప్‌లోనే ఖాతా ప్రారంభం
- గతంలో నిషేధానికి మద్దతిచ్చి, ఇప్పుడు వెనక్కి తగ్గిన ట్రంప్



ఢిల్లి : ఒకవైపు టిక్ టాక్ పై నిషేధం కత్తి వేలాడుతుండగానే, మరోవైపు అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ అనూహ్యంగా చైనాకు చెందిన ప్రముఖ సోషల్ మీడియా యాప్ టిక్‌టాక్‌లోకి అడుగుపెట్టింది. జాతీయ భద్రతకు ముప్పు ఉందంటూ ఏ యాప్‌నైతే నిషేధించాలని అమెరికా సర్కార్ భావించిందో, ఇప్పుడు అదే వేదికగా తమ ప్రచారాన్ని ప్రారంభించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మంగళవారం వైట్ హౌస్ అధికారికంగా టిక్‌టాక్ ఖాతాను ప్రారంభించి, తొలి పోస్టును కూడా విడుదల చేసింది. "మేము తిరిగి వచ్చాం! వాట్స్ అప్ టిక్‌టాక్?" అనే క్యాప్షన్‌తో 27 సెకన్ల నిడివి ఉన్న వీడియోను వైట్ హౌస్ పోస్ట్ చేసింది. ఈ ఖాతా తెరిచిన గంటలోనే సుమారు 4,500 మంది ఫాలోవర్లు వచ్చి చేరారు. ఈ పరిణామం ట్రంప్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని స్పష్టం చేస్తోంది. చైనాకు చెందిన బైట్‌డాన్స్ సంస్థ యాజమాన్యంలో నడుస్తున్న టిక్‌టాక్‌ను మిగతా..2లో

## ఎల్లుండి బీహార్, పశ్చిమ బెంగాల్‌లలో ప్రధాని పర్యటన



2లో..

- ఎల్లుండి ప్రధాని నరేంద్ర మోదీ బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో పర్యటిస్తారు.
- బీహార్‌లోని గయలో దాదాపు రూ.13,000 కోట్ల విలువైన ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేస్తారు.

## లోక్‌సభలో మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టిన అమిత్ షా

- జేపీసీకి సిఫార్సు చేసిన అమిత్? షా
- ప్రతిపాదిత బిల్లులు రాజ్యాంగం, సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్నట్లు విపక్షాలు ఆరోపించాయి.
- ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే బిల్లులను కేంద్ర హోం మంత్రి అమిత్ షా లోక్ సభలో ప్రవేశపెట్టారు.



ఢిల్లి : తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రులను పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లుతో సహా మూడు బిల్లులను కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా ప్రతిపక్షాల నుంచి పెద్దఎత్తున నిరసన వ్యక్తమైంది. బిల్లుల కాపీలను చింపి అమిత్? షాపైకి విసిరారు. ప్రతిపాదిత బిల్లులు రాజ్యాంగం, సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్నట్లు విపక్షాలు ఆరోపించాయి. అయితే ఈ బిల్లులను హడావుడిగా తీసుకొచ్చారనే విమర్శలను మిగతా..2లో

## మొదటి పేజీ తరువాయి

### పిఠాపురం మహిళలకు పవన్ కల్యాణ్ శ్రావణ శుక్రవారం కానుక

శ్రావణమాస కానుకను ప్రకటించారు. శ్రావణమాసంలో చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని, 10 వేల మంది మహిళలకు చీరలతో పాటు పసుపు, కుంకుమలను అందించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 22వ తేదీన పిఠాపురంలోని ప్రసిద్ధ శ్రీ పాదగయ క్షేత్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అక్కడి ఉమా కుక్కుటేశ్వరస్వామి, పురుహూతిక అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు జరపనున్నారు. ఈ వ్రతాల్లో పాల్గొనే మహిళలకు ఈ కానుకలను అందజేయనున్నారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు, రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఐదు విడతలుగా వరలక్ష్మీ వ్రతాలను నిర్వహిస్తారు. ప్రతి విడతకూ అంబిక, భ్రమరాంబ, చాముండి, దుర్గ, ఈశ్వరి అని అమ్మవార్ల పేర్లతో నామకరణం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే మహిళల కోసం గురువారం నుంచే కూపన్ల పంపిణీ ప్రారంభం కానుంది. ప్రతి కూపన్‌పై నిర్దిష్ట సమయాన్ని ముద్రిస్తారు. మహిళలు తమకు కేటాయించిన సమయానికి ఆలయానికి చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు. మధ్యాహ్నం 1 గంట తర్వాత వచ్చే మహిళలకు కూడా కానుకలు అందజేస్తామని స్పష్టం చేశారు. ఈ బృహత్కార్యక్రమాన్ని దేవాలయ సిబ్బంది, పోలీసులు, జనసేన వాలంటీర్లు సమన్వయంతో పర్యవేక్షించనున్నారు.

### పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి రాలేదన్న కేటీఆర్

దయనీయమైన పరిస్థితి నెలకొందని కేటీఆర్ అన్నారు. యూరియా కోసం రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనం వల్ల ఇలాంటి పరిస్థితి దాపురించిందని విమర్శించారు. ఎరువుల బస్తాల కోసం రైతులు ఎన్నో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎప్పుడూ ఇలాంటి దుస్థితి రాలేదని గుర్తు చేశారు. వ్యవసాయ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి సమీక్ష చేయలేదని అన్నారు. ముందస్తు ప్రణాళిక లేకుండా పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ నేతలపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖతో ఇతర శాఖలకు సమన్వయం లేకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నిర్వాకం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఒక రైతు 3 బస్తాల యూరియా తీసుకుంటే నాన్-బెయిలబుల్ కేసు పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు బ్లాక్ మార్కెట్‌లో యూరియా విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీకి 51 సార్లు వెళ్లిన రేవంత్ రెడ్డి ఒక్క బస్తా యూరియా కూడా తీసుకురాలేకపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు రైతులను మోసం చేస్తున్నాయని కేటీఆర్ ఆరోపించారు.

### గోదావరికి పోటెత్తుతున్న వరద - సుడులు తిరుగుతూ సముద్రం వైపు

డాక్టర్ బీఆర్? అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ పోలవరం మండలం పరిధిలోని పశువుల్లంక వారధి వద్ద గోదావరి నది ప్రవాహం సుడులు తిరుగుతూ సముద్రం వైపు పారుతోంది. ఈ ప్రవాహ వేగానికి సారవంతమైన లంక భూములు కోతకు గురై వరద నీటిలో కలిసిపోతున్నాయి. లంకభూములే జీవనాధారంగా కొబ్బరి, ఇతర మెట్ట పంటలు పండించుకుంటూ జీవనం సాగించే చిన్న చిన్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎదురులంక వద్ద గౌతమీ నదీపాయకు రూ.80 కోట్లతో సుమారు 2 కిలోమీటర్లు రివిట్?మెంట్ పనులు చేపట్టి లంక భూముల కోతలకు అడ్డుకట్టు వేసింది. అదే విధంగా మిగతా ప్రాంతాల్లోనూ పనులు చేపట్టాలని స్థానిక రైతులు ప్రభుత్వాన్ని ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు. పడవల ద్వారానే రాకపోకలు: పశ్చిమ గోదావరి జిల్లాలోని సిద్ధాంతంలో వద్ద వశిష్ఠ గోదావరిలో నీటి మట్టం గడిచిన 24 గంటల్లో 5 అడుగుల మేర పెరిగింది. ఇప్పటికిప్పుడు ప్రమాదకర పరిస్థితి లేకపోయినా ఎగువ ప్రాంతాల్లో భారీవర్షాలు కురుస్తుండటంతో వరద ఉధృతి కొనసాగే అవకాశం ఉందని లంక గ్రామాల ప్రజలు, రైతులను అప్రమత్తం చేయాలని అధికారులు క్షేత్ర స్థాయి సిబ్బందికి ఆదేశాలిచ్చారు. ఆచంట మండలంలో అనగార్లంక, పెదమల్లం లంక, ఏటిదరి కోడేరులంక, మర్రిమూల, పుచ్చల్లంక గ్రామాల ప్రజలు పడవల ద్వారానే రాకపోకలు సాగిస్తున్నారు. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి 9.50 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి వదులుతున్నారు. మునిగిన గండి పోచమ్మ ఆలయం: అల్లూరి జిల్లా ఎటపాక సరిహద్దు వద్ద గోదావరి నీటి ప్రవాహం 43 అడుగుల ప్రమాద స్థాయికి చేరుకుంది. అధికారులు ఒకటవ నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గండి పోచమ్మ గుడి పూర్తిగా గోదావరి నీటిలో మునిగింది. చుట్టుపక్కల షెడ్లన్నీ గోదావరి జలాల్లో మునిగిపోయాయి. ప్రతివారం గండి పోచమ్మ దేవాలయాన్ని వేలాది మంది భక్తులు దర్శించుకుంటారు. పాడేరు డివిజన్లో వరి పొలాలు నీట మునిగాయి. ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ పైనుంచి వచ్చే వరద నీటితో కొన్ని ప్రాంతాలు జలదిగ్బంధంలో ఉన్నాయి.

### హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజలే అడ్డుకట్ట వేయాలి

హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోందని, మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పని చేయడం కావాలని, అమెరికాలో మన ఐటీ నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చామని, రాబోయే పది సంవత్సరాల్లో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ప్రస్తుతం మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారని, మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారని ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందామని, మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ జరగాలని తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవని, అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పిస్తుందని వివరించారు. పాతబస్తీ ఓల్డ్ సిటీ కాదు - ఒరిజినల్ సిటీ : హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకొనే వారికి ప్రజలే అడ్డుకట్ట వేయాలని, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మూసీ ప్రక్షాళన కొంతమందికి ఇష్టం లేదని, తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ పాత బస్తీ ఓల్డ్ సిటీ కాదని, ఒరిజినల్ సిటీ అని చెప్పారు. మూసీ ప్రక్షాళనతో ఓల్డ్ సిటీకి పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని హామీ ఇచ్చారు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించబోతున్నామని, రాష్ట్ర ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా కార్యాలయాలు నిర్మిస్తున్నామని అన్నారు. నగర అభివృద్ధి అడ్డుకునే వారు మనకు శత్రువేనని, హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజలే అడ్డుకట్ట వేయాలని రేవంత్ వ్యాఖ్యానించారు. “1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేశారు. హైదరాబాద్ అభివృద్ధిలో చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాత్ర ఉంది. మూసీ ప్రాంతంలో అభివృద్ధి జరగాలని ప్రభుత్వం సంకల్పిస్తుంది. మూసీ పరివాహక ప్రాంతంలో నైట్ ఎకానమీ రావాలని ప్రభుత్వం కోరుకుంటుంది. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుంది. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకునేవారికి ప్రజలే అడ్డుకట్ట వేయాలి.

### కాంగ్రెస్‌కు ఝులక్.. కేంద్ర బిల్లును స్వాగతించిన శశిథరూర్

పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. ఈ బిల్లుని విపక్ష పార్టీలన్నీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఈ బిల్లును క్రూరమైందిగా అభివర్ణించారు. అన్యాయంగా ముఖ్యమంత్రులను అరెస్టు చేస్తే పరిస్థితి ఏంటన్నారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని ప్రియాంక వ్యతిరేకిస్తే, అదే పార్టీకి చెందిన శశిథరూర్ మాత్రం ఇది మంచి బిల్లు అంటూ స్వాగతించారు. అంతేకాదు, ఇది ఇంగిత జ్ఞానానికి సంబంధించిన అంశం అన్నారు. ఈ బిల్లును మరింత అధ్యయనం చేసేందుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపే అంశం మీద కూడా శశిథరూర్ పాజిటివ్‌గా స్పందించారు. అది ఎంతో మంచి విషయమని.. మన ప్రజాస్వామ్యానికి ఎంతో మేలు చేస్తుందని తాను భావిస్తున్నట్లు తెలిపారు.

### టిక్ టాక్ అకౌంట్ ను ప్రారంభించిన వైట్ హౌస్..



అమెరికాలో విక్రయించాలని, లేదంటే నిషేధం తప్పదని గతంలోనే ట్రంప్ చట్టం తీసుకొచ్చారు. ఈ చట్టం ప్రకారం, జనవరి 19 నాటికే నిషేధం అమలు కావాల్సి ఉన్నా, అధ్యక్షుడు ట్రంప్ దానిని నిలిపివేశారు. ఆ తర్వాత జూన్ మధ్యలో మరో 90 రోజుల గడువు ఇచ్చారు. ఈ గడువు సెప్టెంబర్ మధ్య నాటికి ముగియనుంది. ఈలోగా చైనాకు చెందని సంస్థకు టిక్‌టాక్‌ను విక్రయించకపోతే అమెరికాలో దానిపై నిషేధం అమలు కావడం ఖాయం. అయితే, యువ ఓటర్లను ఆకట్టుకోవడంలో టిక్‌టాక్ కీలక పాత్ర పోషిస్తోందని భావించిన ట్రంప్, తన వైఖరిని మార్చుకున్నట్లు తెలుస్తోంది. గతంలో నిషేధానికి గట్టిగా మద్దతు పలికిన ఆయనే ఇప్పుడు దానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. వ్యక్తిగతంగా డొనాల్డ్ ట్రంప్‌కు టిక్‌టాక్‌లో 110.1 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. కానీ, 2024 నవంబర్ 5న జరిగిన ఎన్నికల రోజు తర్వాత ఆయన ఆ ఖాతాలో ఎలాంటి పోస్ట్ చేయలేదు. ఇక ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో వైట్ హౌస్‌కు ఎక్స్ లో 2.4 మిలియన్లు, ఇన్‌స్టాగ్రామ్‌లో 9.3 మిలియన్ల ఫాలోవర్లు ఉన్నారు.

# లోక్‌సభలో మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టిన అమిత్ షా

## మొదటి పేజీ తరువాయి

కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా తోసిపుచ్చారు. వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపనున్నట్లు ప్రకటించారు. నేరం చేస్తే ప్రధాని, సీఎంలు, మంత్రులకు సైతం ఉద్వాసన పలికేలా కేంద్రం ఈ మూడు కీలక బిల్లులను తీసుకువచ్చింది. ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే బిల్లులను కేంద్ర హెూం మంత్రి అమిత్ షా లోక్ సభలో ప్రవేశపెట్టారు. గవర్నమెంట్ ఆఫ్ యూనియన్ టెరిటరీస్ సవరణ బిల్లు, 130వ రాజ్యాంగ సవరణ బిల్లు, జమ్ముకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లులుగా వాటిని పేర్కొన్నారు. ఈ సమయంలో అధికార విపక్షాల మధ్య వాగ్వాదం జరిగింది. కాంగ్రెస్ సహా విపక్ష పార్టీల ఎంపీలు బిల్లు కాపీలు చింపి సభలో విసిరారు. వెల్ దగ్గరికి వెళ్లి చింపిన బిల్లు ప్రతులను టీఎంసీ ఎంపీలు విసిరారు. హెూం మంత్రి అమిత్‌షా స్థానం వైపు కూడా విసిరారు. గుజరాత్ హెూంమంత్రిగా ఉన్న సమయంలో అమిత్ షా అరెస్టయిన అంశాన్ని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ లేవనెత్తారు. దీన్ని అమిత్ షా ఖండిస్తూ అరెస్టుకు ముందే నైతిక కారణాలతో తాను రాజీనామా చేశానని, కోర్టు నిర్దోషిగా ప్రకటించాకే ప్రభుత్వంలో చేరానని స్పష్టంచేశారు. తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ, రాజ్యాంగ పదవుల్లో కొనసాగడం తగదని హితవు పలికారు.



### బీజేపీకి సిఫార్సు

ప్రతిపాదిత బిల్లులను అమిత్? షా, సంయుక్త పార్లమెంటరీ కమిటీకి సిఫారసు చేశారు. ఈ బిల్లులపై విపక్ష సభ్యులకు అభ్యంతరాలుంటే జేపీసీకి వెల్లడించాలని సూచించారు. ఈ క్రమంలో ప్రతిపక్షాల నిరసనలు తెలిపాయి. ఈ గందరగోళం మధ్యలోనే అమిత్ షా మూడు బిల్లుల కోసం ప్రవేశపెట్టిన తీర్మాణానికి లోక్‌సభ ఆమోదం తెలిపింది. దీంతో విపక్షాలు వెల్‌లోకి దూసుకురాగా, సభ వాయిదా పడింది. అయినప్పటికీ ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనలు చేశారు. ఇక ఈ బిల్లులు ప్రకారం, ఐదేళ్ల జైలు శిక్ష పడే కేసుల్లో వరుసగా 30 రోజులు అరెస్ట్ లేదా నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి లేదా మంత్రులు 31వ రోజున తమ పదవిని కోల్పోతారు. ఒకవేళ ఎవరైనా మంత్రి పదవిలో ఉండి అరెస్టైతే వారిని తొలిగించేందుకు 30 రోజుల్లోపు రాష్ట్రపతికి ప్రధాని సిఫారసు చేయకపోయినా 31వ రోజు సదరు మంత్రి పదవిని కోల్పోతారు. ఒక వేళ ప్రధాని 30 రోజుల పాటు అరెస్టైతే ఆయన 30 రోజుల్లోపు రాజీనామా చేయకున్నా 31వ రోజున పదవి కోల్పోతారు

# ఆవిష్కరణలు వినూత్నంగా ఉండాలి - అప్పుడే పోటీలో నిలబడగలం

## మొదటి పేజీ తరువాయి



ఇందుకనుగుణంగా ప్రభుత్వ విధానాలు రూపొందాలంటే వినూత్న ఆవిష్కరణలు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. ఆవిష్కరణలు వినూత్నంగానూ ఉన్నతంగా ఉంటేనే పోటీలో నిలబడగలమనే విషయం పారిశ్రామికవేత్తలు గుర్తించాలని సూచించారు. అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్?ను ప్రారంభించటం ఓ చారిత్రాత్మక ఘట్టమని సీఎం అన్నారు. సమాజానికి తిరిగి ఇవ్వాలనే విధానాన్ని రతన్ టాటా ఆచరించారు కాబట్టే ఆయన ఆలోచనల్ని భవిష్యత్ తరానికి అందించాలన్న లక్ష్యంతోనే ఆర్టీఐహెచ్?ని ప్రారంభించామని చెప్పారు. విజయవాడ, విశాఖ, తిరుపతి, అనంతపురంలోనూ దీనికి అనుబంధంగా కేంద్రాలు పనిచేస్తాయని వివరించారు. ఐటీతో కలిసి ఆంధ్రప్రదేశ్ నాలెడ్జ్ ఎకానమీని సాధించాలని స్పష్టం చేశారు. అమరావతి నగరాన్ని నిర్మించే అవకాశాన్ని దేవుడు తనకిచ్చాడని అలానే క్వాంటం వ్యాలీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇక విప్లవాత్మక అంశాలుగా మారబోతున్నాయని సీఎం తెలిపారు. వ్యాపారస్థులుగానూ రికార్డులు సృష్టించాలి: ప్రతీ ఇంటి నుంచి ఓ పారిశ్రామిక వేత్త ఉండాలనే లక్ష్యంతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్?లు పనిచేస్తాయని సీఎం చంద్రబాబు తెలిపారు. రికార్డు స్థాయిలో గిన్నీస్ రికార్డు సృష్టించి దరఖాస్తు చేసుకున్న పారిశ్రామికవేత్తలతో వ్యాపారస్థులుగానూ రికార్డులు సృష్టించాలని ఆకాంక్షించారు. గతంలో ప్రతి ఇంటిలో ఒక ఐటీ నిపుణుడు ఉండాలనే లక్ష్యంతో పనిచేసామని గుర్తుచేశారు. రతన్ టాటా సింప్లిసిటీ, దేశానికి చేసిన సేవ అందరికీ ఆదర్శమన్నారు. రతన్ టాటా మరణానంతరం జరిగిన ఏపీ క్యాబినెట్?లోనే ఇన్నోవేషన్ హబ్?లకు రతన్ టాటా పేరుతో ప్రారంభించాలని నిర్ణయించామని చెప్పారు. పారిశ్రామికవేత్తలుగా రికార్డు స్థాయిలో దరఖాస్తు చేసుకున్నవారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ‘అంతర్జాతీయ ప్రమాణాలు సాధించడంలో మన పరిశ్రమలు మెరుగైన ఫలితాలు సాధించాలి. ప్రభుత్వం, పరిశ్రమలు, పరిశోధనలు, ఎకో సిస్టం కలిసి పనిచేయాలి. అంతా కలిసి పనిచేస్తేనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉత్పత్తులు సాధ్యం. సమస్యకు పరిష్కారం కనుగొంటే అందరికీ ఉపయోగపడుతుంది. పీ4 అమలు సహా నేను ఎన్నో వినూత్న ఆలోచనలు పంచుకున్నా. నా ఆలోచనలు పంచుకున్నప్పుడు ఇది అసాధ్యమని చాలామంది విమర్శించారు. ఆచరణలో ఫలితాలను చూపి అంతా అసాధ్యమనుకున్నవి సుసాధ్యం చేసి చూపాం.’ -చంద్రబాబు, ముఖ్యమంత్రి విద్యార్థి దశ నుంచే ప్రోత్సాహం: వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు పారదర్శకంగా ప్రోత్సాహకాలు కల్పించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కీలక వేదిక కానుందని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్? తెలిపారు. ఆలోచనలకు తగ్గ ఫలితాల సాధనే లక్ష్యంగా ఈ వేదిక పని చేస్తుందన్నారు. ఇందుకనుగుణంగా విద్యా వ్యవస్థ పునాదులు బలోపేతం చేసి విద్యార్థి దశ నుంచే ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. ముందున్న సవాళ్లకు తగ్గట్టుగానే అవకాశాలను అందిపుచ్చుకునే కార్యాచరణతో పని చేస్తున్నట్లు చెప్పారు. డబుల్ ఇంజన్ సర్కార్ రాష్ట్రంలో పని చేస్తున్నందున దేశానికి ఏపీ ఆవిష్కరణల హబ్?గా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. వ్యాపారం అంటే లాభాలు మాత్రమే కాదని విలువలు, మానవత్వంతో కూడిన పని అని చాటిన మహనీయుడు రతన్ టాటా అని లోకేశ్ కొనియాడారు. అలాంటి మహెూన్నత వ్యక్తికి ఈ వినూత్న ఆవిష్కరణల వేదికను అంకితమిస్తున్నట్లు తెలిపారు. పరిష్కార వేదికగా ఇన్నోవేషన్ హబ్?లు: వినూత్న నూతన ఆవిష్కరణలు సంస్కృతిగా మారాయని టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ స్పష్టం చేశారు. ఆ సంస్కృతిని అందరికీ పరిచయం చేసే బాధ్యత సీఎం చంద్రబాబు తీసుకున్నారని అన్నారు. ప్రపంచీకరణలో సమస్యల పరిష్కారానికి నూతన ఆవిష్కరణలే కీలకమవుతున్నాయని వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా వైద్య, రక్షణ, ఆర్థిక ఇలా అనేక సమస్యల పరిష్కారానికి లక్ష్యాలు నిర్దేశించుకుని పనిచేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తెలిపారు. సమస్యల పరిష్కార వేదికగా ఇన్నోవేషన్ హబ్?లు కీలకపాత్ర పోషించనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రతన్ టాటా పేరుతో వినూత్న ఆవిష్కరణల వేదికకు శ్రీకారం చుట్టినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఆవిష్కరణ ఆంధ్ర గిన్నీస్ రికార్డు: ‘ఆవిష్కరణ ఆంధ్ర’ గిన్నీస్ రికార్డు సృష్టించింది. 24 గంటల్లో ఆన్?లైన్?లో అత్యధిక మంది పారిశ్రామిక వేత్తలుగా నమోదు చేసుకున్నందుకు ఆంధ్రప్రదేశ్ సరికొత్త రికార్డు నెలకొల్పింది. 7491 దరఖాస్తులకు గాను 1,67,321 మంది దరఖాస్తు చేసుకున్నందుకు సరికొత్త ప్రపంచ రికార్డు లభించింది. రికార్డు సర్టిఫికెట్?ను గిన్నీస్ బుక్ ప్రతినిధులు సీఎం చంద్రబాబు, మంత్రులకు అందజేశారు. ప్రతీ ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త అనే నినాదంతో ఆవిష్కరణ ఆంధ్ర పేరిట ఓ వీడియోను ప్రదర్శించారు. ఆవిష్కరణ ఆంధ్రపై నేతలు, పారిశ్రామికవేత్తలు ప్రతిజ్ఞ చేశారు. ప్రతీ కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసే దిశగా కృషి చేస్తామని సీఎం చంద్రబాబు, మంత్రులు, పారిశ్రామికవేత్తలు ప్రతిజ్ఞ చేశారు.

# సాక్షి మీడియాపై టీటీడీ చైర్మన్ పరువు నష్టం దావా

## మొదటి పేజీ తరువాయి

టీటీడీకి రూ.10 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని నోటీసులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో బీఆర్ నాయుడు మాట్లాడారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్‌గా తాను తొమ్మిది నెలల నుంచి పనిచేస్తున్నానని తెలిపారు బీఆర్ నాయుడు.



### రెండు లక్షల మందికి అన్నదానం..

తిరుమల కొండపై అన్న ప్రసాదం సుమారు రోజుకు రెండు లక్షల మంది సేవిస్తున్నారని వివరించారు. అన్న ప్రసాదంలో వడలాంటి కొత్త పదార్థాలను చేర్చామని వెల్లడించారు. రద్దీ ఉండే ప్రాంతాల్లో కూడా అన్న ప్రసాదం సరఫరా జరుగుతోందని తెలిపారు. తిరుపతిలో స్థానికంగా ఉన్నవాళ్లకి నెలకు ఒకసారి శ్రీవారి దర్శనం గతంలో ఉండేదని.. మళ్లీ ఆ దర్శనాన్ని తాము పునరుద్ధరించామని చెప్పుకొచ్చారు. టీటీడీలో అన్యమతస్థులు ఎవరైతే పనిచేస్తున్నారో వాళ్లని వేరే డిపార్ట్‌మెంట్‌కి పంపించామని.. కొంతమందికి వాలంటరీ రిటైర్ట్‌మెంట్ ఇచ్చామని గుర్తుచేశారు బీఆర్ నాయుడు.

### టీటీడీలో అన్యమతస్థులపై చర్యలు...

టీటీడీలో అన్యమతస్థులపై ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. తిరుమల కొండపైన క్యాంటీన్‌లను వైసీపీ నేతలు తీసుకొని మాఫియాలాగా చేస్తున్నారని మండిపడ్డారు. శ్రీవాణి దర్శనం సమయం మార్చామని.. ఉదయం నుంచి రాత్రి వరకు కాకుండా వెంటనే జరిగేలా చూశామని వెల్లడించారు. వీఐపీ దర్శన టైమింగ్ కూడా మార్చామని తద్వారా సామాన్యులకు దర్శనం సులువు అవుతుందని వివరించారు. అలిపిరి వద్ద భద్రత కొంత ఆలస్యం అవుతుందని.. వాటి కోసం కొత్త ఎక్విప్‌మెంట్ సమకూర్చుకుంటున్నామని చెప్పుకొచ్చారు. టీటీడీ పేరిట నకిలీ వెబ్‌సైట్‌లను పెట్టిన వారిపై చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా టీటీడీ దేవాలయాలు ఉండాలని.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విన్నవించామని గుర్తుచేశారు బీఆర్ నాయుడు.

### కొత్త దేవాలయాల నిర్మాణం...

టీటీడీలో మత మార్పిడిని నివారించడానికి కృషి చేస్తున్నామని.. అందుకు కొత్త దేవాలయాలు నిర్మించడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. హిందూ ధర్మ ప్రచారం కోసం ప్రత్యేక పుస్తకాన్ని భక్తులకు ఇస్తున్నామని వెల్లడించారు. సిమ్స్‌లో 600 పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. వాటిని వెంటనే భర్తీ చేయడానికి నిర్ణయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. శ్రీవారి ప్రసాదం నాణ్యత కోసం ప్రత్యేక ల్యాబ్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. తాము ఎంత నిస్వార్థంగా పనిచేస్తున్న కొంతమంది పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. సాక్షి మీడియా హిందూ మతం మీద దాడి చేస్తోందని ఫైర్ అయ్యారు బీఆర్ నాయుడు.

### హిందూ ధర్మం అంటే జగన్‌కు పడదు..

జగన్ మోహన్ రెడ్డి, భారతి రెడ్డి ఎప్పుడైనా తిరుపతికి వచ్చి శ్రీవారికి తలనీలాలు ఇచ్చారా..? వేంకటేశ్వర స్వామి వారి ప్రసాదం తిన్నారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హిందూ ధర్మం అంటే వారికి పడదని.. అందుకే దాడులు చేస్తున్నారని.. వారు దాడులు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అని నిలదీశారు. తాము తప్పు చేస్తే చెప్పాలి కానీ ఇలా నిందలు వేయడం సరికాదని హితవు పలికారు. మీరు ఎవరితో అయినా పెట్టుకోండి తనతో పెట్టుకోవద్దని హెచ్చరించారు. తన మీద దాడి చేయండి.. కానీ వెంకటేశ్వర స్వామిని అడ్డం పెట్టుకొని అసత్య ప్రచారం చేయొద్దని హితవు పలికారు. వైసీపీ నేత భూమాన కరుణాకర్ రెడ్డి అవినీతి సామ్రాట్, డెకాయిట్ అని ఆరోపించారు. రూ.1600 వందల కోట్లు టెండర్లు ఇచ్చి పది శాతం పర్సెంట్ తీసుకున్నారని బీఆర్ నాయుడు విమర్శించారు.

# ఎల్లుండి బీహార్, పశ్చిమ బెంగాల్‌లలో ప్రధాని పర్యటన

## మొదటి పేజీ తరువాయి

న్యూఢిల్లీ, ఆగస్టు 20 : ఎల్లుండి (ఆగస్టు 22) ప్రధాని నరేంద్ర మోదీ బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో పర్యటిస్తారు. ఉదయం 11 గంటలకు బీహార్‌లోని గయలో దాదాపు రూ.13,000 కోట్ల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత, గంగా నదిపై ఆంటా-సిమారియా వంతెన ప్రాజెక్టును సందర్శించి ప్రారంభిస్తారు. బీహార్‌లో ప్రధానమంత్రి -31లో 8.15 కి.మీ. పొడవైన ఆంటా - సిమారియా వంతెనను ప్రారంభిస్తారు. దీంతోపాటు, గంగా నదిపై రూ. 1,870 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన 1.86 కి.మీ. పొడవైన 6 లేన్ల వంతెన కూడా ఉంటుంది. ఇది పాట్నాలోని మోకామా - బెగుసరాయ్ లను డైరెక్ట్‌గా కలుపుతుంది. అంతేకాకుండా, ప్రధానమంత్రి మోదీ -31లోని దాదాపు రూ. 1,900 కోట్ల విలువైన నాలుగు లేన్ల భక్తియార్‌పూర్ నుండి మోకామా సెక్షన్‌ను ప్రారంభిస్తారు. ఫలితంగా ఈ ప్రాంత ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గుతాయి. అటు ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుంది. బీహార్‌లో విద్యుత్ రంగ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తూ, ప్రధానమంత్రి దాదాపు రూ.6,880 కోట్ల విలువైన బక్సర్ థర్మల్ పవర్ ప్లాంట్ (660%)ను ప్రారంభిస్తారు. ఇది విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని భారీగా పెంచుతుంది. ఇంధన భద్రతను మెరుగుపరుస్తుంది. అంతేకాక, ఈ ప్రాంతంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీరుస్తుంది. మరో వైపు, ఆరోగ్య మౌలిక సదుపాయాలకు ఊతం ఇస్తూ, ప్రధాని మోదీ ముజఫర్‌పూర్‌లో హెూమి భాభా క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్‌ను ప్రారంభిస్తారు. ఈ కేంద్రంలో అధునాతన ఆంకాలజీ వార్డులు, ఆపరేషన్ థియేటర్లు, ఆధునిక ల్యాబ్, బ్లడ్ బ్యాంక్, 24 పడకల (ఇంటెన్సివ్ కేర్ యూనిట్), (హై డిపెండెన్సీ యూనిట్) ఉన్నాయి. ఈ అత్యాధునిక సౌకర్యం బీహార్, పొరుగు రాష్ట్రాలలోని రోగులకు అధునాతనమైన సరసమైన క్యాన్సర్ చికిత్సను అందిస్తుంది.

పశ్చిమ బెంగాల్ పర్యటన

ప్రధాని మోదీ సాయంత్రం 4:15 గంటలకు కోల్‌కతాలో కొత్తగా నిర్మించిన మెట్రో రైలు సేవలను కూడా జెండా ఊపి ప్రారంభిస్తారు. అనంతరం మోదీ బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ప్రధాని మోదీ దీంతోపాటు పశ్చిమ బెంగాల్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు అదే రోజు శ్రీకారం చుట్టబోతున్నారు. కోల్‌కతాలో మెట్రో రైల్వే ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. 13.61 కి.మీ.ల పొడవునా కొత్తగా నిర్మించిన మెట్రో నెట్‌వర్క్‌ను ప్రారంభిస్తారు. అనంతరం ఆయన జెస్సోర్ రోడ్ మెట్రో స్టేషన్‌ను సందర్శిస్తారు. అక్కడ జెస్సోర్ రోడ్ నుండి నోపారా-జై హింద్ బిమన్‌బందర్ మెట్రో సర్వీస్‌ను జెండా ఊపి ప్రారంభిస్తారు. జెస్సోర్ రోడ్ మెట్రో స్టేషన్ నుండి జై హింద్ బిమన్‌బందర్ వరకు ప్రధాని మెట్రో రైలులో ప్రయాణిస్తారు. ఈ ప్రాంతంలో రోడ్డు మౌలిక సదుపాయాలకు ప్రధాన ప్రోత్సాహకంగా, ప్రధానమంత్రి మోదీ రూ.1,200 కోట్లకు పైగా విలువైన 7.2 కి.మీ పొడవైన ఆరు లేన్ల ఎలివేటెడ్ కోనా ఎక్స్‌ప్రెస్‌వేకు పునాదిరాయి వేస్తారు. ఇది హౌరా, చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలు, కోల్‌కతా మధ్య కనెక్టివిటీని పెంచుతుంది. ప్రయాణ సమయాన్ని ఆదా చేస్తుంది. ఈ ప్రాంతంలో వాణిజ్యం, పర్యాటక రంగానికి గణనీయమైన ప్రోత్సాహాన్ని ఇస్తుంది.

## మొదటి పేజీ తరువాయి

# యూరియా ఇవ్వకపోతే తీవ్ర ఉద్యమమే.. తేల్చి చెప్పిన హరీష్ రావు

రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అగ్ర తాంబూలం ఇస్తే రేవంత్ ప్రభుత్వం అధ:పాతాళానికి తొక్కుతోందని మండిపడ్డారు. హరీష్ రావు మాట్లాడుతూ.. ‘నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి ఉండింది. కేసీఆర్ ప్రభుత్వం చెప్పులకు చెక్ పెట్టి రైతుల చెంతకు యూరియా అందించింది. నేడు రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది. రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పెయిల్ అయింది. సగంమంది రైతులకు రుణమాఫీ కాలేదు. వడ్లు అమ్మి మూడు నెలలు అయినా రైతులకు 1300 కోట్ల రూపాయలు బోనస్ డబ్బులు ఇవ్వలేదు. రుణమాఫీ పేరిట ఎంతకాలం రైతుల ఉసురు పోసుకుంటావ్ రేవంత్ రెడ్డి?. అన్నీ ఎగ్గొట్టడం తప్పు.. రేవంత్ రెడ్డి ఇచ్చింది ఏమిటి?. కేసీఆర్ గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగారు. రేవంత్ రెడ్డి యూరియా కోసం రైతులతో పోలీసుల కాళ్ళు మొక్కిస్తున్నారు. ఏ ఎన్నికలు పెట్టినా కాంగ్రెస్‌కు ఆ చేతులే గుణపాఠం చెబుతాయి. అందాల పోటీలకు మీటింగ్‌లు పెట్టావు కానీ రైతుల కోసం ఎందుకు మీటింగ్‌లు పెట్టడం లేదు. రేవంత్ రెడ్డి చేతగాని ముఖ్యమంత్రి. బడే భాయ్ చోట భాయ్ కలిసి రైతులకు ఏం న్యాయం చేశారు. రైతులకి యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు. 51సార్లు డిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డికి రైతులకు యూరియా ఇచ్చే దమ్ములేదు, ముందుచూపు లేదు. రాష్టంలో రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ పాలన తెచ్చారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం. వెంటనే రైతులకు యూరియా అందించాలి. లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం.



# సంపాదకీయం

## సైద్ధాంతిక పోరులో న్యాయకోవిదుడు

'గోవా తొలి లోకాయుక్తగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని నియమించాలనుకుంటున్నాను' అని 2013లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మనోహర్ పరికర్ అధికారులకు, పాలక పార్టీ నేతలకు చెప్పినప్పుడు వారు ఆశ్చర్యపోయారు. 'అదేమిటి సార్, ఆయన ఆలోచనా విధానానికీ మన ఆలోచనా విధానానికీ ఏ మాత్రం సరిపడదు. ఆయన బీజేపీ భావజాలం అంటే ఇష్టపడరు. పైగా స్వతంత్రంగా ఆలోచిస్తారు' అని పార్టీ నేత ఒకరు అభ్యంతరం వ్యక్తం చేశారు. 'లోకాయుక్త పదవిలో అలా స్వతంత్రంగా ఆలోచించేవారే కావాలి. నిక్కచ్చిగా, నిజాయితీగా వ్యవహరించేవారే ఆ పదవిని సరిగా నిర్వహించగలరు. అలాంటి పదవుల్లో ఉన్నవారు సిద్ధాంతాలకు అతీతంగా ఉండాలి. నేను ఎంతో మంది న్యాయమూర్తుల పేర్లను, వారి నేపథ్యాన్ని పరిశీలించిన తర్వాత ఈ నిర్ణయానికి వచ్చాను' అని మనోహర్ పరికర్ జవాబిచ్చారు. ఆ తర్వాత ఆయన జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఫోన్ చేశారు. 'మిమ్మల్ని లోకాయుక్తగా నియమించాలనుకుటున్నాను. దయచేసి ఆ పదవి స్వీకరించండి' అని అభ్యర్థించారు. తన ఆలోచనా విధానం వేరని, తాను స్వతంత్రంగా వ్యవహరిస్తానని సుదర్శన్‌రెడ్డి చెప్పినా పరికర్ వినలేదు. 'అవన్నీ నాకు తెలుసు..' అని ఆయన చెప్పారు. దీనితో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గోవా లోకాయుక్త చట్టం ప్రతినొకదాన్ని తెప్పించుకుని అధ్యయనం చేశారు. అందులో ఎన్నో లోపాలున్నాయని, ముఖ్యంగా ఈ చట్టం ప్రకారం ముఖ్యమంత్రిని విచారించే అధికారం లోకాయుక్తకు లేదని తెలుసుకున్నారు. ఆ చట్టాన్ని సవరిస్తేనే లోకాయుక్త పదవిని ఆమోదిస్తానని చెప్పారు. అందుకు పరికర్ ఆమోదించడమే కాక ముఖ్యమంత్రిని కూడా దాని పరిధిలో చేర్చడంతో ఇక కాదనలేక జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఆ పదవిని స్వీకరించారు. తన సిబ్బందిని తానే నియమించుకుంటానని చెప్పినా పరికర్ అంగీకరించారు. లోకాయుక్త పదవి స్వీకరించిన తర్వాత ఆయన మొదట మనోహర్ పరికర్‌పై వచ్చిన ఆరోపణలనే విచారణకు స్వీకరించి సీఎంను తన కార్యాలయానికి పిలిపించారు. పరికర్ ఏ మాత్రం సంకోచించకుండా ఎటువంటి మందీ మార్బలం లేకుండా వచ్చి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. వ్యక్తిగత కారణాల వల్ల లోకాయుక్త పదవిలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఎక్కువ కాలం ఉండలేదు. అయితే తాము నియమించిన వారందరూ తమకు జీ హుజూర్‌గా ఉండాలని భావించే నేటి రాజకీయ నాయకుల్లో ఎందరు మనోహర్ పరికర్ లాగా ఉంటారు? ఎందరు జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి లాగా నిక్కచ్చిగా వ్యవహరిస్తారు? ఉప రాష్ట్రపతి పదవికి తమ అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి ప్రకటించింది. ఇవాళ ఒక చారిత్రక నేపథ్యంలో జరుగుతున్న ఎన్నిక ఇది. కొద్ది రోజుల క్రితం వరకు ఉప రాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే రాజీనామా చేశారు. ఈ హఠాత్పరిణామం, ఇప్పటి వరకూ ఒక రాజ్యాంగ హోదాగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి పదవి విలువపై చర్చకు దారితీసింది. మరో రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల కమిషన్ పనితీరుపై దాదాపు నెలరోజులుగా వర్షాకాల సమావేశాలు స్తంభించిపోయాయి. ప్రజల ఓట్లనే కొల్లగొడుతున్నారంటూ ప్రతిపక్షాలు వీధి ఆందోళనలకు దిగాయి. ఈ పరిస్థితుల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీకి నిలబెట్టేందుకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి ఎంపిక చేసింది. అయితే నెగ్గుకు రాగలదని చెప్పలేం. గెలుపోటములతో నిమిత్తం లేకుండా ఈ పోటీని సంకేతాత్మక సైద్ధాంతిక పోరుగా మార్చేందుకు, తమ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తమ నిర్ణయం దోహదపడుతుందని ఆ కూటమి నేతలు భావిస్తున్నట్లు కనపడుతోంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గతంలో ఉపరాష్ట్రపతి పదవి నిర్వహించిన మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ హిదయతుల్లా బాటలో నడిచిన న్యాయకోవిదుడు. గోలక్‌నాథ్ కేసులో అప్పటి సీజే కోకా సుబ్బారావుకు బాసటగా నిలిచి ప్రాథమిక హక్కులను పార్లమెంట్ సవరించడానికి వీల్లేదని జస్టిస్ హిదయతుల్లా స్పష్టంగా చెప్పారు. పార్లమెంట్ ఉభయ సభలు ఏకగ్రీవంగా ఆమోదించినా సరే, రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను కుదించే హక్కు దానికి లేదని, ఎందుకంటే పార్లమెంటు కూడా రాజ్యాంగం ప్రకారం ఏర్పడినదేనని చెప్పిన న్యాయమూర్తి జస్టిస్ హిదయతుల్లా. ఆయన నిర్వహించిన ఉపరాష్ట్రపతి పదవికి దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పోటీ చేయించేందుకు ఇండియా కూటమి నిర్ణయించడం విశేషం. ఎందుకంటే సుదర్శన్‌రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న నాలుగున్నరేళ్ల కాలంలో అప్పటి యూపీఏ ప్రభుత్వ నిర్ణయాలు చాలా వాటిని తప్పుపట్టారు. 'సహజవాయువు ప్రజలకు చెందుతుంది. దాన్ని వెలికితీసే కాంట్రాక్టర్ రిలయన్స్ కావచ్చు కాని దాని ధర ప్రభుత్వం నిర్ణయించాల్సిందే'నని విస్పష్టంగా తీర్పు చెప్పిన బెంచ్‌లో ఆయన ఉన్నారు. విదేశీ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనాన్ని తిరిగి రప్పించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక నేరస్థులపై ప్రభుత్వం మెతకగా వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. వారిపై దర్యాప్తు చేసేందుకు సిట్‌ను నియమించాలని ఆదేశించారు. 'ద కేసెస్ దట్ ఇండియా ఫర్ గాట్' (భారతదేశం మరిచిపోయిన కేసులు) అన్న పుస్తకంలో ప్రముఖ రాజ్యాంగ నిపుణుడు చింతన్ చంద్రచూడ్ ప్రస్తావించిన పది ముఖ్యమైన తీర్పుల్లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఇచ్చిన తీర్పు కూడా ఉన్నది. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లను ఆదివాసీలతోనే తుదముట్టించేందుకు ఏర్పర్చిన సల్వాజుడుంను రాజ్యాంగ వ్యతిరేకమని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి సంచలన తీర్పు ఇచ్చారు. సామాన్యులను, ముఖ్యంగా చదువు రాని అమాయక ఆదివాసీ యువతను హింసాకాండకు పాల్పడేందుకు ప్రోత్సహించకూడదని, ఇలాంటి అనైతిక మార్గాలను రాజ్యాంగ విలువలు అనుమతించబోవని ఆయన విస్పష్టీకరించారు.

# సంధి సాధ్యమేనా?!



పరస్పరం కలహించుకుంటున్న రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య సంధి కుదర్చటానికీ, సామరస్యం సాధించటానికీ అలాస్కా శిఖరాగ్ర సమావేశానికి వెళ్లిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చివరకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు అనధికార అధికార ప్రతినిధిగా మారి ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తారు. కాల్పుల విరమణకు రష్యా అంగీకరించకపోతే కఠినాతికఠినంగా వ్యవహరిస్తామని అలాస్కా సమావేశానికి ముందు హెచ్చరించిన ఆయన... కాల్పుల విరమణ వల్ల ప్రయోజనం లేదని, శాంతి ఒప్పందం కోసం చర్చలు జరగాలని చెబుతున్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సోమవారం వైట్‌హౌస్‌లో తనను కలిసినప్పుడు సైతం ఇలాంటి సలహాయే ఇచ్చారు. దీన్ని ఏదో మేరకు సరిదిద్ది, ఉక్రెయిన్‌కు కనీస భద్రత గ్యారెంటీనైనా సాధించాలన్న ధ్యేయంతో ఆరుగురు యూరోప్ దేశాల నేతలు ట్రంప్‌తో భేటీ అయ్యారు. అమెరికాతో పాటు రష్యా, ఉక్రెయిన్‌లు పాల్గొనే త్రైపాక్షిక చర్చలకు సుముఖంగా ఉన్నామని ట్రంప్ చెప్పటం ఉన్నంతలో ఊరటనిచ్చే అంశం. కానీ ట్రంప్ దానికైనా కట్టుబడతారా లేదా... పుతిన్‌ను ఒప్పించగలరా లేదా అన్నది చెప్పలేం. జెలెన్‌స్కీకి మొన్న ఫిబ్రవరిలో వైట్‌హౌస్‌లో ఎదురైన చేదు అనుభవాలను నివారించి, ఆయన వెనక యూరప్ దేశాలన్నీ ఉన్నాయని చెప్పటానికి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మెక్రాన్, జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడెరిక్ షుల్జ్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని తదితరులు కలిశారు. కానీ అందువల్ల ప్రయోజనం ఏమిటన్నది ప్రశ్నార్థకం. ఉక్రెయిన్‌కు 'నాటో తరహా' భద్రత కల్పించటానికి ట్రంప్ అనుకూలమే గానీ అదంతా యూరప్ దేశాలే చూసుకోవాలట. తమ వంతుగా గగనతల రక్షణ విషయంలో సాయంగా నిలుస్తారట! అసలు యూరప్ దేశాలకు ఉక్రెయిన్ విషయంలో ట్రంప్ ఏం చేస్తారనే ఆదుర్దా కన్నా ఆయన నాటో పక్షాన ఉంటారా ఉండరా అనే బెంగ ఎక్కువైంది. జెలెన్‌స్కీతో మళ్లీ ఆయన లడాయికి దిగితే అటుతర్వాత తాము సైతం మాట్లాడే స్థితి ఉండకపోవచ్చన్న భయంతోనే యూరప్ అధినేతలు వైట్‌హౌస్‌కు వెళ్ళినట్టు కనిపిస్తోంది. కోల్పోయిన భూభాగాల గురించీ, నాటో సభ్యత్వం గురించీ మరిచిపోవాలని తొలుత తనను కలిసిన జెలెన్‌స్కీకి చెప్పటంతో పాటు యూరప్ దేశాధినేతల ముందు కూడా ట్రంప్ ఆ మాటే అనటం గమనించదగ్గది. ఉక్రెయిన్‌పై దురాక్రమణకు దిగిన నాటి నుంచీ పుతిన్ చెప్పిన మాటల్నే ట్రంప్ ఇప్పుడు వల్లిస్తున్నారు. చాలా అంశాల్లో పుతిన్‌కూ, తనకూ ఏకాభిప్రాయం కుదిరిందని ఆ శిఖరాగ్ర సమావేశం అనంతరం ఆయన ఇప్పటికే ప్రకటించారు. పుతిన్ దాదాపు పన్నెండేళ్ల క్రితం ఆక్రమించిన క్రిమియాలో పలు పట్టణాలు, నదులూ, పర్వతశ్రేణులూ ఉన్నాయి. విలువైన పంటభూములున్నాయి. ఇవిగాక మూడున్నరేళ్లకు పైగా సాగుతున్న దురాక్రమణ యుద్ధంలో ఆక్రమించుకున్న తూర్పు ఉక్రెయిన్ ప్రాంతాలున్నాయి. వీటిని వదులుకోవటమంటే జెలెన్‌స్కీకి ఆత్మహత్యా సదృశం. అయినా తమ కోసం ట్రంప్ ఎంతో చేస్తున్నారని ప్రశంసించి, ఆయనకు కృతజ్ఞతలు చెప్పాల్సి వచ్చింది. జెలెన్‌స్కీకి అంతకన్నా గత్యంతరం లేదు. ఉక్రెయిన్‌కి ప్రస్తుతం అందుతున్న సాయంలో 47 శాతం వాటా అమెరికాదే. జర్మనీ 9, బ్రిటన్ 8, జపాన్ 6 శాతాలతో తర్వాత స్థానాల్లో ఉన్నాయి. కెనడా, నెదర్లాండ్స్, స్వీడన్, ఫ్రాన్స్ వంటివి ఒకటి, రెండు శాతాలకు మించి ఇవ్వడం లేదు. అందుకే జెలెన్‌స్కీ నోరెత్తలేకపోతున్నారు. అమెరికా గత పాలకుల ప్రాపకంతో ఉక్రెయిన్‌ను రెచ్చగొట్టి, రష్యాతో గిల్లికజ్జాలకు దిగేలా చేసిన యూరప్ దేశాలకు ఇప్పుడు ఏం చేయాలో పాలుబోని దుఃస్థితి. నెలక్రితం ట్రంప్‌తో మాట్లాడాక అంతా సామరస్యంగా పరిష్కారమైందని, ఉక్రెయిన్ విషయంలో తమను సంప్రదించకుండా ఆయన ఏ నిర్ణయమూ తీసుకోబోరని యూరప్ దేశాధినేతలు నమ్మారు. అలాస్కా శిఖరాగ్రానికి వారం రోజుల ముందు కూడా వారంతా ట్రంప్‌ను కలిశారు. ఆ భేటీకి జెలెన్‌స్కీని కూడా తీసుకెళ్లారు. ముందు కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి రావాలనీ, ఆ తర్వాతే ద్వైపాక్షికమో, త్రైపాక్షికమో చర్చలుండాలనీ ఆ భేటీలో అందరూ అభిప్రాయపడ్డారు. తాజాగా ట్రంప్ త్రైపాక్షిక చర్చల గురించి మాట్లాడుతున్నా పుతిన్ అందుకు సుముఖంగా ఉంటారా అన్న సంశయం అందరినీ పీడిస్తోంది. ఆ మాటెలా ఉన్నా అలాస్కా శిఖరాగ్రం భారత్‌కు ఎంతో కొంత మేలు చేసిందని చెప్పాలి. రష్యాపై ఆగ్రహంతో మనపై 50 శాతం సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించిన ట్రంప్ ఆ విషయంలో వెనక్కు తగ్గే అవకాశం లేకపోలేదు. ఇప్పుడు చెబుతున్న మాటకు కట్టుబడి సాధ్యమైనంత త్వరలో త్రైపాక్షిక చర్చలకు ట్రంప్ చొరవ తీసుకుంటే... పుతిన్‌ను ఒప్పిస్తే అది శాంతికి దోహదపడుతుంది.

# నాకు బతకాలంటేనే భయమేస్తుంది!



ప్రముఖ ఆర్థికవేత్త, నోబెల్ పురస్కార గ్రహీత అమర్త్యసేన్ ఈ మధ్య 'దేశ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. దేశంలో కలిసి మెలిసి జీవిస్తున్న హిందూ ముస్లింల మధ్య చీలికకు కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమయంలోనే ప్రశ్నించే గొంతుకులు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. తప్పు చేయకపోయినా కేంద్రం వేధింపులకు గురి చేస్తోందని, జైళ్లలో పెట్టి వేధిస్తోందని, ప్రస్తుతం దేశాన్ని చూస్తుంటే భయమేస్తుందని విమర్శించారు. ఆర్థిక భాషలో అంటే ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు, విధానాలు దీర్ఘకాలికంగా మనుగడ సాధించేలా ఉన్నాయా లేదా భవిష్యత్తును పణంగా పెట్టి తాత్కాలిక ప్రయోజనాలు పొందేలా ఉన్నాయా? అన్న దాని మీద ఆధారపడి ఉంటుంది. ప్రస్తుత ప్రభుత్వాలు అప్పులు తెచ్చి మరీ అనుత్పాదక ఖర్చులు పెడుతుండటం చూస్తుంటే మన బిడ్డల భవిష్యత్తును ఫణంగా పెట్టి ముందుకు వెళుతున్న విధానం కనపడుతోంది. ఈరోజు దేశం అప్పు 200 లక్షల కోట్లకు పైగా చేరింది. అంటే ఈ డబ్బంతా ఎక్కడికి పోయింది. ఏమన్నా ఆదాయం సమకూర్చే ఖర్చులు పెట్టారా? అంటే అది కూడా ప్రశ్నార్థకమే.

### ఆడపిల్లల బతుకు భయపెడుతోంది!

అప్పట్లో జగద్ధాత్రి మరణం కలిచి వేస్తే, నిన్న కాక మొన్న బతకగల ధైర్యం, స్థైర్యం, పట్టుదల నిబద్ధత ఉన్న మేధావి స్వేచ్ఛ మరణం చూస్తే బతకాలంటేనే భయమేస్తుంది. నిర్భయ, అభయ, ఆయేషా మీరా మరెందరో! ఆధ్యాత్మికత చాటున నిత్యానందస్వామి, ఆశారాం బాపూజీ, కటూవ, మంజునాథ స్వామి సాక్షిగా వందలాది పసిబిడ్డల, మహిళల హత్య, హత్యాచారాలను చూస్తుంటే గుండె సముద్రమై కళ్లల్లో అలలు ఎగిసిపడుతుంటే ఇంకా బతకాలని లేదు. వీరందరూ చనిపోవడం వెనక వ్యక్తుల కన్నా పెట్టుబడిదారి, కార్పొరేట్ ప్రభుత్వ వ్యవస్థలు చేస్తున్న హత్యలు..బతకడానికి దారిలేని, ప్రేమల కోసం ఆరాటపడుతున్న ఎంతోమంది ఆడపిల్లలు బతుకు గురించి తలుచుకుంటే నాకు చాలా భయమేస్తుంది.

### బతుకుపై నమ్మకం ఏది?

భర్తలు భార్యలను, భార్యలు భర్తలను చంపుతున్న కాలం. నమ్మించి ప్రియులు చేసే సామూహిక హత్యాచారాలు, హత్యలు. పాలు తాగే పసిబిడ్డ నుండి పండు ముసలి వరకు హత్యాచారాలు హత్యలు. నమ్మకం లేని కుటుంబ, సమాజాలపై పిల్లల్ని వదలలేక పిల్లలను హత్య చేసి, తనకు తాను హత్య చేసుకుంటున్న తల్లులు గల్లీ నుంచి ఢిల్లీ వరకు. ఇవన్నీ ప్రభుత్వం చేస్తున్న హత్యలే. ఇవన్నీ చూస్తుంటే బతకాలంటే చాలా చాలా భయం వేస్తోంది అమర్త్యసేన్‌జీ.

### తాళాల వెనుక జీవితాలు..

ఇక పెరుగుతున్న అపార్ట్మెంట్ కల్చర్ వలన మన పైన ఎవరో మన కింద ఎవరో, మనకు కుడి ఎడమల ఎవరో తెలియని పరిస్థితి. సెక్యూరిటీలు, మేనేజర్లు ఉన్నా తలుపులు మూతల వెనక మనుషులు.. తలుపుల ముందు ఎవరొస్తారోనన్న భయంతో బలమైన ఇనప చట్రాలు, వాటికి బలమైన తాళాలు. ఫోన్ చేస్తే ఉప్పులు, పప్పులు, మందులు, కూరలు, టిఫిన్లు అన్నీ వస్తున్నాయి అంటున్నారు. ఇవి కాదు కావాల్సింది. నాలుగు మాటలు చెప్పుకోవడానికి మనుషులు కావాలి.. ఒకరితో ఒకరు మానవ సంబంధాలు లేకుండా బతకగలమా? మాటా మంతీ లేకుండా బతికేటట్లయితే ఎవరి చేలో వాళ్ళు, ఎక్కడో ఓ చోట ఇల్లు కట్టుకొని బతకొచ్చు కదా! గుంపు జీవితాలను గడుపుతూ వస్తేనే సమాజాల అభివృద్ధి జరిగింది. పక్షులు జంతువులు కూడా గుంపు జీవితాన్నే గడుపుతుంటాయి. మనుషులు అంతే. ఒకప్పుడు తినడానికి సరైన ఆహారం లేకపోయినా పచ్చడి మెతుకులు తింటూ కష్టం సుఖం పంచు కుంటూ నలుగురు మధ్య సంతోషంగా బ్రతికే స్థైర్యం, ధైర్యం ఉండేది. ఇప్పుడు అన్నీ ఉండొచ్చు. కానీ, మాట్లాడడానికి మనుషులే లేరు.


### మాట్లాడే మనుషులు లేని సమయం

నిజమే! ఫోను చేయలేని పరిస్థితులు వస్తే కరోనా కాలంలో లాగా బతుకుతున్నాం. నిజానికి కరోనా కాలంలో కొన్ని స్వచ్ఛంద సంస్థలన్న పనిచేశాయి. ఓ కవి అన్నట్లు మాట్లాడే మనుషులు లేని ఈ సమయములో నా శత్రువైనా సరే ఓ మాట మాట్లాడితే బాగుండు అని కోరుకుంటున్న వాళ్లు ఎంతమంది చదువురాని, చదువులేని, 10వ తరగతి తప్పిన పిల్లలను వ్యసనాలకు బానిసలను చేసి హీరోయిజం నరనరాన నింపి చేతులకు, చేతలకు కనపడని ఆయుధాలను ఇచ్చి దాడులకు పురిగొల్పుతున్న రాజకీయ వ్యవస్థలు, మూస, మూక దాడులు. 100 సంవత్సరాలు వెనక్కి పోయిన ఈ దేశాన్ని, ఈ సమాజాన్ని చూస్తుంటే బతకాలి అన్న ఆశ రోజుకు కృంగిపోతున్నది అమర్త్యసేన్‌జీ. అగ్రరాజ్య అండదండలతో ఇరాన్, ఇరాక్, పాలస్తీనాలపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడులు. పసిపిల్లల ప్రాణాలను హరిస్తూ జాతి హననానికే పూనుకోవడం చూస్తే మనుషులుగా మనం బతికున్నామా అనిపిస్తుంది సేన్ జీ. సహజం కానీ మరణం ఏదైనా సరే ప్రభుత్వం, వ్యవస్థలు చేస్తున్న హత్యలే కదా.

### ఆశావాద దృక్పథం ఇంకా చావలే...

అయినా నాకు చిన్న ఆశ, చిన్న బాధ్యత ఉంది. రంగనాయకమ్మ మాట్లాడుతూ, "ఇలా అనుకుంటే స్పార్టకస్ బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడేవాడా? బానిస సమాజం పోయిద్ది అనుకున్నామా? పోయింది. రాజరికం పోయిద్ది అనుకున్నామా? పోయింది. కౌలు రైతు వ్యవస్థ పోయిద్ది అనుకున్నామా? పోయింది. జమీందారీ వ్యవస్థ పోయిద్ది అనుకున్నామా? పోయింది. అలాగే పెట్టుబడిదారీ వ్యవస్థ పోయిద్ది. ఎప్పటికైనా కమ్యూనిస్టు సమాజం వస్తుంది. రాక మానదు. అప్పటిదాకా పోరాటం చేయాల్సిందే" అన్నారు. ఈ ఆశావాద దృక్పథంతోనే జీవిస్తున్నాను. జీవిస్తాను.

# కాళేశ్వరం.. ఆదాయమెంతో



డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్, ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, ఆకునూరి మురళి వంటి మేధావులు మరెందరినో ఈ తెలంగాణ సమాజం గౌరవిస్తుంది. కానీ, ఆ మేధావులు ఈ బీసీ రేషియో అర్థం చేసుకోవడంలో విఫలమయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అధిక వ్యయం రాష్ట్రంలోని ప్రాణహిత–మంజీర–మానేరు వంటి అంతర్ నదుల అనుసంధానానికి ఖర్చుపెట్టాల్సి వచ్చింది. ఒక నిర్దిష్ట ప్రాజెక్టుకు పంట కాలానికి పూర్తిగా ఒకే సోర్స్ నుంచి నీళ్లిచ్చినప్పుడు దానిపై పెట్టుబడి వ్యయం ఎంతయ్యింది? దానికింది నిర్దిష్ట ఆయకట్టులో ఎంత పంట పండింది? ఆ నీటితో మరేదైనా ఆదాయం సమకూరిందా కనీసం 1:1 నిష్పత్తిలో అంటే 'ఒక్క రూపాయి ఖర్చు చేస్తే ఒక్క రూపాయి ఆదాయం రావాలి' అని లెక్కించి బెనిఫిట్ కాస్ట్ రేషియో అంచనా వేస్తారు. దీనిలో అనేక లోపాలున్నాయి. కేంద్ర జలసంఘం ప్రమాణాలు బీ.సీ. రేషియో విషయంలో అశాస్త్రీయంగా, లోపభూయిష్ఠంగా ఉన్నాయి. ఏ దేశం పట్టించుకోని బీసీ రేషియో: ఈ బీసీ రేషియో అనేది ఒక్క మన దేశంలో తప్ప ప్రపంచంలో మరే దేశంలోనూ కచ్చితంగా పాటించాల్సిన నిబంధన (మాండేటరీ) కానే కాదు. 1972లో ఇండియన్ ఇరిగేషన్ కమిషన్ (రెండవ) ఈ నిబంధన ఉండాలని పేర్కొన్నది. బ్రిటిష్ పాలనలో 1901–03లో నియమించిన మొదటి ఇండియన్ ఇరిగేషన్ కమిషన్ రిపోర్టులో ఈ నిబంధన కచ్చితంగా పాటించేదిగా లేదు. 1972లో మల్టీస్టేజెస్ లిఫ్ట్‌ల అవసరం దేశంలో ఎక్కడా రాలేదు. వాటిపై ఊహాజనిత ఆలోచనలు కూడా లేవు. కానీ, ఇప్పటి పరిస్థితుల్లో దేశవాప్తంగా ఈ లిఫ్టులు (బహుళ దశల్లో) అవసరమవుతున్నాయి. తప్పుడు లెక్కలను డీపీఆర్‌లలో రాస్తూ నిబంధనల ప్రకారమే అనుమతులున్నాయని అందరినీ, చట్టాలను, అధికారులను, వ్యవస్థలను మోసం చేస్తే అన్ని రాష్ట్రాల్లో, కేంద్ర ప్రభుత్వంలో కూడా బీసీ రేషియోను చూపెట్టడం కోసమే మోసపూరితంగా వ్యవహారాలు నడుస్తున్నాయి. దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం కోసం రూ.22 లక్షల కోట్లు (ఇవి నిజంగానే రాబోయే పదేండ్లలో పూర్తి చేయాలంటే రూ.50 లక్షల కోట్లు దాటుతుందని అంచనా) వ్యయం చేస్తామని నరేంద్ర మోదీ అంటున్నారు. గుజరాత్‌లో నర్మద–సబర్మతి, మహారాష్ట్రలో వేన్‌గంగా–నల్‌గంగా వంటి ఉప నదుల అనుసంధాన పనులు డజన్ల కొద్దీ అనేక రాష్ట్రాల్లో కొనసాగుతున్నాయి. జాతీయ నదుల అనుసంధానంలో, రాష్ట్రాలలోని ఇలాంటి ప్రాజెక్టులలో కానీ వ్యయం దాచిపెట్టి ఆదాయాలను అపరిమితంగా చూపిస్తూ అనుమతులు పొందుతున్నవి ఆయా ప్రభుత్వాలు. ఇన్ని మోసాలు, అబద్ధాలు అవసరమా? కేంద్ర జలసంఘం తాము పాటించే ప్రమాణాలను సరిచేసుకున్నా లేదా ప్రపంచంలో ఎక్కడాలేని ఈ నిబంధనను ఎత్తివేసినా, ప్రత్యేక పరిస్థితుల్లో సడలించినా సరిపోతుంది. రాజకీయంగా ప్రత్యర్థి ప్రభుత్వాలపై బురద చల్లడానికే. ఈ తరహా ఎక్కడా లేని నిబంధనలను కేంద్ర ప్రభుత్వం పాటిస్తున్నది. నీటి వల్ల ప్రయోజనాలను అంచనా వేయడంలో కేంద్ర జలసంఘం ధాన్యం ఉత్పత్తి, చేపల పెంపకం, టూరిజం వంటి కొన్ని ప్రత్యక్ష ఆదాయ వనరులకే పరిమితమై లెక్కలు చేస్తున్నది. నీటి వల్ల ప్రత్యక్ష, పరోక్ష ఆదాయాలు ఎన్నిరకాలుగా ఉంటాయో ఒక పెద్ద గ్రంథమే రాయవచ్చు. దీనిపై చట్టసభల్లో, బయటా విస్తృతంగా చర్చ జరగాలి. అప్పుడే ధాన్యం అమ్మకాలపై రైతులకు వచ్చే ఆదాయాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకునే తమ ఆలోచన 'తప్పు' అని కేంద్ర జలసంఘానికి అర్థమవుతుంది. ఉదా: మొక్కజొన్నల నుంచి సుమారు 13 రకాల ఇతర ఉత్పత్తులను తీయవచ్చు. ఈ పంట ఎక్కువగా అమెరికా, చైనా, బ్రెజిల్ , యూరప్ దేశాలలో పండుతున్నది. తర్వాత స్థానం భారత్‌ది. తెలంగాణలో కూడా ఎక్కువగానే మొక్కజొన్నలు పండిస్తారు. కాళేశ్వరం నీటిని వినియోగించే ఆయకట్టు ప్రాంతాల్లో కొన్ని ఫుడ్‌ప్రాసెసింగ్ క్లస్టర్లను ఏర్పాటుచేసి, ఆయిల్‌పామ్ ఉత్పత్తి పెంచడం కోసం రైతులకు సబ్సిడీని పంట పండేదాకా అందిస్తున్నట్టే ఈ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను సహకార సంఘాల ద్వారా నెలకొల్పడానికి సబ్సిడీనిస్తూ, రైతులకు ఉప ఉత్పత్తుల (బైప్రొడక్టులు) తయారీలో, అడ్వర్టయిజింగ్ తదితర రంగాల్లో నైపుణ్య శిక్షణనిచ్చి, శిక్షణా కాలం, అనుభవ కాలం ట్కస్టైఫండ్ వంటి ఆర్థిక సహకారాన్ని అందిస్తే వినియోగించే నీటి వ్యయంపై వందరెట్లు ఆదాయం సమకూరుతుంది. మన రాష్ట్రంలో కూరగాయలను దిగుమతి చేసుకుంటున్నాం. భారతదేశం ప్రతి ఏటా 30–40 బిలియన్ అమెరికా డాలర్ల వ్యవసాయ ఉత్పత్తులను, నట్స్, పామాయిల్ వంటి పంట నూనెలు, పప్పులు, పండ్లు, పత్తి, మసాలాలు, పారిశ్రామిక రసాయనాలు, ఫ్యాటీయాసిడ్స్, చక్కెర, స్వీటెనర్లు వివిధ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నది. వీటిని తెలంగాణలో పండించి, పై ఉత్పత్తులను తీసి వివిధ రాష్ట్రాలకు సరఫరా చేయాలి. ఫుడ్ ప్రాసెసింగ్ వంటి గ్రామీణ అనుబంధ పరిశ్రమలను, వృత్తులను కాళేశ్వరంలోని 28 ప్యాకేజీలలోని వివిధ నియోజకవర్గాలు, మండలాల్లో అక్కడ పండిస్తున్న పంటలను దృష్టిలో పెట్టుకొని వివిధ పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటుచేస్తే ప్రతి రైతు కోటీశ్వరుడవుతాడు. ఈ పరిశ్రమలు, ఉత్పత్తుల వల ఒక్కో క్లస్టర్‌లో వందలాది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది. వాహనాలు, హోటళ్లు, దుకాణాలు, ఇండ్ల కిరాయి, భవన నిర్మాణరంగం, పారిశుధ్యం, ప్యాకింగ్ ఇలా అనేకమందికి ఉపాధి లభించడం వల్ల వారికి లభించే కూలీ డబ్బు, జీతం ఏ నెలకానెల సరుకులు, ఇతర వస్తువులు కొనడానికి మార్కెట్లో ఖర్చు చేస్తారు. ఒక్కోరూపాయి పది చేతులు (దుకాణాలు) మారి ప్రభుత్వ ఖజానాకు జీఎస్టీ రూపంలో ఆ రూపాయికి ఎన్నో రెట్ల ఆదాయం చేకూరుతుంది. మంచినీటి చేపలకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతున్నది. వీటితో పాటే గొర్రెలు, మేకల మాంసాన్ని విదేశాలకు ఎగుమతి చేయవచ్చు. ఈ విజన్ కేసీఆర్‌కు ఉన్నది. బీఆర్‌ఎస్ పదేండ్ల పాలనలో ఈ దిశగా ప్రయత్నం జరిగింది. ఒక ప్రత్యేక డిపార్ట్‌మెంట్, సివిల్ సర్వీసెస్ అధికారులను, రూరల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ ఫండ్ (నిజాం పాలనలో ఉన్నట్టు) ఏర్పాటు చేయాలి. ఇతర రాష్ట్రాలు, దేశాలలో ఎగుమతులు, మార్కెటింగ్ కోసం అవసరమైన చర్యలు చేపట్టాలి. వందలాది స్కిల్ డెవలప్‌మెంట్, శిక్షణా సంస్థలను కేంద్రం అందిస్తున్న నిధులతో ఏర్పాటుచేయవచ్చు. పరిశ్రమల శాఖ సమన్వయం అవసరం. అవగాహన లేని అంశాల్లో మేధావుల మౌనం సమాజానికి, వారికీ ఎంతో మంచిది.

# అవసరమైన మేరకే పంటలకు ఎరువులను వాడాలి

## ప్రకృతి వ్యవసాయం సాగుని అలవాటు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



కళ్యాణదుర్గం : అవసరమైన మేరకే పంటలకు ఎరువులను ఉపయోగించాలని, అధికంగా వాడరాదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. బుధవారం కళ్యాణదుర్గం పట్టణంలోని డీసీఎంఎస్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, అక్కడ ఈపాస్ మిషన్ పనితీరుని, ఎరువుల పంపిణీ ఎలా జరుగుతోందని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎరువులను పరిశీలించి ఏ రకమైన ఎరువులు ఇక్కడ అందుబాటులో ఉంచారు, తదితర వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా ఎక్కువ ఎందుకు తీసుకుంటున్నారు, ఏఏ పంటలను సాగు చేశారు అని అడిగారు. రైతులు మాట్లాడుతూ డీసీఎంఎస్ లో తక్కువ ధరకి సబ్సిడీతో ఎరువులను అందిస్తున్నారని, బయట ఎక్కువ ధర తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని, తగినంత మేరకే ఎరువులను పంటలకు వేయాలన్నారు. అవసరమైనంత మేరకే రైతులు ఎరువులను తీసుకెళ్లాలన్నారు. ప్రకృతి వ్యవసాయం సాగుని అలవాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయం కింద వ్యవసాయం చేస్తే ఎరువుల అవసరం ఉండదని తెలిపారు. ఈ సీజన్లో ప్రకృతి వ్యవసాయం సాగుపై దృష్టి పెట్టాలని, ప్రకృతి వ్యవసాయం సాగుని పలు దఫాలుగా మరింత ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ లో ఎంతమంది రైతుల యూరియా కావాలని అడిగారు, ఏ రకమైన ఎరువులను అందిస్తున్నారు, తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులకు సబ్సిడీ ఎరువులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్డీఓ వసంతబాబు, అగ్రికల్చర్ జెడి ఉమామహేశ్వరమ్మ, మార్క్ ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, ఎడిఏ యల్లప్ప, డీసీఎంఎస్ సేల్స్ అధికారి విజయ్, ఏఓ శ్రావణ్ కుమార్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు యూరియా కొరకు ఆందోళన చెందవద్దు.

## జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి– : జిల్లాలో రైతులు యూరియా కొరకు ఆందోళన చందవద్దని, రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో యూరియా వ్యవసాయేతర అవసరాలకు వాడకుండా తీసుకోవలసిన చర్యల గురించి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు సాగు చేసుకునే పంటలకు అవసరమైన యూరియా లభ్యత గురించి సమీక్షిస్తూ జిల్లాలో ఈరోజు వరకు 4700 టన్నుల యూరియా ఉందని అందువలన రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయడం జరుగుతుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. యూరియాను వ్యవసాయ సంబంధిత అవసరాలకు కాకుండా ఇతర పారిశ్రామిక అవసరాలకు మళ్లించినా, ఎరువుల డీలర్లు కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో శాఖ జెడి సుబ్బారావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు, జిల్లా పౌరసరఫరాల అధికారి వంశీ కృష్ణారెడ్డి, ట్రాన్స్పోర్ట్ శాఖ అధికారి ఉదయ్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి, మహేష్, లేబర్ శాఖ కమిషనర్ సూర్యనారాయణ, డి ఎ హెచ్ ఓ డాక్టర్ ఎన్ శుభదాసు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం నిర్వహించిన జయనందన్ రెడ్డి



ముదిగుబ్బ : విశాలాంధ్ర ముదిగుబ్బ మండల కేంద్రమైన ముదిగుబ్బలో కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా విశాలాంధ్ర బ్యూరో చీఫ్ డాక్టర్.ఎస్.జయ నందన్ రెడ్డి బుధవారం తన సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్డిటి మండల ఏటీఎల్ కిష్టప్ప, సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆర్డిటి ఏటీ ఎల్ కిష్టప్ప సిపిఐ నాయకులు చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక బ్యూరో చీఫ్ డాక్టర్ జయనందన రెడ్డి అన్నదాన కార్యక్రమం సంతోషకరమని అన్నదాన కార్యక్రమం నిర్వహించి పలువురికి ఆదర్శంగా నిలిచాడని అని ఆయన సేవలను కొనియాడారు, జయనందన రెడ్డి తరచూ ఏదో ఒక సేవా కార్యక్రమం నిర్వహిస్తూ అందరి మన్నలను పొందుతుండడం గర్వకారణం అని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం పార్టీలకు చెందిన పలువురు నాయకులు, వివిధ పత్రికలకు చెందిన పాత్రికేయులు, ప్రజలు పాల్గొన్నారు,

# పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణకు సన్నాహాలు

## జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం పరిశీలించి ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్



అనంతపురం : ఇటీవల ఎంపికైన స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల(ఎస్.సి.టి.పి.సి)కు త్వరలో శిక్షణ ప్రారంభం కానున్న నేపథ్యంలో శిక్షణార్థులకు అవసరమైన సౌకర్యాలను పరిశీలించేందుకు స్థానిక జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని (డి.టి.సి) బుధవారం జిల్లా ఎస్పీ పి.జగదీష్ సందర్శించారు. అనంతరం డి.టి.సి, పరిసర ప్రాంతాలు, మౌలిక వసతులు, బ్యారక్ లు, కిచెన్, జిమ్, తరగతి గదులు, పరేడ్ గ్రౌండ్ ను పోలీస్ అధికారులతో కలసి పరిశీలించి, శిక్షణ నిమిత్తం అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, డిటీసీలో చేపట్టవలసిన మరమ్మత్తు పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ , సంబంధిత పోలీసు అధికారులకు పలు సూచనలు అందించారు. అనంతరం, శిక్షణార్థులకు శారీరక శిక్షణ, పరేడ్ ప్రాక్టీస్ మరియు ఇతర శిక్షణ కార్యక్రమాలకు ఉపయోగపడే గ్రౌండ్ పరిశీలించారు. రన్నింగ్ ట్రాక్, డ్రిల్ ఏరియా వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. శిక్షణ కేంద్రంలో అదనపు సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, మౌలిక వసతుల ఏర్పాటుకి ప్రత్యేక శ్రద్ధ అవసరమని, పరిసరాలను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట డి.టి.సి డి.ఎస్.పి డి.టి.సి సూర్యనారాయణరెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ మధు, తదితరులు ఉన్నారు.

# ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ ను రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా చేస్తాం

## కందుకూరు ఎంఐజీ లేఔట్ లో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

## కార్యక్రమంలో పాల్గొన్న అహుడా ఛైర్మన్ టీ.సీ.వరుణ్

## 40కోట్లతో పనులు.. ప్లాట్లు కొన్న వారికి అన్ని సౌకర్యాలు ఉంటాయన్న సునీత

## పండమేరు వాగుకు కొత్త హంగుల దిశగా అడుగులు



రాప్తాడు : అనంతపురం రూరల్ మండలం కందుకూరు వద్ద రాప్తాడు జాతీయ రహదారికి సమీపంలో ఏర్పాటు చేస్తున్న ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ ను రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా చూస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలం కందుకూరు – రాప్తాడు జాతీయ రహదారికి మధ్యలో ఏర్పటైన ఎంఐజీ లేఔట్ లో మౌలిక వసతుల నిర్మాణాలకు బుధవారం ఆమె అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఆహుడా, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 40కోట్ల రూపాయల అంచనాతో ఇక్కడ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అహుడా, పబ్లిక్ హెల్త్, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇక్కడ మొత్తం 80ఎకరాలతో ఏర్పాటు చేసిన ఎంఐజీ లేఔట్ లో 3, 4, 5సెంట్లతో సుమారు 9వందల వరకు ప్లాట్లు ఏర్పాటు చేశారు. గతంలోనే 8వందలకు పైగా ప్లాట్లు ఆన్ లైన్ లో ఒక సెంట్ 2 నుంచి 3 లక్షల వరకు విక్రయాలు జరిగాయి. ఇంకా కొన్ని కమర్షియల్ ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. 80 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ప్రతి ప్లాట్ కు విద్యుత్ సౌకర్యం, తాగునీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు నిర్మాణం చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇక్కడ నిర్మిస్తున్న ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ రాష్ట్రంలోనే ఒక మోడల్ గా ఉండేలా తీర్చిదిద్దుతామన్నారు. ఇక్కడ ప్లాట్లు కొన్న ప్రతి ఒక్కరికీ అద్భుతమైన సౌకర్యాలు ఉంటాయన్నారు. మధ్య తరగతి వర్గాలకు అధునాతన సౌకర్యాలతో కూడిన ఇళ్ళు నిర్మించుకోవడానికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇక్కడ అన్ని ప్రభుత్వ అనుమతులతో నిర్మాణాలు ఉంటాయన్నారు. భవిష్యత్ లో వీటికి మంచి ధరలు కూడా ఉంటాయన్నారు. అంతే కాకుండా చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో స్థలాలకు మంచి ధరలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అహుడా ఆధ్వర్యంలో నిర్మాణాలు వేగంగా సాగుతాయని టీసీ వరుణ్ అన్నారు.



### పండమేరు వాగుకు కొత్త హంగులు

రాప్తాడు మండలం పండమేరు వాగుకు కొత్త హంగులు తెచ్చే దిశగా అడుగులు పడుతున్నాయి. ఇందులో వాగుకు ఇరువైపులా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆహుడా ఛైర్మెన్ టి.సి.వరుణ్ తో ఎమ్మెల్యే పరిటాల సునీత చర్చించారు. ముందుగా వాగు ప్రాంతాన్ని పరిశీలించి.. అక్కడ ఎలాంటి కార్యక్రమాలు చేయవచ్చన్న దానిపై చర్చించారు. పండమేరు వాగుపై ముందుగా బ్రిడ్జి నిర్మాణంతో పాటు కట్ట నిర్మాణం, పార్కు, అందులో పిల్లల కోసం ప్రత్యేక పరికరాలు, బోటింగ్, ఫెన్సింగ్, అలంకార మొక్కలు, ఫ్లోరింగ్, గ్రాస్, డ్రిప్ మరియు స్ప్రింక్లర్లు, బోర్ మరియు మోటార్ పంపు సెట్, వాటర్ ఫౌంటెన్, విద్యుత్, మరుగుదొడ్లు, వాకింగ్ ట్రాక్ వంటి



ప్రతిపాదనల గురించి మాట్లాడారు. పండమేరు నది మీద రోడ్డుకు, చెక్ డ్యాం నిర్మాణానికి 2018-19 మధ్య కాలంలో రూ.4.79 కోట్లు మంజూరైన విషయాన్ని ఎమ్మెల్యే సునీత గుర్తు చేశారు. పండమీరు వంక మీదుగా రాప్తాడు నుంచి అనంతపురం నగరానికి వయా చిన్మయనగర్ మీదుగా వెళ్లేందుకు లో లెవల్ కాజ్ వే బ్రిడ్జి కొరకు రూ.1.80 కోట్లు, పండమేరు వెంకటరమణ స్వామి దేవాలయం దగ్గర టూరిజం పార్క్ కొరకు రూ.1.40 కోట్లు అవసరం ఉంటుందన్నారు. అహుడా పరిధిలో ఉన్న నేపథ్యంలో అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని ఎమ్మెల్యే సునీత కోరారు. ఇది పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తే.. రాప్తాడు చుట్టుప్రక్కల ప్రాంతాల వారికి, అనంతపురం నగర ప్రజలకు, జాతీయ రహదారి మీదుగా వెళ్లే ప్రతి ఒక్కరికీ ఒక

# రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ కు శ్రీకారం

## మంగళగిరి వద్ద రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ (ఆర్ టి ఐ హెచ్) ను, ఐదు ప్రాంతాల్లో ఆర్ టి ఐ హెచ్ స్పోక్ లను వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

## ప్రపంచ అవసరాలు తీర్చే స్టార్టప్ కేంద్రంగా విలసిల్లేలా కార్యాచరణకు సిద్ధం చేయడం జరిగింది

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,





అనంతపురం,: అనంతపురంలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ కు శ్రీకారం చుట్టారు. బుధవారం మంగళగిరిలో మయూరి టెక్ పార్కు నందు ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను, రాష్ట్ర వ్యాప్తంగా 5 రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ (ఆర్టిఐహెచ్ ) లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు



ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్, అనంతపురము జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్, తదితరులు పాల్గొన్నారు. అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, జేఎన్టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను రిబ్బన్ కట్ చేసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ రాష్ట్రంలో తిరుపతి, విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, అనంతపురములలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ స్పోక్ లను మంగళగిరి నుంచి వర్చువల్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. ప్రపంచ అవసరాలు తీర్చే స్టార్టప్ కేంద్రంగా విలసిల్లేలా కార్యాచరణకు సిద్ధం చేయడం జరిగిందన్నారు. కుటుంబానికో పారిశ్రామికవేత్త నినాదం సాకారంలో భాగంగా రాష్ట్రవ్యాప్త గ్రిడ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ స్టార్టప్ ఇన్నోవేషన్ స్పోక్ ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ రోజు ఈ ఆర్ టి ఐ హెచ్ కేంద్రం నందు రియల్ ఎస్టేట్ చేసే వారు భూమి కొనుగోలు చేసే వారు పట్టాలు సక్రమంగా ఉన్నాయో లేదో అని పరిశీలించుకొనే విదంగా యాప్, బయో ఫర్టిలైజర్ వంటివి చేయడం, చిన్న పెద్ద బిజినెస్ చేయుటకు మానవ ఇంటరాక్షన్ లేకుండా ఎఐ అనుసంధానంతో ఒక ఏజెంట్ లా తయారు చేయడం తదితర స్టార్ట్ అప్ లను ఎలాంటి ఆర్థిక స్తోమత లేని వారు కూడా చేయడం ఎంతగానో స్ఫూర్తిదాయకంగా ఉందని, వినూత్నమైన కొత్త కొత్త ఆలోచన లు రాష్ట్రంలో ఉన్న యువతకు ఉన్నాయని ముఖ్యమంత్రి గుర్తించి ఆంధ్రప్రదేశ్ ను ఇన్నోవేషన్ హబ్ గా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కలలు సాకారం చేయడానికి మొదలు అయిందని తెలిపారు. జిల్లాలో నాలెడ్జి పార్టనర్ గా సెంట్రల్ యూనివర్సిటీ జేఎన్టీయూ లు ఉన్నాయని, ఈ ఇన్నోవేషన్ హబ్ కు డైరెక్టర్ గా జిల్లా కలెక్టర్ తరపున జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఉన్నారని తెలిపారు. జిల్లాలో వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలు ఉన్నాయని, అనంతపురము, కర్నూలు ఉమ్మడి జిల్లాలలో ఉన్న విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకుముందు రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ నందు వివిధ సంస్థలు, స్టార్టప్స్, పరిశ్రమల



ప్రతినిధులు ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించి వారి నుండి వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి జి.రవిశంకర్ రెడ్డి, జె.ఎస్.డబ్ల్యు గ్రూప్ ప్రతినిధి ఎం.పసుపాలక్, రైమండ్ గ్రూప్ ప్రతినిధి నవీన్ శర్మ, భారత్ ఫోర్డ్ యోగేష్ ఇనాంధర్, అల్ట్రాటెక్ ప్రతినిధి గోపాల్ రెడ్డి, అర్జస్ స్టీల్స్ ప్రతినిధి నరేందర్, షిప్లాన్ డ్రగ్స్ ప్రతినిధి చౌదరి, ఫ్యాప్సి అసోషియేషన్ శేషాంజనేయులు, ఫ్యాప్సియా నాగరాజు, అటల్ ఇంకుబేషన్ డా.చంద్రమౌళి, ఆర్డీఓ కేశవనాయుడు, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, తహసీల్దార్ హరికుమార్, ఆర్.అండ్.బి డిఈ రాజగోపాల్, ఏ బాల కాటమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 ప్రారంభం.

## మొదటి రోజు 2 మ్యాచ్‌లలోనే ఉత్కంఠభరిత పోటీలు! ప్రేక్షకుల మురిసే ఆటతీరు.

## యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక టోర్నమెంట్ %–% హరీష్ బాబు

## మోడీ, సత్యకుమార్ జన్మదిన వేడుకల్లో భాగంగా క్రికెట్ సీజన్-2 టోర్నమెంట్.

## మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ కగ్గోలు హరీష్ బాబు, డి.ఎస్.పి హేమంత్ కుమార్,



ధర్మవరం : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా ధర్మవరం ఆర్డిటి గ్రౌండ్లో నిర్వహిస్తున్న అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 నేడు ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, ధర్మవరం డి.ఎస్.పి హేమంత్ కుమార్, ధర్మవరం మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ లు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించిన అనంతరం, డీఎస్పీ హేమంత్ కుమార్ టాస్ వేసి మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు. మొదటి మ్యాచ్‌లో పోతుకుంట బ్లూ కాప్స్ మరియు టీమ్ ఛత్రపతి జట్లు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో పోతుకుంట బ్లూ కాప్స్ జట్టు 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన తలారి మోహన్ కి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. తరువాత బీజేపీ సీనియర్ నాయకులు శ్యామ్ రావు టాస్ వేసి 2 వ మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ మ్యాచ్‌లో సేవ్ ఫార్మర్స్ జట్టు ఘనంగా రాణించి గని – %శ×% జట్టుపై 52 పరుగుల తేడాతో అద్భుత విజయాన్ని సాధించింది. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో ఇర్ఫాన్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ..... ప్రధాని నరేంద్ర మోడీ, మంత్రి సత్యకుమార్ యాదవ్ లా జన్మదినాల సందర్భంగా ఈ టోర్నమెంట్‌ను ప్రారంభించడం ఎంతో గర్వకారణం. యువతలో క్రీడాస్ఫూర్తి, ఆరోగ్య చైతన్యం మరియు టీమ్ స్పిరిట్‌ను పెంపొందించడమే ఈ టోర్నమెంట్ ప్రధాన లక్ష్యం. మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం యువతకు భవిష్యత్తులో మరిన్ని క్రీడా సదుపాయాలను కల్పించేందుకు బీజేపీ కట్టుబడి ఉంది అని తెలిపారు. టోర్నమెంట్ సీజన్-2లో మరిన్ని ఉత్కంఠభరితమైన పోరులు జరగనున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడంలో ఈ టోర్నమెంట్ కీలక పాత్ర పోషిస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ కగ్గోలు హరీష్ బాబు, డి.ఎస్.పి హేమంత్ కుమార్, మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ, బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి ఓబులేసు, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, ధర్మవరం ఆర్డిటి ఏ.టి.ఎల్. శ్రీనివాసులు, కోచ్ రాజశేఖర్, కోచ్ పృధ్వి, కోచ్ అనిల్, బిజెపి నాయకులు అంబటి సతీష్, శ్యామ్ రావు, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, గంగాధర్, చిన్న లింగమయ్య, అంజి, కృష్ణాపురం జమీర్, సోమ్లా నాయక్, మహిళ నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వైకుంఠ వేంకటేశ్వర స్వామి

# ఆలయాన్ని పునర్నిర్మించాలి



ఆత్మకూర్/ : హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ గ్రామంలోని గుట్ట పై పురాతన కాలం నుండి శ్రీ వైకుంఠ వేంకటేశ్వర స్వామి కొలువైనాడు. 2018లో అప్పటి ప్రభుత్వంలో రూ,12 లక్షల రూపాయలు మంజూరు కాగా కొన్ని అనివార్య కారణాలవల్ల టెండర్ పోస్ట్ పోన్ అయ్యింది. వైకుంఠ వెంకటేశ్వర స్వామి విగ్రహాలు కూడా తిరుమల తిరుపతి దేవస్థానం నుండి జారి చేయడం జరిగింది. అలాగే 2018 లో ఒగ్లాపూర్ గ్రామానికి చెందిన పొరండ్ల ప్రభాకర్ తన వంతు సహాయంగా రూ, 3 లక్షల రూపాయలను దేవాలయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కు విరాళంగా ఇచ్చారు. ఈ దేవాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దేవదాయ శాఖ మంత్రి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, గుడి అభివృద్ధిలో భాగంగా దేవాలయాన్ని మళ్ళీ పునర్మి నిర్మించాలని, జిల్లా ప్రజలే కాకుండా ఆత్మకూరు, దామెర నడికూడ, సంగెం, గీసుకొండ, వివిధ మండలాల ప్రజలు కోరుతున్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం



అనంతపురం వైద్యం, : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ,రిడ్స్ అనంతపురం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శారద స్కూల్ ,అనంతపురం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ జిల్లా సూపర్‌వైజర్ జి.వి. రమణ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ యాక్ట్ 2017 మందులు, ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ ,అలానే చెడు వ్యసనాలకు, డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలు చెబుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రిడ్స్ ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్, అలివేలు, అనిత, శివ, అరుణ ఎస్ఎస్కే మేనేజర్ ఈశ్వరయ్య, , కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ నరసమ్మ కలశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం



అనంతపురం, నగరపాలక సంస్థ, : కమిషనర్/టౌన్ వెండింగ్ కమిటీ ఛైర్మన్ వారి అధ్యక్షతన తేది 20.08.2025 న. ఉదయం టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం కమిషనర్ ఛాంబర్ నందు నిర్ణయించడం జరిగినది. ఈ సమావేశం నందు చర్చించిన అంశాలు ఈ క్రింది విధముగా కలవు: అనంతపురం నగరపాలక సంస్థ నందు స్ట్రీట్ వెండర్ సర్వే, ఆన్లైన్ నమోదు, స్ట్రీట్ వెండర్ గుర్తింపు కార్డులు వెండింగ్ సర్టిఫికెట్ గురించి టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులతో చర్చించడం జరిగినది. కమిషనర్ సార్ మాట్లాడుతూ స్ట్రీట్ వెండర్ సర్వే నందు నమోదు మరియు స్ట్రీట్ వెండర్ గుర్తింపు కార్డులు, వెండింగ్ సర్టిఫికెట్ లు పూర్తి చేయాలి ఆదేశించారు. అలాగే టౌన్ వెండింగ్ జోన్లలో మార్పులు గురించి టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు తో చర్చించడం జరిగినది. ఈ సమావేశం నందు స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ పై చర్చించడం జరిగినది ఈ పథకం ముఖ్య ఉద్దేశం పట్టణ రద్దీని తగ్గించడం మరియు క్రమబద్ధమైన వ్యాపార పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా చక్కగా వ్యవస్థీకృతమైన మరియు నియంత్రిత వీధి విక్రయ వ్యవస్థను నిర్ధారించడం. మెరుగైన ఉత్పాదకత, కస్టమర్ నిశ్చితార్థం కోసం విక్రేతలను డిజిటల్ సాధనాలు, సౌకర్యాలతో సన్నద్ధం చేయడం, పర్యావరణ అనుకూల మౌలిక సదుపాయాలు, పద్ధతులను అవలంబించడం ద్వారా పర్యావరణ స్థిరత్వాన్ని పెంపొందించడం. శుభ్రమైన, సురక్షితమైన, అందుబాటులో ఉండే విక్రయ స్థలాలను అందించడం ద్వారా విక్రేత కస్టమర్ పరస్పర చర్యను మెరుగుపరచడం, మహిళలు, అట్టడుగు వర్గాలకు చెందిన, విభిన్న సామర్థ్యం గల విక్రేతలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమ్మిళిత వృద్ధికి మద్దతు జరుగుతుంది కమిషనర్ తెలియచేయడమైనది. ఈ సమావేశం నందు శ్రీ రంగ స్వామి %వీసూ% సార్, శ్రీమతి.మంజులమ్మ %యూ%, ఎస్. శ్రీ. భవాని టెక్నికల్ ఎక్స్పర్ట్, పి.కాటమయ్య కమ్యూనిటీ ఆర్గనైజర్లు, టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు సమావేశం నందు పాల్గొనడం జరిగినది.

# పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణకు సన్నాహాలు

### జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం పరిశీలించి ఏర్పాట్లు త్వరితగతిన పూర్తీ చేయాలని సూచించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్



అనంతపురం క్రైమ్, : ఇటీవల ఎంపికైన స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల(ఎస్.సి.టి.పి.సి)కు త్వరలో శిక్షణ ప్రారంభం కానున్న నేపథ్యంలో శిక్షణార్థులకు అవసరమైన సౌకర్యాలను పరిశీలించేందుకు స్థానిక జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని (డి.టి.సి) బుధవారం జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ సందర్శించారు. అనంతరం డి.టి.సి, పరిసర ప్రాంతాలు, మౌలిక వసతులు, బ్యారక్ లు, కిచెన్, జిమ్, తరగతి గదులు, పరేడ్ గ్రౌండ్ ను పోలీస్ అధికారులతో కలసి పరిశీలించి, శిక్షణ నిమిత్తం అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, డిటీసీలో చేపట్టవలసిన మరమ్మత్తు పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ, సంబంధిత పోలీసు అధికారులకు పలు సూచనలు అందించారు. అనంతరం, శిక్షణార్థులకు శారీరక శిక్షణ, పరేడ్ ప్రాక్టీస్ మరియు ఇతర శిక్షణ కార్యక్రమాలకు ఉపయోగపడే గ్రౌండ్ పరిశీలించారు. రన్నింగ్ ట్రాక్, డ్రిల్ ఏరియా వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. శిక్షణ కేంద్రంలో అదనపు సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, మౌలిక వసతుల ఏర్పాటుకి ప్రత్యేక శ్రద్ధ అవసరమని, పరిసరాలను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట డి.టి.సి డి.ఎస్.పి డి.టి.సి సూర్యనారాయణరెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ మధు, తదితరులు ఉన్నారు.

# రైతులు యూరియా కొరకు ఆందోళన చెందవద్దు.

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్-



పుట్టపర్తి, : జిల్లాలో రైతులు యూరియా కొరకు ఆందోళన చందవద్దని, రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో యూరియా వ్యవసాయేతర అవసరాలకు వాడకుండా తీసుకోవలసిన చర్యల గురించి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు సాగు చేసుకునే పంటలకు అవసరమైన యూరియా లభ్యత గురించి సమీక్షిస్తూ జిల్లాలో ఈరోజు వరకు 4700 టన్నుల యూరియా ఉందని అందువలన రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయడం జరుగుతుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. యూరియాను వ్యవసాయ సంబంధిత అవసరాలకు కాకుండా ఇతర పారిశ్రామిక అవసరాలకు మళ్లించినా, ఎరువుల డీలర్లు కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో శాఖ జెడి సుబ్బారావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు, జిల్లా పౌరసరఫరాల అధికారి వంశీ కృష్ణారెడ్డి, ట్రాన్స్పోర్ట్ శాఖ అధికారి ఉదయ్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి, మహేష్, లేబర్ శాఖ కమిషనర్ సూర్యనారాయణ, డి ఎ హెచ్ ఓ డాక్టర్ ఎన్ శుభదాసు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ ను రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా చేస్తాం

### కందుకూరు ఎంఐజీ లేఔట్ లో

### శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

### కార్యక్రమంలో పాల్గొన్న అహుడా ఛైర్మన్ టీ.సీ.వరుణ్

### 40కోట్లతో పనులు.. ప్లాట్లు కొన్న వారికి

### అన్ని సౌకర్యాలు ఉంటాయన్న సునీత

### పండమేరు వాగుకు కొత్త హంగుల దిశగా అడుగులు



అనంతపురం, : అనంతపురం రూరల్ మండలం కందుకూరు వద్ద రాప్తాడు జాతీయ రహదారికి సమీపంలో ఏర్పాటు చేస్తున్న ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ ను రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా చూస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలం కందుకూరు – రాప్తాడు జాతీయ రహదారికి మధ్యలో ఏర్పాటైన ఎంఐజీ లేఔట్ లో మౌలిక వసతుల నిర్మాణాలకు బుధవారం ఆమె అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఆహుడా, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 40కోట్ల రూపాయల అంచనాతో ఇక్కడ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అహుడా, పబ్లిక్ హెల్త్, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇక్కడ మొత్తం 80ఎకరాలతో ఏర్పాటు చేసిన ఎంఐజీ లేఔట్ లో 3, 4, 5సెంట్లతో సుమారు 9వందల వరకు ప్లాట్లు ఏర్పాటు చేశారు. గతంలోనే 8వందలకు పైగా ప్లాట్లు ఆన్ లైన్ లో ఒక సెంట్ 2 నుంచి 3 లక్షల వరకు విక్రయాలు జరిగాయి. ఇంకా కొన్ని కమర్షియల్ ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. 80 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ప్రతి ప్లాట్ కు విద్యుత్ సౌకర్యం, తాగునీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు నిర్మాణం చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇక్కడ నిర్మిస్తున్న ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ రాష్ట్రంలోనే ఒక మోడల్ గా ఉండేలా తీర్చిదిద్దుతామన్నారు. ఇక్కడ ప్లాట్లు కొన్న ప్రతి ఒక్కరికీ అద్భుతమైన సౌకర్యాలు ఉంటాయన్నారు. మధ్య తరగతి వర్గాలకు అధునాతన సౌకర్యాలతో కూడిన ఇళ్ళు నిర్మించుకోవడానికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇక్కడ అన్ని ప్రభుత్వ అనుమతులతో నిర్మాణాలు ఉంటాయన్నారు. భవిష్యత్ లో వీటికి మంచి ధరలు కూడా ఉంటాయన్నారు. అంతే కాకుండా చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో స్థలాలకు మంచి ధరలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అహుడా ఆధ్వర్యంలో నిర్మాణాలు వేగంగా సాగుతాయని టీసీ వరుణ్ అన్నారు.



### పండమేరు వాగుకు కొత్త హంగులు

రాప్తాడు మండలం పండమేరు వాగుకు కొత్త హంగులు తెచ్చే దిశగా అడుగులు పడుతున్నాయి. ఇందులో వాగుకు ఇరువైపులా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆహుడా ఛైర్మన్ టి.సి.వరుణ్ తో ఎమ్మెల్యే పరిటాల సునీత చర్చించారు. ముందుగా వాగు ప్రాంతాన్ని పరిశీలించి.. అక్కడ ఎలాంటి కార్యక్రమాలు చేయవచ్చన్న దానిపై చర్చించారు. పండమేరు వాగుపై ముందుగా బ్రిడ్జి నిర్మాణంతో పాటు కట్ట నిర్మాణం, పార్కు, అందులో పిల్లల కోసం ప్రత్యేక పరికరాలు, బోటింగ్, ఫెన్సింగ్, అలంకార మొక్కలు, ఫ్లోరింగ్, గ్రాస్, డ్రిప్ మరియు స్ప్రింక్లర్లు, బోర్ మరియు మోటార్ పంపు సెట్, వాటర్ ఫౌంటెన్, విద్యుత్, మరుగుదొడ్లు, వాకింగ్ ట్రాక్ వంటి ప్రతిపాదనల గురించి మాట్లాడారు. పండమేరు నది మీద రోడ్డుకు, చెక్ డ్యాం నిర్మాణానికి 2018–19 మధ్య కాలంలో రూ.4.79 కోట్లు మంజూరైన విషయాన్ని ఎమ్మెల్యే సునీత గుర్తు చేశారు. పండమీరు వంక మీదుగా రాప్తాడు నుంచి అనంతపురం నగరానికి వయా చిన్మయనగర్ మీదుగా వెళ్లేందుకు లో లెవల్ కాజ్ వే



బ్రిడ్జి కొరకు రూ.1.80 కోట్లు, పండమేరు వెంకటరమణ స్వామి దేవాలయం దగ్గర టూరిజం పార్క్ కొరకు రూ.1.40 కోట్లు అవసరం ఉంటుందన్నారు. అహుడా పరిధిలో ఉన్న నేపథ్యంలో అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని ఎమ్మెల్యే సునీత కోరారు. ఇది పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తే.. రాప్తాడు చుట్టుప్రక్కల ప్రాంతాల వారికి, అనంతపురం నగర ప్రజలకు, జాతీయ రహదారి మీదుగా వెళ్లే ప్రతి ఒక్కరికీ ఒక పిక్నిక్ స్పాట్ గా మారుతుందన్నారు.

# ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి..

### ఎస్ వీరయ్య (ఏఐఆర్టిడబ్ల్యూఎఫ్-సిఐటియు)రాష్ట్ర అధ్యక్షులు..

### ఆటో డ్రైవర్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా



ఆత్మకూర్ : రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్ల ఇన్సూరెన్స్ ఫిట్నెస్ ప్రభుత్వమే భరిస్తూ ప్రమాద బీమా ఐదు లక్షలు ఆరోగ్యశ్రీ రూ,10 లక్షలు ఉచిత వైద్యం మొత్తం రవాణా రంగ కార్మికులకు వర్తింపజేయాలని 2019 సవరణ చట్టం రాష్ట్రంలో అమలు చేయొద్దని ఎస్.వీరయ్య(ఏఐఆర్టిడబ్ల్యూఎఫ్-సిఐటియు)రాష్ట్ర అధ్యక్షులు అన్నారు,సిఐటియు ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎస్ వీరయ్య,ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ పాల్గొని మాట్లాడుతూ. ఆటో ట్రాన్స్పోర్ట్ రంగం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని,రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది రవాణా రంగం మీద ఆధారపడి స్వయం ఉపాధి పొందుతున్నారు మహిళలకు ఉచిత ఫ్రీ బాస్ ద్వారా నష్టపోతున్నారు డ్రైవర్లకు జీవనవృత్తి నెలకు రూ,4 వేల 5 వందలు ఇవ్వాలని, మూడు నెలలపాటు ఆటోల మీద ఈఎంఐ పై మారిటోరియం ప్రకటించాలి,ఆటో క్యాబ్ గూడ్స్ ట్రాన్స్పోర్ట్ బస్సు తదితర అన్ని రకాల ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వర్తింపజేయాలి దీనివల్ల ప్రభుత్వం మీద ఆర్థిక భారం లేకుండా చేయొచ్చని అన్నారు ఆటో డ్రైవర్ల ఇన్సూరెన్స్ ఫిట్నెస్ ప్రభుత్వం భరించాలి ప్రమాద బీమా ఐదు లక్షలు ఆరోగ్యశ్రీ ద్వారా రూ,10 లక్షలు ఉచిత వైద్యం మొత్తం రవాణా రంగం కార్మికులకు వర్తింపజేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత బస్సు సౌకర్యం వల్ల ఆటో డ్రైవర్లకి కిరాయిలు వెళ్ళాక కుటుంబాలను పోషించుకోవడం భారంగా మారిందని ఆటో డ్రైవర్లు ఫైనాన్స్ వేధింపులకు గురవుతున్నారని ట్రాఫిక్ పోలీసు వేధింపులకు గురవుతున్నారని ఇప్పటికే ఆన్లైన్ వ్యాప్ ల ద్వారా ఊపర్ ఇలాంటి కార్పొరేట్ కంపెనీలు యాప్ల ద్వారా మరింత అవస్థలు ఎదుర్కొంటున్నారు, ఆటో కార్మికులు, ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు ఉధృతం చేస్తామని తక్షణమే ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు, అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణికి డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు అదేవిదంగా ఆటో అండ్ ట్రాలీ యూనియన్ వరంగల్ జిల్లా కమిటీని పదిమందితో రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ ప్రకటించారు అధ్యక్షులుగా తోటం మల్లయ్య ప్రధాన కార్యదర్శిగా ఎండి బషీర్ అహ్మద్ ఉపాధ్యక్షులుగా ఎండి ఇంతియాజ్ సహాయ కార్యదర్శి షేక్ యాకుబ్ పాషా మంద ప్రభాకర్ ఎండి రంజాన్ అడ్డగట్ల మురళి బట్టు కరుణాకర్ ఎండి చాంద్ పాషా లను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు, ఈకార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి రాగుల రమేష్ సిఐటియు వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ జిల్లా కమిటీ సభ్యులు సింగారపు బాబు నాగూర్ల వెంకటేశ్వర్లు హనుమకొండ శ్రీధర్,సాంబరాజు ప్రశాంత్,గున్నాల ప్రభాకర్ అప్పాజీ వాణి మూడేళ్ల ఉపేందర్ యూసుఫ్ జూపాక రాజు లింగన్న బాబన్న బి రాజేష్ జి మహేష్ శివరాజ్ ఎస్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మడకశిర చెరువులకు నీరందించేలా చర్యలు తీసుకోవాలి...

### రైతులు, ప్రజలకు సాగు,

### తాగునీటి సమస్యలు ఉండకూడదు...

### ఇరిగేషన్ అధికారులకు ఎంపీ పార్థసారథి,

### ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఆదేశం



మడకశిర,: మడకశిర నియోజకవర్గ చెరువులకు మొదటగా నిరందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని హంద్రీ-నీవా అధికారులను హిందూపురం పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారథి, మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు ఆదేశించారు. అనంతపురం నగరం ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ లో హంద్రీ-నీవా అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీ, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఇరిగేషన్ అధికారులు హాజరై మడకశిర నియోజకవర్గ నీటి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు అధికారులతో మాట్లాడుతూ..... ప్రతి ఏటా కృష్ణా జలాలు గొల్లపల్లి రిజర్వాయర్ నుండి హంద్రీనీవా కాలువల ద్వారా చిట్ట చివరన ఉన్న మడకశిర నియోజకవర్గానికి చేరుకోలేక నియోజకవర్గంలోని రైతులు, ప్రజలు సాగు, తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఏడాది మొదటగా చిట్ట చివర ఉన్న మడకశిర వైపు నుండి కృష్ణా జలాలను చెరువులకు చేరవేయడానికి తగిన చర్యలు చేపట్టాలి. ముఖ్యమంత్రి చంద్రబాబుగారు మడకశిర నియోజకవర్గంలోని కే.గుండుమల గ్రామానికి విచ్చేసినప్పుడు హంద్రీనీవా బైపాస్ కాలువను నిర్మాణం చేపడతామని, రోళ్ల మండలం రత్నగిరి వద్ద, గుడిబండ మండలం రాళ్లపల్లి వద్ద రిజర్వాయర్లను నిర్మిస్తామని....అంతేకాకుండా మడకశిర నుంచి రొళ్ల, అగళి మరియు గుడిబండ, అమరాపురం మండలాలకు నిర్మించిన కాలువలను వెడల్పు చేసి త్వరితగతిన ప్రతి చెరువుకి నీరు చేరేలా చర్యలు చేపడతామని వాగ్దానం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇప్పటికే సంబంధిత అధికారులతో అంచనాలను సిద్ధం చేసి ముఖ్యమంత్రి కార్యాలయంలో ఇచ్చాం. వాటిని త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పనులను మంజూరు చేయించేందుకు కృషి చేస్తాం. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి త్వరలోనే హంద్రీనీవా జలాలు విడుదల చేసి, చెరువులకు అందించే అంశాలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకునేందుకు త్వరలోనే ఐ.ఎ.బి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో హంద్రీనీవా ఎస్.ఈ(సూపరింటెండెంట్ ఇంజినీరు) శ్రీ స్వరూప్, 56,57,58 ప్యాకేజిలకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిఇలు, ఏఇలు, కుంచిటిగ, వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గురుమూర్తి, ఐదు మండలాల సింగిల్ విండో అధ్యక్షులు, జడ్పీటీసీలు, పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాసం ద్వాదశి సందర్భంగా

# శ్రీ సీతారాముల కళ్యాణం

### పవిత్ర చాతుర్మాస సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డా.విజయసాయి కుమార్ 18వ చాతుర్మాస దీక్షలో భాగంగా చతుర్మాసం లోని 8 ద్వాదశి లలో 8 విశేష కళ్యాణాలను నిర్వహించదలచారు.



అనంతపురం, : అందులో భాగంగా శ్రావణ మాసం కృష్ణ పక్షంద్వాదశి నాడు ఈ దినం లక్ష్మీ అమ్మవారికి ప్రీతికరంగా శ్రీ సీత రాముల వారి కళ్యాణాన్ని తపోవనం లోని శివశక్తి సాయి దేవాలయం లో నేత్రపర్వంగా నిర్వహించారు. ఉదయం శ్రీసీతారామస్వామి వారి సుప్రభాత సేవ తో ప్రారంభమై అనంతరం అభిషేకం,విశ్వక్సేన ఆరాధన శ్రీ సీతారాముల స్వామి వారి కళ్యాణాన్ని మనూరు నాగరాజు స్వామి పర్యవేక్షణలో సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ నిర్వహించారు. అనంతరం ప్రసాద వినియోగం, ప్రభుత్వ ఆసుపత్రి, వివిధ ప్రాంతాలలో నారాయణ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ ధర్మకర్త శ్రీరాములు, దేవేంద్ర, రాఘవేంద్ర, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.చాతుర్మాస మాసంలో ఎనిమిది ద్వాదశలో జరిగే విశేష కళ్యాణంలకు శ్రీమతి వై రుక్మిణి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ మాతృమూర్తి ఒక్కరే ఆర్థిక సహాయం అందిస్తున్నారు.

# పీవీకేకే డిగ్రీ పీజీ కాలేజీలో ప్రాంగణ నియామకాలు.




అనంతపురం రూరల్ విద్య:పీవీకేకే డిగ్రీ పీజీ కళాశాల, అనంతపురం (ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో) ఆధ్వర్యంలో సీఈఏటీ పూల్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ఆగస్టు 23వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు కళాశాల ప్రాంగణంలో జరుగనుందని ప్లేస్‌మెంట్ డీన్ డా. సి. భాను కిరణ్ తెలిపారు. ఈ నియామక డ్రైవ్‌లో బీఎస్సీ అన్ని విభాగాల 2022 నుండి 2025 వరకు ఉత్తీర్ణులైన విద్యార్థి, విద్యార్థినులు మరియు బీసీఏ 2022 నుండి 2025 వరకు ఉత్తీర్ణులైన విద్యార్థినులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఎంపిక ఆన్‌లైన్ పరీక్ష, ముఖాముఖి ఇంటర్వ్యూ ద్వారా జరగనుంది. ఎంపికైన వారికి సంవత్సరానికి 3 లక్షల వేతనం పాటు భోజనం, రవాణా సౌకర్యం కల్పించబడనుందని తెలిపారు. ఉద్యోగ స్థలం చెన్నైగా ఉంటుందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. రాఘవేంద్ర ప్రసాద్, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అద్భుతం చేసిన ఎయిర్‌పేస్.. లక్ష పెడితే రూ.42.40 లక్షలు ఇచ్చిన కంపెనీ

ఎయిర్‌పేస్ ఇండస్ట్రీస్ తన పెట్టుబడిదారులకు అదిరే లాభాలను తెచ్చిపెట్టింది. వారి పెట్టుబడిని ఏకంగా 4240 రెట్లు పెంచింది. దీంతో ఆ కంపెనీ స్టాక్ హోల్డర్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. తాజాగా కంపెనీ స్టాక్ మరోసారి పెరుగుదలను నమోదు చేసింది. ఈ కంపెనీకి సంబంధించిన మరిన్ని వివరాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం..ఒక చిన్న కంపెనీ తన పెట్టుబడిదారులకు అదిరే లాభాలను తెచ్చిపెట్టింది. గత ఐదేళ్లలో ఆ కంపెనీ షేర్లు ఏకంగా 4240శాతం లాభాలను ఇచ్చాయి. చిన్న టెక్నాలజీ కంపెనీ అయిన ఎయిర్‌పేస్ ఇండస్ట్రీస్ షేర్లు భారీగా పెరిగాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కి చెందిన ఒక ప్రముఖ రక్షణ సంస్థ నుండి కంపెనీ లెటర్ ఆఫ్ ఇంటెంట్ పొందడమే దీనికి ప్రధాన కారణం. ఎయిర్‌పేస్ షేర్ల ధర రూ.25 లోపే ఉన్నప్పటికీ 5 శాతం పెరిగి రూ.21.70కి చేరింది. గత 5 ఏళ్లుగా ఎయిర్‌పేస్ షేర్లు తమ పెట్టుబడిదారులకు అద్భుతమైన లాభాలను అందించాయి. 5 సంవత్సరాల క్రితం ఈ స్టాక్‌లో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టిన వారికి ఇప్పుడు ఆ మొత్తం దాదాపు రూ.42.40 లక్షలకు పెరగడం గమనార్హం. అంటే ఈ కాలంలో కంపెనీ షేర్లు ఏకంగా 4240శాతం రాబడిని ఇచ్చాయి.యూఏఈ రక్షణ సంస్థతో డీల్..ఎయిర్‌పేస్ ఇండస్ట్రీస్ లెటర్ ఆఫ్ ఇంటెంట్ గురించి కీలక విషయాలను వివరించింది. ఈ ఎల్‌వోఐ ప్రకారం.. యూఏఈ రక్షణ సంస్థ ఎయిర్‌పేస్ తయారు చేసిన అధునాతన రక్షణ డ్రోన్‌లపై ఆసక్తిని వ్యక్తం చేసింది. దీనికి సంబంధించి ఆ సంస్థ అధికారులు త్వరలో భారత్‌కు వచ్చి ఎయిర్‌పేస్ డ్రోన్ల లైవ్ డెమోను చూస్తారని కంపెనీ తెలిపింది. డెమో సంతృప్తికరంగా ఉండి సాంకేతిక సామర్థ్యాలను ఆమోదిస్తే, యూఏఈ తమ రక్షణ అవసరాల కోసం ఎయిర్‌పేస్ డ్రోన్‌లను కొనుగోలు చేసే అవకాశం ఉంది. అయితే గోప్యత కారణంగా ఆ సంస్థ పేరును ఎయిర్‌పేస్ ఇంకా వెల్లడించలేదు.భవిష్యత్తు ప్రణాళికలుకంపెనీ పురోగతి అంతగా కనిపించడం లేదని కొంతమంది వాటాదారులు ఆందోళన చెందుతుండటంపై ఎయిర్‌పేస్ స్పందించింది. సౌరశక్తి, రక్షణ డ్రోన్‌లు, అర్బన్ ఏరియల్ మొబిలిటీ, అధునాతన మౌలిక సదుపాయాలు వంటి వివిధ రంగాలపై నిరంతరం పనిచేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఇవి క్లిష్టమైన, బహుళ-దశల




ప్రాజెక్టులని, వాణిజ్య స్థాయికి రావడానికి పరిశోధన, ప్రోటోటైపింగ్, అనుమతులకు సమయం పడుతుందని వివరించింది. ఈ దశలో వాటాదారుల సహనం, నమ్మకం చాలా ముఖ్యమని పేర్కొంది.కంపెనీ ఆర్థిక పనితీరుఆర్థికంగా చూస్తే.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో కంపెనీ నష్టం రూ.1.76 కోట్లకు పెరిగింది. గతేడాది ఇదే సమయంలో ఈ నష్టం రూ.0.94 కోట్లుగా ఉంది. అయితే మార్చి త్రైమాసికంలో నమోదైన రూ.3.3 కోట్ల నష్టం కంటే ఇది తక్కువ. ఏప్రిల్-జూన్ మధ్య కంపెనీ మొత్తం ఆదాయం రూ.13.91 లక్షలుగా ఉంది. ఇది గత సంవత్సరం కంటే కొంచెం ఎక్కువ.

# కస్టమర్లకు బిగ్ షాక్.. ఆ రీఛార్జ్ ప్లాన్ తీసేసిన ఎయిర్‌టెల్..

ఎయిర్‌టెల్ ఒక రీఛార్జ్ ప్లాన్‌ను తొలగించింది. రూ.249 ప్రీపెయిడ్ ప్లాన్‌ను నిలిపివేసి.. కస్లమర్లకు షాక్ ఇచ్చింది. తక్కువ బడ్జెట్‌లో డైలీ డేటా కావాలనుకునేవారికి ఈ రీఛార్జ్ బెస్ట్‌గా ఉండేది. కంపెనీ నిర్ణయంతో యూజర్లు ఫైర్ అవుతున్నారు. ఇప్పుడు కస్లమర్లకు ఉన్న ఆప్షన్ ఏంటంటే..?రిలయన్స్ జియో తర్వాత ఎయిర్‌టెల్ కూడా ప్రీపెయిడ్ కస్టమర్లకు బిగ్ షాక్ ఇచ్చింది. అందరు ఎక్కువగా రీఛార్జ్ చేసుకునే ప్లాన్‌ను తొలగించింది. కంపెనీ నిర్ణయంపై యూజర్లు ఫైర్ అవుతున్నారు. తక్కువ ధరతో రోజువారీ డేటాను కోరుకునే వారికి రూ.249 ప్లాన్ ఉత్తమంగా ఉండేది. ఇప్పుడు ఈ ప్లాన్‌ను ఎయిర్‌టెల్ నిలిపివేసింది. రూ.249 ప్లాన్‌లో ఏం అందుబాటులో ఉండేవి.. ప్రస్తుతం దాని ప్లేస్‌లో ఏ ప్లాన్ బాగుంది..? అనే వివరాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం..ఎయిర్‌టెల్ 249 ప్లాన్ వివరాలురూ.249 ప్లాన్‌తో ప్రీపెయిడ్ వినియోగదారులు ప్రతిరోజూ 1 జీబీ హైస్పీడ్ డేటా, ప్రతిరోజూ 100 ఎస్ఎంఎస్, అన్‌లిమిటెడ్ వాయిస్ కాలింగ్ ప్రయోజనాన్ని పొందేవారు. అంతేకాకుండా ఈ ప్లాన్‌తో ఉచిత ఎక్స్‌ట్రీమ్ ప్లే, పర్ప్లెక్సిటీ ప్రో ఏఐ, ఉచిత హలోట్యూన్ యాక్సెస్ ఉండేవి.రూ. 249 ప్లాన్ చెల్లుబాటుఈ ఎయిర్‌టెల్ ప్లాన్‌తో 24 రోజుల చెల్లుబాటు ప్రయోజనం ఉంది. ఈ ప్లాన్ జనవరి 2026 వరకు వినియోగదారులకు ఉచిత ఏఐ యాక్సెస్‌ను కూడా అందించింది. ఇప్పుడు రూ.249 ప్లాన్‌ను కొనుగోలు చేసే వారు రూ.299 ప్లాన్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే రూ.249 తర్వాత ఈ శ్రేణిలో ఉన్న నెక్స్ట్ ప్లాన్ రూ.299 మాత్రమే.ఎయిర్‌టెల్ 299 ప్లాన్‌రూ.299 ఎయిర్‌టెల్ ప్రీపెయిడ్ ప్లాన్‌తో కంపెనీ రోజుకు 1జీబీ హై స్పీడ్ డేటా, రోజుకు 100 ఎస్ఎంఎస్, అపరిమిత కాలింగ్ ప్రయోజనాన్ని అందిస్తుంది. 28 రోజుల చెల్లుబాటుతో వచ్చే ఈ ప్లాన్ స్పామ్ అలర్ట్, ఉచిత హెలోట్యూన్, పెర్ప్లెక్సిటీ ప్రో ఏఐ వంటి ప్రయోజనాలను అందిస్తుంది.రిలయన్స్




జియో 249 ప్లాన్‌రూ.249 జియో ప్లాన్‌తో ప్రతిరోజూ 1జీబీ డేటా, రోజుకు 100 ఎస్ఎంఎస్‌తో పాటు అన్‌లిమిటెడ్ కాలింగ్ ప్రయోజనాన్ని అందిస్తుంది. ఈ ప్లాన్‌తో 28రోజుల పాటు జియో టీవీ యాక్సెస్ లభించింది. అయితే ఈ ప్లాన్‌ను జియో ఇటీవలే తొలగించింది.

# హీరో నుంచి మరో బైక్.. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో.. మైలేజీ విషయంలో నో టెన్షన్

%ఎవతీశీ +శ్రీఖఎశీబతీ శ% 125: ఈ బైక్‌లో మూడు రైడింగ్ మోడ్‌లు ఉన్నాయి. ఎకో, పవర్, రోడ్. బాస్-రిచ్ ఎగ్జాస్ట్ నోట్ దీనికి పెద్ద బైక్ అనుభూతిని ఇస్తుంది. హీరో %ూజు=ూ% టెక్నాలజీ థ్రోటిల్ ఖచ్చితత్వం, శుద్ధిని మెరుగుపరుస్తుంది. రైడర్లు సెల్ఫ్-స్టార్ట్, కిక్-స్టార్ట్ రెండింటి ఎంపికను.. 125: ఎట్టకేలకు సుదీర్ఘ నిరీక్షణ తర్వాత హీరో మోటోకార్ప్ 2025 గ్లామర్ %శ% ను భారత మార్కెట్లో విడుదల చేసింది. దీని ప్రారంభ ధర రూ. 89,999 ( ఎక్స్-షోరూమ్ ). సరికొత్త హీరో గ్లామర్ %శ% డిజైన్ మార్పులతో పాటు, నాలుగు సెగ్మెంట్-ఫస్ట్ ఫీచర్లు కూడా మొదటిసారిగా అందించింది. గ్లామర్ %శ% డ్రమ్, డిస్క్ వంటి రెండు వేర్వేరు వేరియంట్లలో వస్తుంది. ఈ మోటార్ సైకిల్ డిస్క్ బ్రేక్ వేరియంట్ ధర రూ. 99,999 ( ఎక్స్-షోరూమ్). మీరు ఈ బైక్ కొనాలనుకుంటే దాని బుకింగ్ ఆగస్టు 20 నుండి ప్రారంభమవుతుంది.ఇది కూడా చదవండి: %ఎఱతీఖశ్రీ ఎఱసవశీ%: కోర్టులో ఊహించని ఘటన.. భార్యాభర్తలు పొట్టుపొట్టు కొట్టుకున్నారు.. వీడియో వైరల్2025 హీరో గ్లామర్ ఎక్స్:అయ్యో పాపం.. చిన్నారిపై వీధి కుక్కల కృరత్వం..ఈ వీడియో చూస్తేనే..హీరో ఈ మోటార్‌సైకిల్‌ను నాలుగు విషయాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించారు. స్టైల్, టెక్నాలజీ, కంఫర్ట్, పెర్ఫార్మెన్స్. భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విభాగాలలో ఒకటి 125 సిసి విభాగం. వార్షిక అమ్మకాలు 19 శాతం పెరిగి 3.6 లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. హీరో ఇప్పటికే ఈ విభాగంలో సూపర్ స్ప్లెండర్ %శుజుజ%, గ్లామర్, ఎక్స్‌ట్రీమ్ 125%=% తో సహా మూడు ఉత్పత్తులను కలిగి ఉంది . ఇది కొత్త బాస్-హెవీ సిగ్నేచర్ ఎగ్జాస్ట్‌ను కలిగి ఉంది. ఇది మెరుగైన మైలేజీని ఇస్తుందని హీరో పేర్కొంది. అయితే మైలేజీ విషయంలో ఎలాంటి టెన్షన్ పడాల్సిన అవసరం లేదని చెబుతోంది కంపెనీ. ఈ బైక్ విడుదలకు ముందుగానే కొన్ని ఫీచర్స్ లీక్ అయ్యాయి.హీరో గ్లామర్ %శ% డిజైన్ ముఖ్యాంశాలు ఏమిటి ?కొత్త హీరో గ్లామర్ %శ% కొత్త లుక్ తో వస్తుంది. ఇందులో %న%- ఆకారపు %ూజుణ% హెడ్ ల్యాంప్, టెయిల్ ల్యాంప్ తో పాటు %ూజుణ% టర్న్ ఇండికేటర్లు ఉంటాయి. వైడ్ నైలాన్ హ్యాండిల్ బార్ గ్రిప్స్, మెరుగైన పిలియన్ సీటింగ్ దాని లుక్, రైడర్ సౌకర్యాన్ని మరింత పెంచుతాయి. వైడ్ హ్యాండిల్ బార్లు, కొద్దిగా ముందుకు ఉంచబడిన ఫుట్ పెగ్స్ తో ఈ బైక్ సౌకర్యవంతమైన రైడ్ ను అందిస్తుంది. 790 %ఎఎ% సీటు ఎత్తు, 170 %ఎఎ% గ్రౌండ్ క్లియరెన్స్‌తో ఇది నగరం, హైవే రైడ్స్ కు సులభమైన హ్యాండ్లింగ్ ను అందిస్తుంది.క్రూయిజ్ కంట్రోల్ ఫీచర్:గ్లామర్ %శ% లో రైడ్-బై-వైర్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ థ్రోటిల్ బాడీ, క్రూయిజ్ కంట్రోల్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ఇది చాలా ఆధునిక బైక్‌లలో అందుబాటులో లేని కిక్-స్టార్ట్ ఎంపికను కూడా కలిగి ఉంది. ఇది అత్యవసర సమయాల్లో పానిక్ బ్రేక్ అలర్ట్, ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ థీమ్‌ను స్వయంచాలకంగా సర్దుబాటు చేసే యాంబియంట్ లైట్ సెన్సార్‌ను కూడా కలిగి ఉంది.ఇది కూడా చదవండి: %ఎఱతీఖశ్రీ ఎఱసవశీ%: తలుచుకుంటేనే వణుకొస్తుంది..! ప్రియురాలితో రెస్టారెంట్‌లో ఉండగా ఊహించని ఘటనఫీచర్లు:ఈ కలర్ %ూజణ% టర్న్-బై-టర్న్ నావిగేషన్, రైడ్ మోడ్ సెలెక్షన్, గేర్ పొజిషన్ ఇండికేటర్, డిస్టెన్స్-




టు-ఎంప్టీ, %ఱ3ం% ఆన్/ఆఫ్ ఇండికేటర్, టైమ్, క్రూయిజ్ మోడ్ స్టేటస్ వంటి 60 కి పైగా ఫీచర్లను కలిగి ఉంది. ఇది దాని విభాగంలో అత్యంత ఫీచర్-ప్యాక్డ్ బైక్‌లలో ఒకటిగా నిలిచింది. సౌలభ్యం కోసం గ్లామర్ %శ% రెండు మొబైల్ ఫోన్లు, టూల్ కిట్, ఫస్ట్-ఎయిడ్ కిట్‌ను పట్టుకోగల అండర్ సీట్ స్టోరేజ్‌ను కూడా పొందుతుంది. ప్రయాణంలో స్మార్ట్‌ఫోన్‌లను త్వరగా ఛార్జ్ చేయడానికి ఇది 2 టైప్ -సి ఛార్జింగ్ పోర్ట్‌లను కూడా అందిస్తుంది.2025 125 అడ్వాన్స్‌డ్ స్ప్రింట్- 125 ఎఎ%, ఎయిర్-కూల్డ్, 4-స్ట్రోక్ ఫ్యూయల్ ఇంజెక్షన్ ఇంజిన్ నుండి పవర్ వస్తుంది. ఇది 8,250 వద్ద 11.4 %ఎఫ్రజూ, 6,500 వద్ద 10.5 %చీఎ% టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. బ్యాలెన్స్ షాఫ్ట్, సైలెంట్ కామ్ చైన్ వైబ్రేషన్‌లను తగ్గించడంలో సహాయపడతాయి. డ్రైవింగ్‌ను సున్నితంగా చేస్తాయి. మెరుగైన థ్రోటిల్ ప్రతిస్పందన కోసం హీరో కామ్ ప్రొఫైల్, గేర్ నిష్పత్తిని కూడా ఆప్టిమైజ్ చేసింది.గ్లామర్ %శ% రైడింగ్ మోడ్‌లు:ఈ బైక్‌లో మూడు రైడింగ్ మోడ్‌లు ఉన్నాయి. ఎకో, పవర్, రోడ్. బాస్-రిచ్ ఎగ్జాస్ట్ నోట్ దీనికి పెద్ద బైక్ అనుభూతిని ఇస్తుంది. హీరో %ూజు=ూ% టెక్నాలజీ థ్రోటిల్ ఖచ్చితత్వం, శుద్ధిని మెరుగుపరుస్తుంది. రైడర్లు సెల్ఫ్-స్టార్ట్, కిక్-స్టార్ట్ రెండింటి ఎంపికను పొందుతారు.కలర్ ఆప్షన్లు:ఈ బైక్ ఐదు రంగులలో లభిస్తుంది. డ్రమ్ బ్రేక్ వేరియంట్ మాట్టే మాగ్నెటిక్ సిల్వర్, కాండీ బ్లేజింగ్ రెడ్ రంగులలో లభిస్తుంది. డిస్క్ బ్రేక్ వేరియంట్ మెటాలిక్ నెక్సస్ బ్లూ, బ్లాక్ టీల్ బ్లూ, బ్లాక్ పెర్ల్ రెడ్ రంగులలో లభిస్తుంది.

# మద్యం దుకాణాల టెండర్లకు నోటిఫికేషన్.. భారీగా పెరిగిన దరఖాస్తు ఫీజు..!




తెలంగాణ రాష్ట్రంలో వైన్స్ షాపు టెండర్లకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రంలోని మొత్తం 2,620 మద్యం దుకాణాలకు గానూ లైసెన్సుదారుల ఎంపిక ప్రక్రియకు సంబంధించి ఆబ్కారీ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్సుల గడువు నవంబర్ 30వ తేదీతో ముగియనుంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి మద్యం దుకాణాల ఏర్పాటు కావల్సి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో వైన్స్ షాపు టెండర్లకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రంలోని మొత్తం 2,620 మద్యం దుకాణాలకు గానూ లైసెన్సుదారుల ఎంపిక ప్రక్రియకు సంబంధించి ఆబ్కారీ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్సుల గడువు నవంబర్ 30వ తేదీతో ముగియనుంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి మద్యం దుకాణాల ఏర్పాటు కావల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే కొత్త లైసెన్సులను లాటరీ ద్వారా ఎంపిక చేసేందుకు ఎక్సైజ్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. అప్లికేషన్ రుసుము 3 లక్షల రూపాయలు నాన్ రిఫండబుల్‌గా నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. జిల్లాల వారీగా ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది.2025-2027 సంవత్సరానికి వైన్స్ షాప్ టెండర్ల కు నోటిఫికేషన్ విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం.. ఈసారి లైసెన్స్ దరఖాస్తు ఫీజును అమాంతం పెంచేసింది. గతంలో రూ. 2 లక్షలు ఉన్న దరఖాస్తు రుసుమును ఏకంగా లక్ష రూపాయలు పెంచి రూ. 3 లక్షలు చేసింది. ఫిక్స్‌డ్ షాప్ టాక్స ఆధారంగా లాటరీ పద్ధతిలో వైన్ షాపులను కేటయించనున్నారు. దరఖాస్తు దాఖలులో ఎలాంటి పరిమితులు లేవు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా సమర్పించుకోవచ్చు. లైసెన్స్ కాల పరిమితిలో ఎలాంటి మార్పు లేదు. డిసెంబర్ 1, 2025 నుంచి నవంబర్ 30, 2027 వరకు మాత్రమే నిర్ణయించారు.ఇకసారి మద్యం షాపు కేటాయింపుల్లో 30 రిజర్వేషన్లకు కేటాయించారు. గౌడ్స్ సామాజిక వర్గానికి 15 శాతం, షెడ్యూల్ కులాల సామాజిక వర్గాలనికి 10 శాతం, షెడ్యూల్ తెగల సమాజిక వర్గానికి 5 శాతం వైన్స్ షాపులను కేటాయించనున్నారు. టెండర్ల ప్రక్రియల్లో పాల్గొనేందుకు భాగస్వామ్య సంస్థలకు, కంపెనీలకు సైతం అవకాశం కల్పించారు. ఈసారి లైసెన్స్ ఫీజులో ఎలాంటి మార్పులు చేయలేదు. ఎంపికైన లైసెన్స్‌దారులు 6 స్లాబుల ద్వారా లైసెన్స్ ఫీజు చెల్లుకునేందుకు వీలు కల్పించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈసారి కూడా మద్యం దుకాణాల లైసెన్స్ జారీకి సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం. తెలంగాణలో మద్యం వ్యాపారం లాభాల పంటగా భావిస్తుంటారు. అందుకే.. ఏటికేడు ఈ వ్యాపారం వైపు చొరవ చూపేవారి సంఖ్య పెరుగుతోంది. కాగా, వైన్స్ షాపు దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన తుది తేదీలను ప్రకటించాల్సి ఉంది.

## పండగకు ముందు వాహనదారులకు
# గుడ్‌న్యూస్.. ట్రాఫిక్ చలాన్ మొత్తంలో 75 శాతం మాఫీ



ఖరీదైన, విలాసవంతమైన వాహనాల యజమానులకు అలాంటి ఉపశమనం లభించదు. నివేదిక ప్రకారం.. వాహనం మోడల్, దాని ధర ఆధారంగా ప్రభుత్వం వివిధ వర్గాల డిస్కౌంట్లను నిర్ణయించవచ్చు. ఇది న్యాయమైన రికవరీకి దారితీస్తుంది. ఎక్కువ ఆదాయాన్ని పొందుతుంది. గతంలో ప్రభుత్వంచాలా మంది ట్రాఫిక్ రూల్స్‌ను ఉల్లంఘిస్తుంటారు. పోలీసులు ఎన్ని చర్యలు చేపట్టినా నిబంధనలను తుంగలో తొక్కుతుంటారు. ప్రతి రోజు వేలాది ట్రాఫిక్ చలాన్లను జారీ చేస్తుంటారు ట్రాఫిక్ పోలీసులు. ప్రతి నెల మొత్తం ట్రాఫిక్ చలాన్లు కుప్పలు తెప్పలుగా నమోదు అవుతుంటారు. ఈ నేపథ్యంలో చలాన్లను వసూలు చేసేందుకు వాహనదారులకు డిస్కౌంట్లను అందిస్తుంటారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది.పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ చలాన్‌లను పరిష్కరించడానికి ఓ పథకాన్ని ప్రవేశపెట్టడానికి సన్నాహాలు చేస్తోంది. దీని కింద వాహన యజమానులు తమ పాత ట్రాఫిక్ చలాన్‌లను వన్-టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా పరిష్కరించుకోగలుగుతారు. రాష్ట్రంలో రూ. 2,500 కోట్లకు పైగా ఉన్న ట్రాఫిక్ జరిమానాలను తగ్గించడంగా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వీటిలో ముంబైలోనే రూ. 1,000 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయి.ఇది కూడా చదవండి: %+శీశ్రీన ూతీఱఛవ ఎశీఖఎ%: మహిళలకు గుడ్‌న్యూస్.. తులంపై భారీగా తగ్గిన బంగారం ధర.. ఏపీ, తెలంగాణలో ఎంతంటే.. నివేదికల ప్రకారం.. ప్రభుత్వం ఈ ప్రతిపాదనను తీవ్రంగా పరిశీలిస్తోంది. ఇది రాష్ట్రానికి అదనపు ఆదాయాన్ని అందిస్తుంది. అధికారిక గణాంకాల ప్రకారం.. ఇప్పటివరకు ముంబైలో దాదాపు రూ.1,817 కోట్ల విలువైన ఈ-చలాన్లు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో రూ.817 కోట్లు మాత్రమే తిరిగి పొందగలిగారు. ఇంకా రూ.1,000 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉంది. దీని కోసం ప్రభుత్వం కొత్త పద్ధతులను అనుసరించాలని కోరుకుంటోంది. అయితే ఈ పథకం ఎప్పుడు అమలు చేయబడుతుందో ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. రాబోయే నెలల్లో ఆమోదం పొందిన తర్వాత దీనిని అమలు చేయాలని భావిస్తున్నారు.అయ్యో పాపం.. చిన్నారిపై వీధి కుక్కల కృరత్వం..ఈ వీడియో చూస్తేనే..ఇది కూడా చదవండి: : అయ్యో పాపం.. చిన్నారిపై వీధి కుక్కల కృరత్వం.. ఈ వీడియో చూస్తేనే గుండె తరుక్కుపోతుంది!ద్విచక్ర, త్రిచక్ర వాహన యజమానులకు 75% తగ్గింపు:ఈ పథకం కింద చిన్న వాహనాలు, ద్విచక్ర, త్రిచక్ర వాహనాల యజమానులకు పెద్ద ఉపశమనం లభిస్తుంది. వారు చెల్లించాల్సిన చలాన్‌లో 25% మాత్రమే చెల్లించాలి. మిగిలిన 75% జరిమానాను మాఫీ చేయవచ్చు. దీనితో పాటు ఒక వ్యక్తి చలాన్ అందుకున్న 15 రోజుల్లోపు చెల్లిస్తే అతనికి తగ్గింపు పొందవచ్చు. ఇది ప్రజలు సకాలంలో చలాన్ చెల్లించే అలవాటును పొందడానికి సహాయపడుతుంది.భారీ వర్షాలతో ఏపీ, తెలంగాణలో విద్యా సంస్థలకు సెలవులు.. కలెక్టర్లకు కీలక ఆదేశాలు!లగ్జరీ కార్లపై తక్కువ డిస్కౌంట్:ఖరీదైన, విలాసవంతమైన వాహనాల యజమానులకు అలాంటి ఉపశమనం లభించదు. నివేదిక ప్రకారం.. వాహనం మోడల్, దాని ధర ఆధారంగా ప్రభుత్వం వివిధ వర్గాల డిస్కౌంట్లను నిర్ణయించవచ్చు. ఇది న్యాయమైన రికవరీకి దారితీస్తుంది. ఎక్కువ ఆదాయాన్ని పొందుతుంది. గతంలో ప్రభుత్వం లోక్ అదాలత్‌ల ద్వారా బకాయిలను వసూలు చేయడానికి ప్రయత్నించింది. దీనిలో 50% వరకు తగ్గింపు అందిస్తోంది. ఇందులో ప్రజల భాగస్వామ్యం తక్కువగా ఉంది. కొత్త వన్-టైమ్ సెటిల్‌మెంట్ పథకం ఎక్కువ మందిని ఆకర్షిస్తుంది. సాధారణ పౌరులకు కూడా ఉపశమనం కలిగిస్తుంది.

# రైళ్లలో కూడా విమానాల మాదిరిగానే నిబంధనలు..
## ఈ తప్పు చేస్తే భారీ జరిమానా తప్పదు

భారత రైల్వే ప్రయాణికుల కోసం మెరుగైన సేవలు అందిస్తుంటుంది. కానీ ఇప్పుడు ప్రయాణికులకు షాకిచ్చి నియమాలను మార్చబోతోంది. రైల్వే నియమాలు ఇప్పటికే అమలులో ఉన్నాయి. కానీ ఇప్పుడు వాటిని కఠినంగా అమలు చేస్తారు. ప్రతి ప్రయాణికుడి తరగతి ప్రకారం..మీరు రైలులో ప్రయాణించి ఎప్పుడూ బరువైన బ్యాగులతో బయటకు వెళుతుంటే ఇప్పుడే కొంచెం జాగ్రత్తగా ఉండండి. రైల్వేలు ఇప్పుడు ప్రయాణికుల లగేజీపై నిఘా ఉంచడానికి సన్నాహాలు చేస్తున్నాయి. విమానాశ్రయంలో బ్యాగుల బరువును తూకం వేసినట్లే ఇప్పుడు రైళ్లలో కూడా అదే నియమం అమలు కానుంది. అంటే నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ లగేజీని తీసుకెళ్లినందుకు మీరు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.మనీ కంట్రోల్ నివేదిక ప్రకారం.. రైల్వే మంత్రిత్వ శాఖలోని సమాచార, ప్రచార కార్యనిర్వాహక డైరెక్టర్ దిలీప్ కుమార్ ఇక నుండి ప్రయాణికులు తమ లగేజీని రైల్వే స్టేషన్‌లో తూకం వేయవలసి ఉంటుందని స్పష్టం చేశారు. దీని కోసం ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలను ఏర్పాటు చేస్తారు. బ్యాగ్ నిర్దేశించిన బరువు కంటే ఎక్కువగా ఉంటే ప్రత్యక్ష జరిమానా విధిస్తారు. మొదటి దశలో ప్రయాగ్‌రాజ్, మీర్జాపూర్, కాన్పూర్, అలీఘర్ వంటి పెద్ద స్టేషన్లలో ఈ వ్యవస్థను ప్రారంభిస్తున్నారని తెలిపారు. తర్వాత అన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి వస్తుందన్నారు.ఇది కూడా చదవండి: %ఎఱతీఖశ్రీ ఎఱసవశీ%: అయ్యో పాపం.. చిన్నారిపై వీధి కుక్కల కృరత్వం.. ఈ వీడియో చూస్తేనే గుండె తరుక్కుపోతుంది!రైల్వే నియమాలు ఇప్పటికే అమలులో ఉన్నాయి. కానీ ఇప్పుడు వాటిని కఠినంగా అమలు చేస్తారు. ప్రతి ప్రయాణికుడి తరగతి ప్రకారం లగేజీని తీసుకెళ్లే పరిమితి నిర్ణయిస్తారు. ఫస్ట్ ఏసీలో ప్రయాణించే వారు 70 కిలోల లగేజీని తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది. అదనంగా 15 కిలోల అలవెన్స్ ఉంటుంది. అవసరమైతే పార్శిల్ వ్యాన్‌లో 65 కిలోల వరకు లగేజీని బుక్ చేసుకోవచ్చు. సెకండ్ ఏసీకి 50 కిలోల పరిమితిని నిర్ణయించారు. 10 కిలోల అలవెన్స్‌తో పార్శిల్ వ్యాన్‌లో 30 కిలోలు ఎక్కువగా తీసుకెళ్లవచ్చు. థర్డ్ ఏసీ, ఏసీ చైర్ కార్‌లో ప్రయాణించే వారు 40 కిలోల వరకు లగేజీని తీసుకెళ్లడానికి అనుమతి ఉంది. 10 కిలోల అలవెన్స్ కూడా ఉంది. పార్శిల్ వ్యాన్‌లో 30 కిలోలు ఎక్కువగా బుక్ చేసుకోవచ్చు.భారీ వర్షాలతో ఏపీ, తెలంగాణలో విద్యా సంస్థలకు సెలవులు.. కలెక్టర్లకు కీలక ఆదేశాలు!స్లీపర్ క్లాస్‌లో 40 కిలోల వరకు లగేజీ ఉచితం, 10 కిలోల అదనపు డిస్కౌంట్ కూడా ఉంటుంది. పార్శిల్ వ్యాన్‌లో 70 కిలోల వరకు బుకింగ్ చేసుకోవచ్చు. జనరల్/సెకండ్ క్లాస్ ప్రయాణికులు 35 కిలోల వరకు లగేజీని తీసుకెళ్లవచ్చు. దానితో పాటు 10 కిలోల డిస్కౌంట్ కూడా ఉంటుంది. దీనితో పాటు పార్శిల్ వ్యాన్‌లో 60 కిలోల వరకు లగేజీని పంపవచ్చు.బ్యాగ్ సైజు కూడా నిర్ణయిస్తారు:బరువు మాత్రమే కాదు, మీ బ్యాగ్ పరిమాణం కూడా నిర్దేశించిన పరిమితిలో ఉండాలి. సాధారణంగా ట్రంక్, సూట్‌కేస్ లేదా బాక్స్ పరిమాణం 100 సెం.మీ %ఞ% 60 సెం.మీ %ఞ% 25 సెం.మీ మించకూడదు. %ూజ% థర్డ్ క్లాస్, చైర్ కార్ కోసం ఈ పరిమితి ఇంకా తక్కువగా ఉంటుంది. అంటే 55 సెం.మీ %ఞ% 45 సెం.మీ %ఞ% 22.5 సెం.మీ. మీ బ్యాగ్ దీని కంటే పెద్దదిగా ఉంటే దానిని బ్రేక్ వ్యాన్ ద్వారా పంపవలసి ఉంటుంది. దీనికి కనీసం రూ. 30 ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది.ఇది కూడా చదవండి: %ూవీ వీశీఎఱ%: సామాన్యులకు మోదీ దీపావళి కానుక%%% అదేంటో తెలుసా..?5 నుండి 12 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలకు కూడా లగేజీ పరిమితి ఉంటుంది. అంటే వారు పెద్దల మాదిరిగా ఎక్కువ బరువును మోయలేరు. అలాగే 50 కిలోల కంటే ఎక్కువ బరువున్న ఎవరినీ అనుమతించరు. ఒక ప్రయాణికుడు పెద్ద బ్యాగుతో ఎక్కి దారిని అడ్డుకుంటే లేదా ఇబ్బంది కలిగిస్తే అతనికి జరిమానా విధిస్తారు.అదనపు లగేజీకి ఎంత ఛార్జ్ అవుతుంది?నిర్దేశించిన పరిమితికి మించి లగేజీని తీసుకెళ్లినట్లయితే మీరు దానికి చెల్లించాల్సి ఉంటుంది. ఉచిత భత్యం ముగిసిన వెంటనే అదనపు లగేజీకి సాధారణ బుకింగ్ రేటు కంటే 1.5 రెట్లు వసూలు చేస్తారు. మీరు కనీసం రూ. 30 చెల్లించాలి. ముఖ్యంగా పండుగలు లేదా సెలవు దినాలలో రైళ్లు ప్రయాణికులతో నిండి ఉన్నప్పుడు ప్రయాణీకుల సౌలభ్యం, భద్రత కోసం ఈ నియమాలు అవసరమని రైల్వే అధికారులు చెబుతున్నారు.భారీ లగేజీకి ప్రత్యేక బుకింగ్ అవసరం: మీరు రైలులో స్కూటర్, సైకిల్ లేదా ఏదైనా భారీ సామానును తీసుకెళ్తుంటే దానిని ఉచితంగా తీసుకెళ్లలేరు. దీని కోసం ముందుగానే ప్రత్యేక బుకింగ్ చేసుకోవాలి. లగేజీ ఎక్కువగా ఉంటే రైల్వే పార్శిల్ కార్యాలయానికి వెళ్లి ముందుగానే బుక్ చేసుకోవడం మంచిది. చివరి క్షణంలో సమస్య ఉండవచ్చు.

# ఓయూ ప్రశ్నిస్తున్నది..!




2023, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. ఈ విజయానికి ప్రధాన కారణమెవరు? కాంగ్రెస్ నాయకుల కష్టమా?లేక మత, కుల సమీకరణాలా? కానే, కాదు.. నిరుద్యోగ యువతే కాంగ్రెస్ గెలుపునకు కారణం. కానీ, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వారిని విస్మరించింది. ఈ విస్మరణే రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌ను కష్టాల్లోకి నెడుతుంది. తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థుల పోరాటమే రాష్ట్రం ఏర్పాటుకు మూలమని అందరికీ తెలుసు. అదే స్ఫూర్తి ఆ ఎన్నికల్లో కూడా కనిపించింది. ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయాల వంటి శక్తివంతమైన విద్యార్థి కేంద్రాలు కాంగ్రెస్‌కు మద్దతుగా మారాయి. అదే సమయంలో కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ విడుదల చేసి వారికి బలమైన నమ్మకం కల్పించింది. అందులోని హామీలను చూసి విద్యార్థులు, నిరుద్యోగులు సంతోషపడ్డారు. ఫలితంగా పెద్దఎత్తున కాంగ్రెస్ వైపు మద్దతు మళ్లింది. కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ విడుదల దిశగా ఒక్క అడుగూ వేయలేదు. మెగా డీఎస్సీ ఎప్పుడనే విషయంపై క్లారిటీ లేదు. గ్రూప్-1, గ్రూప్-2 ప్రక్రియ నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం జరుగుతున్నది? విద్యార్థులు హాస్టళ్లలో నేలపై నిద్రిస్తూ, పాడైన భోజనం తింటుంటే, నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు నిరీక్షిస్తూ ఉంటే.. కాంగ్రెస్ నాయకులు మాత్రం ప్రభుత్వ బంగ్లాలు, అధికారం ఇచ్చే విలాసాలు, కొత్త వాహనాలు, స్పెషల్ భద్రత వంటి భోగ భాగ్యాలు అనుభవిస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ అనగానే మొదట గుర్తొచ్చేది తెలంగాణ ఆత్మగౌరవం. విద్యార్థుల కళ్లలోంచి జారిన ప్రతి కన్నీటి బిందువు తెలంగాణ ఉద్యమాన్ని రగిలించింది. ఉద్యమానికి పునాది వేసింది ఓయూ విద్యార్థి గళమే. ఈ రోజు కూడా అదే గళం మళ్లీ గర్జిస్తున్నది. కానీ, ఈసారి స్వరాష్ట్రంలో మన వాళ్లే మోసం చేస్తున్నారని. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్ పేరిట ఆకాశాన్నంటిన హామీలు ఇచ్చింది. కానీ, వాటిలో ఏ ఒక్కటీ అమలు కాలేదు.

### విద్యార్థులు ఎక్కుపెడుతున్న ప్రశ్నలు :

1. విద్యాశాఖ మంత్రి ఎక్కడ?
2. జాబ్ క్యాలెండర్ ఎక్కడ?
3. ఏటా 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ?
4. మెగా డీఎస్సీ ఎప్పుడు?
5. గ్రూప్-1, గ్రూప్-2 కొలువుల భర్తీ ఎప్పుడు?
6. రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఎక్కడ?
7. నిరుద్యోగ భృతి ఎక్కడ?
8. విద్యార్థినులకు స్కూటీలు ఏవీ?
9. పెండింగ్ ఫీరీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ ఎక్కడ?
10. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు ఏవీ?
11. పదవ తరగతి పూర్తిచేసినవారికి రూ.10 వేలు, ఇంటర్‌కి రూ.20 వేలు, డిగ్రీకి రూ.50 వేలు, పీజీకి రూ.లక్ష, పీహెచ్‌డీకి రూ.5 లక్షలు ఎక్కడ?
12. ఫ్రీ వైఫై ఎక్కడ?
13. యూనివర్సిటీల్లో అధ్యాపక నియామకాలు ఎప్పుడు?
14. నాన్-టీచింగ్ పోస్టుల భర్తీ ఎప్పుడు?
15. సివిల్స్ కోచింగ్ ఎక్కడ?
16. మెస్ బకాయిల మాఫీ ఎప్పుడు?
17. ఓవర్సీస్ స్కాలర్‌షిప్ ఎక్కడ?
18. ఉద్యమకారుల కుటుంబాలకు 400 గజాల భూమి ఏదీ?
19. వారికి ఉద్యోగం, రూ.25 వేల పెన్షన్ ఎక్కడ?
20. విద్యాశాఖ మీద రివ్యూ ఎన్నడు?

తెలంగాణలో 30 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. ప్రతి ఇంట్లో ఒక నిరుద్యోగి. ఒక్కొక్కరిది ఒక్కో బాధ. ఉద్యోగ కల కోసం రాత్రింబవళ్లు చదివే యువత, నేడు ప్రభుత్వం చేతుల్లో మోసపోయిన వర్గంగా మారిపోయింది. ఉద్యమ కాలంలో యువత ప్రాణాలు త్యాగం చేసింది. ఆ త్యాగాల జ్ఞాపకాలు ఉన్న హాస్టల్ బ్లాకులను కొత్తగా కట్టినట్టుగా రంగులు వేసి ఓపెన్ చేయడం మాకు గర్వం కాదు. అలాగే గత ప్రభుత్వ హయాంలో కట్టిన వసతి గృహాలను ఈ రోజు కొత్తగా ప్రారంభించడం మూర?త్వం, అవమానకరం. విద్యార్థి అనగానే అడ్డా మీద కూలీ అని చెప్పిన వ్యక్తి ఈ రోజు విద్యాశాఖ మంత్రి అవ్వడం, విద్యార్థి మనసుకు గాయం. కాంగ్రెస్ కేవలం నిరుద్యోగులను కాదు, అన్ని వర్గాలను మోసం చేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విద్యార్థుల జేబులు ఖాళీ చేశాయి. ఉద్యమకారుల కుటుంబాలకు హామీ ఇచ్చిన 400 గజాల స్థలం, రూ.25,000 పెన్షన్ ఇంకా కలగానే ఉంది. విశ్వవిద్యాలయాల్లో అధ్యాపక నియామకాలు, నాన్-టీచింగ్ పోస్టుల భర్తీ ఇప్పటికీ చేపట్టలేదు. సివిల్స్ కోచింగ్, ఓవర్సీస్ స్కాలర్‌షిప్ మాటలకే పరిమితమైంది. ఓయూ నుంచి తెలంగాణ పుట్టింది. ఈ రోజు కూడా ఓయూ విద్యార్థుల గళమే, మోసపోయిన ప్రజల గుండెల్లో మార్మోగుతున్నది. 'మా భవిష్యత్తు ఎక్కడ? మా కలలు ఎక్కడ?' అని ఓయూ ప్రశ్నిస్తున్నది. ఈ ప్రశ్న కేవలం ఓయూ విద్యార్థులది కాదు, ఇది యావత్ తెలంగాణ యువత ప్రశ్న. సీఎం రేవంత్ రెడ్డికి నేరుగా వేస్తున్న ప్రశ్న. మీరు ఇచ్చిన హామీలు ఎక్కడ? విద్యార్థుల కలలు ఎక్కడ? 30 లక్షల నిరుద్యోగుల భవిష్యత్తు ఎక్కడ? ఓయూ గళాన్ని మీరు వినకపోతే మరో ఉద్యమం ఉవ్వెత్తున్న ఎగిసిపడటం ఖాయం. ఒక సామాన్య విద్యార్థిగా, ఒక నిరుద్యోగి హృదయంతో, ఒక ఉద్యమకారుడి తపనతో ఓయూ అడుగుతున్నది. జవాబు ఎక్కడ? ఇది ప్రశ్న కాదు, గర్జన. ఇది మౌనం కాదు, మేల్కొలుపు. ఇది ఒక కొత్త ఉద్యమానికి నాంది. తెలంగాణ ప్రజలు తమ భవిష్యత్తు కోసం, తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోజు హామీలను ఎగ్గొట్టి, ఆశలను తుంచేసింది. అన్ని వర్గాలను మోసం చేసిన ప్రభుత్వంగా పేరుగాంచింది. ఈ నేపథ్యంలో ఓయూ గోడలపై విద్యార్థి గుండెల్లో మార్మోగుతున్న ప్రశ్నలు కేవలం నినాదాలు కావు. ఇవి 30 లక్షల నిరుద్యోగుల గుండెల్లో రగిలే మంటలు. ఇది విద్యార్థుల కన్నీళ్లలోంచి పుట్టిన సత్య గళం. కేసీఆర్ సర్కారు ఇచ్చిన ఉద్యోగాలను తామే ఇచ్చామని చెప్పడం కాదు. ఉద్యమకారుల విశ్వవిద్యాలయాన్ని రంగులు వేసి మోసం చేయడం కాదు. ఈ రోజు కూడా విద్యార్థుల నోటి నుంచి ఒకే మాట వినిపిస్తున్నది. 'మా పోరాటం వృథా కాలేదు, కానీ, ఈ మోసపు పాలనకు ముగింపు పలకాల్సిందే!' ఒకసారి ఓయూ ఉద్యమాన్ని రగిలిస్తే అది విశ్వవిద్యాలయంలోనే కాదు, యావత్ తెలంగాణ గుండెల్లో జ్వాలలు రగిలిస్తుంది. ఈ రోజు కూడా అదే జరుగుతున్నది. తెలంగాణ యువత గర్జిస్తున్నది. మోసపు హామీలకు ఇక మేం బలి కావాలని అనుకోవడం లేదు! ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతే ఉస్మానియా యూనివర్సిటీలో అడుగుపెట్టాలి. అప్పుడే ఈ విద్యార్థి లోకం క్షమిస్తది. లేదు, పోలీస్ బలగాన్ని వెంటపెట్టుకొని వస్తామంటే మాత్రం చరిత్ర క్షమించలేని మూరు?లుగా మిగిలిపోతారు.

# తిరుమలలో ఈ సౌకర్యాలు కల్పించండి!



తిరుమలకు ప్రతి హిందువు అత్యంత భక్తిశ్రద్ధలతో వెళుతుంటారు. అయితే అలిపిరిలో భద్రతా కారణాలతో ప్రతి భక్తుడిని, వారి వెంట ఉన్న సామాగ్రిని అక్కడి అధికారులు నిశితంగా పరిశీలిస్తారు. ఇది అత్యంత అవసరం. కానీ వయోధికులు, స్త్రీలు, పిల్లలు తమ తమ సంచులను ఇతర సామాగ్రిని వాహనాల నుండి దించి పరిశీలన తర్వాత మరల వాహనంలో పెట్టుటకు అత్యంత ప్రయాసలకు లోను అవు తున్నారు. కాబట్టి అక్కడి అధికారులు సంచులు దించకుండానే ఆధునిక రక్షణ పరికరాలు వినియోగించి తనిఖీలు చేయాలి. అలాగే తిరుమలలో కేంద్ర రిసెప్షన్ కార్యాలయంలో గదులు పొందిన తర్వాత వాటి వద్దకు పోవడానికి అత్యంత వ్యయం వెచ్చించాల్సి వస్తుంది. మాతృశ్రీ తరిగొండ వెంగ మాంబ అన్న ప్రసాద కేంద్రం చేరుకొనడానికి, గోవిందుని దర్శనానికి వెళ్లే సమయంలో కంపార్ట్మెంట్లలో గంటల తరబడి నిరీక్షణ చేయాల్సి వస్తుంది. కానీ కంపార్ట్మెంట్లలో కుర్చీలు లేక వయోధికులు, స్త్రీలు, నేల మీద కూర్చోవడానికి ఇబ్బంది పడవలసి వస్తున్నది. అలాగే ఇక్కడ అల్పాహారం, పాలు నిర్దిష్టంగా కాకుండా నిరంతరంగా సరఫరా చేయాలి. ఈ కంపార్ట్మెంట్ ప్రాంతాల్లో ఉన్న మరుగుదొడ్ల నిర్వహణ ఇంకా పరిశుభ్రంగా అత్యంత ఆధునికంగా తీర్చిదిద్దవలసిన అవస రం ఉంది. ఇక ప్రధాన హుండీలో కానుకలు సమర్పించడం భక్తులకు అతిగా కష్టం అవుతోంది. ఈ ప్రాంతంలో ఊపిరి కూడా సల్పడం కష్టంగా ఉందంటే అతిశయోక్తి కాదేమో! అందుకే భక్తులు దేవాలయం లోపల ఇతర హుండీలో కానుకలు సమర్పించడానికి తెలుగుతో పాటు ఇతర భాషలలో బోర్డులతో పాటు మైకులలో విస్తృత స్థాయిలో ప్రకటనలు చేయాలి. క్రమశిక్షణతో క్రమ పద్ధతిలో హుండీలో కానుకలు సమర్పించడానికి సమర్థవంతంగా నిర్వహించాలి. ఇక్కడకి గుంపులు గుంపులుగా వెళ్లనీయకుండా తగిన ఏర్పాట్లు చేయాలి. విశ్వ వ్యాప్తంగా ఎన్నెన్నో సేవా కార్యక్రమాలను కళ్యాణ మండపాలు ఇతర భవనాలకు నిధులు సమకూర్చున్న తిరుమలేశునికి తన దర్శనానికి వచ్చే భక్తులకు సంతృప్తికరమైన సకల సౌకర్యాలు కల్పించాలి.

# సిబిల్' స్కోర్ తక్కువ ఉంటే ఉద్యోగం ఇవ్వరట- క్లారిటీ ఇచ్చిన కేంద్రం

**ఉద్యోగాల భర్తీలో షాకింగ్ నిబంధన- 650 కంటే తక్కువ సిబిల్ స్కోర్ ఉంటే నో జాబ్- క్లారిటీ ఇచ్చిన ప్రభుత్వం**




స్కోర్ తక్కువగా ఉంటే లోన్‌లు, క్రెడిట్ కార్డులు రావు అనేది పాత విషయమే. కొత్త రూల్? ప్రకారం దీనివల్ల జాబ్స్ కూడా రావట !! వినడానికి షాకింగ్‌గా ఉన్నా ఇది నిజమే. తాజాగా పార్లమెంటు వేదికగా ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ ధ్రువీకరించింది. అంటే 'సిబిల్' ద్వారా జారీ అయ్యే క్రెడిట్ స్కోరు తక్కువగా ఉన్నవాళ్లకు ఉద్యోగాలు వచ్చే అవకాశాలు తగ్గిపోతాయి. ఏయే రంగాల్లో ఉద్యోగాల భర్తీకి 'సిబిల్ స్కోర్' నిబంధన వర్తిస్తుంది? ఉద్యోగం రావాలంటే కనీసం ఎంత సిబిల్ స్కోర్ ఉండాలి? ఒకవేళ సిబిల్ రికార్డు అప్‌డేటెడ్‌గా లేకుంటే అభ్యర్థులు ఏం చేయాలి? ఇంతకీ ఈ నిబంధన ఎందుకు? తెలుసుకుందాం.

### 'క్రెడిట్ స్కోర్', 'సిబిల్ స్కోర్' ఏమిటివి?

మన ఆర్థిక క్రమశిక్షణకు ఒక శాస్త్రీయ కొలమానమే 'క్రెడిట్ స్కోర్'. మనం ఎన్ని అప్పులు చేస్తున్నాం? అప్పులను సరిగ్గా, సకాలంలో తీరుస్తున్నామా లేదా? క్రెడిట్ కార్డులను ఎలా వినియోగిస్తున్నాం? అనే అంశాల ఆధారంగా మన క్రెడిట్ హిస్టరీ రూపొందుతుంది. ఈ సమాచారాన్ని ఎప్పటికప్పుడు క్రెడిట్ బ్యూరోలు నమోదు చేస్తుంటాయి. మన దేశంలోని ప్రఖ్యాత క్రెడిట్ బ్యూరోలు 'ట్రాన్స్ యూనియన్ సిబిల్ ' ఎక్స్‌పీరియన్(, ఈక్విఫ్యాక్స్ , క్రిఫ్ హై మార్క్ . వీటిలో 'సిబిల్' చాలా ఫేమస్. రుణాలు, క్రెడిట్ కార్డుల మంజూరుకు బ్యాంకులు, ఆర్థిక సంస్థలు సిబిల్ స్కోరునే ఎక్కువగా పరిగణనలోకి తీసుకుంటాయి. అందుకే ఇటీవలే పార్లమెంటు ప్రశ్నోత్తరాల్లోనూ 'క్రెడిట్ స్కోర్' అని కాకుండా 'సిబిల్ స్కోర్' అని ప్రస్తావించారు. క్రెడిట్ స్కోరు అనేది 300 నుంచి 900 వరకు ఉండే 3 అంకెల సంఖ్య. మన క్రెడిట్ హిస్టరీ బాగుంటే ఎక్కువ క్రెడిట్ స్కోరు వస్తుంది. ఒకవేళ బాగా లేకుంటే తక్కువ క్రెడిట్ స్కోరు వస్తుంది. కాగా, సిబిల్, ఈక్విఫ్యాక్స్ అనేవి అమెరికా కంపెనీలు. ఎక్స్‌పీరియన్ అనేది ఐర్లాండ్ కంపెనీ. క్రిఫ్ హై మార్క్ కంపెనీ భారత్‌లోనే స్థాపితం కాగా, దానిలోని మెజారిటీ వాటాను ఇటలీ కంపెనీ క్రిఫ్ కొనుగోలు చేసింది.

### కనీసం 650 సిబిల్ స్కోర్ ఉంటేనే బ్యాంకు ఉద్యోగమా?

తాజాగా పార్లమెంటు సమావేశాలు వేదికగా సీపీఎం రాజ్యసభ ఎంపీ జాన్ బ్రిటాస్ కేంద్ర ఆర్థిక శాఖను కీలకమైన ప్రశ్నను అడిగారు. "బ్యాంకు ఉద్యోగాలకు అప్లై చేసే అభ్యర్థులకు 650 లేదా అంతకంటే ఎక్కువ సిబిల్ స్కోరును తప్పనిసరి చేశారా?" అని ఆయన ప్రశ్నించారు. "సిబిల్ స్కోరు తక్కువగా ఉన్న పేద, మధ్యతరగతి అభ్యర్థుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకుంటుందా? విద్యా రుణాలను తిరిగి చెల్లించేందుకు అవస్థలు పడుతున్న విద్యార్థుల ఆవేదనను పరిగణనలోకి తీసుకుంటారా?" అని ఎంపీ జాన్ బ్రిటాస్ అడిగారు.

### అప్లై చేసే టైంలో 'సిబిల్' అక్కర్లేదు : కేంద్రం

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబీపీఎస్ - ) 2023-2024 కు సంబంధించిన జాతీయ బ్యాంకుల ఉద్యోగ నియామక ప్రక్రియలో అభ్యర్థులకు కనీసం 650 సిబిల్ స్కోర్ ఉండాలనే రూల్‌ను పెట్టిందని కేంద్రం తెలిపింది. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి రాజ్యసభకు చెప్పారు. అయితే, ఈ నిబంధనను 2024-25 కు సంబంధించిన జాతీయ బ్యాంకుల ఉద్యోగ నియామక ప్రక్రియ నుంచి తొలగించామని ఆయన వెల్లడించారు. ఇప్పుడు బ్యాంకు ఉద్యోగాలకు అప్లై చేసే సమయంలో అభ్యర్థులు సిబిల్ స్కోరును పొందుపర్చాల్సిన అవసరం లేదని పంకజ్ చౌదరి స్పష్టం చేశారు. కానీ వారు బ్యాంకులో ఉద్యోగంలో చేరే సమయంలో క్రెడిట్ స్కోరును చూపించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ ఎవరైనా అభ్యర్థికి చెందిన సిబిల్ రికార్డు అప్‌డేటెడ్‌గా లేకుంటే, అతడు బ్యాంకు/ఆర్థిక సంస్థ నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్‌ఓసీ - )ను పొందాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

### బ్యాంకింగ్ జాబ్స్‌కు 'సిబిల్ స్కోర్' ఎందుకు?

సిబిల్ స్కోరు 650 కంటే తక్కువగా ఉన్న అభ్యర్థుల ఆఫర్ లెటర్‌ను సంబంధిత బ్యాంకు రద్దు చేసే అవకాశాలు కూడా ఉంటాయని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి అన్నారు. ఈ అంశంపై తుది నిర్ణయం ఉద్యోగ నియామకాలు చేసుకునే బ్యాంకు చేతుల్లోనే ఉంటుందని ఆయన చెప్పారు. జాతీయ బ్యాంకుల నిర్వహణ కోసం కంపెనీ బోర్డులు ఉంటాయని, ఆర్థికపరమైన క్రమశిక్షణ కలిగిన వారినే ఉద్యోగాల్లోకి తీసుకునేందుకు వారు ఈ నియమాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రజాధనంతో ముడిపడిన ఆర్థిక లావాదేవీలను నిర్వహించే బ్యాంకింగ్ ఉద్యోగాల్లో ఉండేవారికి చక్కటి క్రెడిట్ హిస్టరీ ఉండాలని బ్యాంకులు కోరుకుంటున్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. మొత్తం మీద క్రెడిట్ స్కోర్ అనేది లోన్‌లు, క్రెడిట్ కార్డుల మంజూరుతో పాటు జాబ్ ఆఫర్ ఇవ్వడానికి కూడా కొలమానంగా మారింది. అందుకే మనం చక్కటి క్రెడిట్ హిస్టరీ కోసం కనీస జాగ్రత్తలు తీసుకోవాలి. రుణాలు, క్రెడిట్ కార్డుల చెల్లింపులు సకాలంలో చేయాలి. అతిగా అప్పులు చేయకూడదు.

# పండుగ సీజన్‌లో 'అమెజాన్' కొలువుల జాతర- 1.50 లక్షల జాబ్స్ భర్తీ- 400కుపైగా నగరాల్లో రిక్రూట్‌మెంట్!

**1.50 లక్షల జాబ్స్‌ను భర్తీ చేయనున్న అమెజాన్- వరంగల్, గుంటూరు, రాజమండ్రి లాంటి నగరాల్లోనూ అవకాశాలు**




2025 : మీరు ఉద్యోగ అవకాశం కోసం ఎదురు చూస్తున్నారా ? ఈ పండుగ సీజన్‌లో ఏకంగా 1.50 లక్షల మందికిపైగా ఉద్యోగులను భర్తీ చేసేందుకు ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ రెడీ అవుతోంది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం లాంటి పెద్ద నగరాలతో పాటు వరంగల్, గుంటూరు, రాజమండ్రి లాంటి చిన్న నగరాల్లోనూ జాబ్ రిక్రూట్‌మెంట్లు చేయబోతోంది. ఇంటికి సమీపంలోనే ఉద్యోగం చేయాలని కోరుకునే వారికి ఇది గొప్ప ఛాన్స్. దేశంలోని 400కుపైగా నగరాల్లో జరగబోతున్న అమెజాన్ ఉద్యోగ నియామక డ్రైవ్‌తో ముడిపడిన 5 కీలక విషయాలను మనం ఈ కథనంలో తెలుసుకుందాం.

### పండుగల సీజన్‌లో ఆర్డర్ల వెల్లువ

పండుగల సీజన్ వస్తోంది. ఆగస్టు 26న వినాయక చవితి, సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2 వరకు నవరాత్రులు, అక్టోబరు 2న దసరా, అక్టోబరు 21న దీపావళి పండుగలు ఉన్నాయి. ఏటా ఈ ఫెస్టివల్ సీజన్‌లో అమెజాన్‌కు ఆర్డర్లు వెల్లువెత్తుతుంటాయి. వాటిని కస్టమర్లకు సకాలంలో డెలివరీ చేయడానికి అమెజాన్‌కు అదనపు మానవ వనరులు అవసరం. అందుకోసమే ఏటా పండుగల సీజన్‌లో ఉద్యోగాలను భర్తీ చేస్తుంటుంది. ఈ ఉద్యోగాల్లో భర్తీ అయ్యేవారు అమెజాన్‌కు చెందిన ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు, సార్టేషన్ హబ్‌లు, డెలివరీ స్టేషన్లలో వివిధ విధులను నిర్వర్తిస్తారు.

### 1. ఏయే నగరాలు ? ఎన్ని ఉద్యోగాలు ?

అమెజాన్ ఏటా పండుగల సీజన్‌లో ఉద్యోగాలను భర్తీ చేస్తుంటుంది. అయితే మునుపటి కంటే అత్యధికంగా ఈదఫా 1.50 లక్షల మందికిపైగా యువతకు ఉద్యోగాలను ఇవ్వబోతోంది. ఇప్పటివరకు అమెజాన్ నిర్వహించిన అతిపెద్ద సీజనల్ ఉద్యోగ నియామక డ్రైవ్ ఇదేనని అంటున్నారు. ఈసారి దేశంలోని చిన్న నగరాలు, పట్టణాలను కూడా ఈ డ్రైవ్‌లో భాగం చేశారు. దీనివల్ల దాదాపు 400కుపైగా నగరాల్లోని యువతకు ఉద్యోగ అవకాశాలు లభించబోతున్నాయి. వారంతా తమతమ ఇళ్లకు సమీపంలోనే ఉంటూ, అమెజాన్‌లో ఉద్యోగాలు చేసుకోవచ్చు.

### 2. ఏయే జాబ్స్ భర్తీ చేస్తారు ?

అమెజాన్‌కు చెందిన ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు, సార్టేషన్ హబ్‌లు, డెలివరీ స్టేషన్లలో ఉండే ఖాళీలను అమెజాన్ భర్తీ చేయబోతోంది. ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్ల ద్వారా ఆర్డర్ల స్వీకరణ, నిల్వ, ప్యాకింగ్, పంపిణీ వంటి పనులన్నీ జరుగుతాయి. అమెజాన్ ఆర్డర్ల ప్యాకేజ్‌లు నేరుగా సార్టేషన్ హబ్‌లకు చేరుకుంటాయి. వాటిని అక్కడ వివిధ ఏరియాల వారీగా వేరు చేస్తారు. అనంతరం వాటిని కస్టమర్ అడ్రస్‌కు డెలివరీ చేస్తారు. ఇక డెలివరీ స్టేషన్లలో అమెజాన్ ఆర్డర్ల ప్యాకేజ్‌లను పంపిణీ కోసం సరిగ్గా, సవ్యంగా సిద్ధం చేస్తారు. అమెజాన్‌లో అసోసియేట్‌లుగా ఉద్యోగాలు పొందేవారు కస్టమర్ల ఆర్డర్లను స్వీకరించడం, ప్యాకింగ్, సార్టింగ్, లాస్ట్ మైల్ డెలివరీ వంటి పనులు చేయాల్సి ఉంటుంది.

### 3. ఉద్యోగులకు ప్రయోజనాలు, సౌకర్యాలు

అమెజాన్ ఇచ్చేవి సీజనల్ ఉద్యోగాలే అయినప్పటికీ, కొందరు పండుగ సీజన్ తర్వాత కూడా కంటిన్యూ అవుతుంటారు. ఇంకొందరు ఏటా పండుగల సీజన్‌లలో అమెజాన్ కోసం సేవలు అందిస్తుంటారు. లాజిస్టిక్స్, ఈ -కామర్స్‌లో అనుభవం పొందాలని భావించే యువతకు ఈ ఉద్యోగాలు మంచి అవకాశం. అమెజాన్‌లో ఉద్యోగాలు పొందే వారికి నెలవారీ వేతనంతో పాటు మరిన్ని సౌకర్యాలు, ప్రయోజనాలు లభిస్తాయి. ఆఫీసుల్లో స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన వాష్‌రూమ్‌లతో పాటు గోదాంలలో విశ్రాంతి గదులు ఉంటాయి. పెద్ద అమెజాన్ కేంద్రాలలో ఏసీ టిఫిన్ సెంటర్లు కూడా ఉంటాయి. ఉద్యోగులకు వైద్యసాయం అందించేందుకు శిక్షణ పొందిన నర్సులతో ప్రథమ చికిత్స కేంద్రాలను నిర్వహిస్తారు. మెరుగైన వైద్యం అవసరమైతే ఉద్యోగులను ఇతర ఆస్పత్రులకు సిఫార్సు చేస్తారు. తీవ్రమైన ఎండలు, వర్షాలు ఉన్నప్పుడు, అందుకు అనుగుణంగా ఉద్యోగాల డ్యూటీ టైంలను సర్దుబాటు చేస్తారు.


### 4. ఆర్థిక సౌలభ్యం, సామాజిక భద్రత

అమెజాన్ ఉద్యోగులు ముందస్తు చెల్లింపు కార్యక్రమం'తో ప్రయోజనాన్ని పొందొచ్చు. ఇందులో భాగంగా వారు శాలరీ పడే తేదీ కంటే ముందే వేతనంలో 80 శాతం భాగాన్ని తీసుకోవచ్చు. ఈ ఫీచర్ వారికి అత్యవసరాల్లో చేదోడుగా నిలుస్తుంది. అమెజాన్ అసోసియేట్‌లకు ప్రతినెలా రెండు వీక్లీ ఆఫ్‌లు, వార్షిక సెలవులు, అనారోగ్య సెలవులు లభిస్తాయి. ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్), గ్రాట్యుటీ, ఈఎస్ఐసీ బీమా కవరేజ్ వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు సైతం ఉద్యోగులు పొందొచ్చు. మొత్తం మీద ఈ ఉద్యోగం వల్ల ఆర్థిక స్థిరత్వం, సామాజిక భద్రత లభిస్తాయి.

### 5. నియామకాలలో సమున్నత ఆశయం

అమెజాన్ ఈ సంవత్సరంలో ఇప్పటివరకు వేలాది మంది భారతీయ మహిళలకు అసోసియేట్‌లుగా ఉద్యోగాలు ఇచ్చింది. అమెజాన్ ఉద్యోగుల్లో దాదాపు 2,000 మందికిపైగా దివ్యాంగులు సైతం ఉన్నారు. అన్ని వర్గాలకు ఉద్యోగాల భర్తీలో అమెజాన్ ప్రాధాన్యత ఇస్తోంది. ప్రతి ఒక్కరికీ సురక్షితమైన, గౌరవప్రదమైన పని వాతావరణాన్ని కల్పిస్తోంది.

# తాగునీరు స్థలంలో పరిశుభ్రత అవసరం!



మానవాళి జీవితంలో తాగునీటికి అత్యంత ప్రాధాన్యం కలిగి ఉంటుంది. మానవ శరీరంలో, శరీర పరిమాణాన్ని బట్టి, సుమారు 55 శాతం నుంచి 78 శాతం వరకు నీరు ఉంటుంది. మానవ శరీరం సక్రమంగా పనిచేయడానికి రోజుకు సుమారు 1 లీటర్ నుంచి 7 లీటర్ల వరకు నీరు అవసరం అవుతుంది. అవి సరిగ్గా అందకపోతే డీహైడ్రేషన్ సమస్య ఏర్పడుతుంది. మొత్తం నీటి అవసరాల్లో తాగునీటి అవసరం 1% కన్నా తక్కువే అయినప్పటికీ, అన్ని వినియోగాల్లో దీనికే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి.

### స్వచ్ఛభారత్ సరిపోవడం లేదు..

ఇంతటి ప్రాముఖ్యమైన నీటి నాణ్యత పర్యవేక్షణకు అధిక ప్రాధాన్యం ఉంది. అలాగే జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, పంచాయతీ స్థాయిలలో సంస్థాగత వ్యవస్థలు ఏర్పాటు చేశారు. భారత ప్రభుత్వం 2006 ఫిబ్రవరిలో జాతీయ గ్రామీణ తాగునీటి నాణ్యత పర్యవేక్షణ, పర్యవేక్షణ కార్యక్రమం ప్రారంభించింది. దీని ద్వారా గ్రామ పంచాయ తీలు, గ్రామ నీటి, పారిశుద్ధ్య కమిటీల ద్వారా గ్రామ స్థాయిలో తాగునీటి మూలాల పర్యవేక్షణ, సమాజపు భాగస్వామ్యాన్ని సంస్థాగతం చేయడం వంటివి చేస్తోంది. అయితే ప్రధాన సమస్య ఏమిటంటే, నీటి సరఫరా బాధ్యతలు అనేక మంత్రిత్వ శాఖలు, సంస్థల మధ్య విభజించబడి ఉండటం. నీటి సరఫరా రంగంలో పలు సంస్థలు పాలు పంచుకుంటున్నందున, ఏ కార్యక్రమం విజయవంతం కావాలన్నా విభాగాల మధ్య సమన్వయం కీలకం. స్వచ్ఛ భారత్ వంటి పట్టణాభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించినప్పటికీ, మొత్తం వ్యయం వారి ప్రయత్నాలను ఇంకా అడ్డుకుంటోంది. అందువల్ల సంస్థలు, కార్పొరేట్లు ఇతర సంస్థల సహకారం ఒక స్వాగతించదగిన మార్పు.

### నీరు తాగకపోతే శరీరం మటాష్

సురక్షిత తాగునీటి సరఫరా లోపం అనేది అనేక పర్యావరణ సమస్యలకు మూల కారణం. జీవనానికి, వ్యక్తిగత పరిశుభ్రతను కాపాడటానికి ఒక నిర్దిష్ట పరిమాణంతో నీరు అవసరం. అది లభించకపోతే నీరసం (డీహైడ్రేషన్), చర్మవ్యాధులు వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి. అంతేకాకుండా తగినంత నీటి వినియోగం లేకపోతే పారిశుద్ధ్య వ్యవస్థలో అవరోధాలు కలుగుతాయి. ఉపరితలంపై మలిన వ్యర్థాలు వ్యాపిస్తాయి. దీని ఫలితంగా నేల, నీరు, గాలి వంటి వనరులు కలుషితమవుతాయి. తాగునీటి సరఫరాలో సమస్యలు ఏర్పడితే పర్యావరణ సమస్యల మీద కూడా గణనీయమైన ప్రభావం చూపిస్తుంది. కాలుష్యమైన నీరు ఉపయోగించడం వల్ల 'నీటితో వ్యాపించే వ్యాధులు' అయిన చెమట, ఫంగస్ ఇన్ఫెక్షన్లు, ట్రాకోమా ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి.

### పారిశుద్ధ్యం జీవితాలను మార్చుతుంది!

ప్రపంచంలో సుమారు ఒక బిలియన్ మంది ఇప్పటికీ బహిరంగ ప్రదేశాల్లో విసర్జన చేస్తున్నారు. వారికి కనీస మరుగుదొడ్లు లేదా చేతులు శుభ్రం చేసుకునే సదుపాయాలు కూడా లేవు. మెరుగైన పారిశుద్ధ్యం, శుభ్రత, సురక్షితమైన నీరు లక్షలాది ప్రాణాలను రక్షించడమే కాకుండా, ఆర్థిక వృద్ధిని వేగవంతం చేస్తాయి. ప్రజల గౌరవాన్ని పెంచుతాయి, అందరికీ మెరుగైన భవిష్యత్తును సృష్టిస్తా యి. ఇప్పటివరకు, సబ్బుతో చేతులు కడుక్కోవడం వలన ప్రతి సంవత్సరం 3 లక్షల ప్రాణాలను కాపాడినప్పటికీ, అంతర్జాతీయ అభివృద్ధి కార్యక్రమాలలో శుభ్రతకు పెద్ద ప్రాధాన్యం ఇవ్వడం లేదు. శుభ్రమైన తాగునీరు, పారిశుద్ధ్యం ఉన్నా, శుభ్రతా అలవాట్లు లేకపోతే మల-ముఖం ద్వారా వచ్చే సంక్రమణలను నివారించలేం.



# రెండేళ్లలో మెగా హీరోలు 8 ఫ్లాపులు ఇచ్చారా.. బన్నీ ఒక్కడే నిలబడ్డాడు..!

టాలీవుడ్‌లో మెగా ఫ్యామిలీకి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మెగా ఫ్యామిలీ నుంచి చిరంజీవి, పవన్ కళ్యాణ్, అల్లు అర్జున్, రామ్ చరణ్, వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్, వైష్ణవ్ తేజ్, అల్లు శిరీష్ లాంటి ఎనిమిది మంది హీరోలు ఉన్నారు. వీరి సినిమాలు ప్రతీ ఏడాది ప్రేక్షకుల ముందు వస్తుంటాయి. టాలీవుడ్‌లో మెగా ఫ్యామిలీకి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మెగా ఫ్యామిలీ నుంచి చిరంజీవి, పవన్ కళ్యాణ్, అల్లు అర్జున్, రామ్ చరణ్, వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్, వైష్ణవ్ తేజ్, అల్లు శిరీష్ లాంటి ఎనిమిది మంది హీరోలు ఉన్నారు. వీరి సినిమాలు ప్రతీ ఏడాది ప్రేక్షకుల ముందు వస్తుంటాయి. కానీ, ఇటీవల కాలంలో వీరి సినిమాలు బాక్సాఫీస్ దగ్గర సత్తా చూపలేకపోతున్నాయి. గత రెండు సంవత్సరాల్లో ఈ కుటుంబానికి చెందిన ఎనిమిది సినిమాలు డిజాస్టర్లుగా నిలిచి, దాదాపు రూ.400 కోట్లకు పైగా నష్టాలను తీసుకొచ్చినట్టు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.అల్లు అర్జున్ మాత్రం పుష్ప 2తో ఇండస్ట్రీ రేంజ్ హిట్‌ను అందుకున్నారు. మిగిలిన మెగా హీరోలతో పోలిస్తే ఆయన సినిమా కమర్షియల్‌గా కూడా భారీ విజయాన్ని సాధించింది. 2023లో చిరంజీవి హీరోగా వచ్చిన భోళా శంకర్ సినిమా ఘోర పరాజయాన్ని చవిచూసింది. మెహర్ రమేష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం తక్కువ బజ్‌తో వచ్చినా, ఆఖరికి రూ.55 కోట్ల వరకు నష్టం మిగిల్చినట్టు సమాచారం.ఇక పవన్ కళ్యాణ్ నటించిన హరి హర వీరమల్లు చిత్రం బాక్సాఫీస్ వద్ద అతిపెద్ద డిజాస్టర్‌గా నిలిచి రూ.85 కోట్ల నష్టం మిగిల్చింది. అలాగే, సాయి ధరమ్ తేజ్‌తో కలిసి నటించిన బ్రో చిత్రం కూడా డిజప్పాయింట్ చేసి రూ.40 కోట్ల నష్టాన్ని తీసుకొచ్చింది. పవన్ నుండి రాబోయే ఓజీపై మెగా అభిమానుల ఆశలు పెట్టున్నారు.ఇక శంకర్ దర్శకత్వంలో తెరకెక్కి భారీ అంచనాల నడుమ ప్రేక్షకుల ముందుకు వచ్చిన గేమ్ ఛేంజర్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఈ చిత్రం సంక్రాంతికి విడుదలై భారీ హైప్ మధ్య రిలీజ్ అయినా, చివరకు దాదాపు రూ.100 కోట్ల నష్టాన్ని మిగిల్చింది. వరుణ్ తేజ్ నటించిన గాండీవధారి అర్జున, ఆపరేషన్ వాలెంటైన్, మట్కా..ఈ మూడు సినిమాలూ వరుసగా ఫెయిలయ్యాయి. ఈ మూడు చిత్రాలు కలిపి దాదాపు రూ.80 కోట్ల నష్టాన్ని తెచ్చినట్టు ట్రేడ్ వర్గాల అంచనా. ఉప్పెనతో మంచి హిట్ అందుకున్న వైష్ణవ్ తేజ్, ఆ తర్వాత వచ్చిన సినిమాలతో అదెంతా నిలబెట్టుకోలేకపోయాడు. ఆదికేశవ చిత్రం పెద్దగా ఆడకపోవడంతో దాదాపు రూ.27 కోట్ల నష్టం మిగిలిందని సమాచారం. ఇలా గత రెండు సంవత్సరాల్లో మెగా ఫ్యామిలీ నుండి వచ్చిన ఎనిమిది సినిమాలు డిజాస్టర్‌గా నిలిచి, కలిపి రూ.400 కోట్ల వరకు నష్టాలు తీసుకొచ్చాయని అంటున్నారు. ప్రస్తుతం మెగా అభిమానులంతా

# పరేడ్‌లో జంటగా కనిపించిన విజయ్ దేవరకొండ- రష్మిక



మరికొద్ది రోజులలో విడుదల కానున్న ఓజీ, విశ్వంభర, లాంటి సినిమాలపై చాలా హెూప్స్ పెట్టుకున్నారుఅమెరికాలోనిన్యూయార్క్‌లోనిర్వ హిం చిన 43వ వార్షిక ఇండియా డే పరేడ్ గ్రాండ్‌గా జరిగింది. భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జాతీయ ఉత్సవాలుగా జరుపుకునే క్రమంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ప్రతి సంవత్సరం ఈ పరేడ్‌ను నిర్వహిస్తూవస్తుంది.భారత79వస్వాతం త్ర్యది నోత్సవాన్నిపురస్కరి ంచుకుని భారత కాన్సులేట్ ఆధ్వర్యంలో అమెరికాలో అతిపెద్ద భారతీయ పరేడ్ అయిన "ఇండియా డే పరేడ్" అత్యంత ఘనంగానిర్వహించారు.అమెరికాలోని న్యూయా ర్క్‌లో నిర్వహించిన 43వ వార్షిక ఇండియా డే పరేడ్ గ్రాండ్‌గా జరిగింది. భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జాతీయ ఉత్సవాలుగా జరుపుకునే క్రమంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ప్రతి సంవత్సరం ఈ పరేడ్‌ను నిర్వహిస్తూ వస్తుంది. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత కాన్సులేట్ ఆధ్వర్యంలో అమెరికాలో అతిపెద్ద భారతీయ పరేడ్ అయిన "ఇండియా డే పరేడ్" అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు వేలాదిమంది భారతీయ అమెరికన్లు, విదేశీ స్నేహితులు హాజరయ్యారు. ప్రముఖ సినీతారలు రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ ఈ కార్యక్రమానికి 2025 సంవత్సరానికి గాను "గ్రాండ్ మార్షల్స్"గా హాజరై పరేడ్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరిద్దరూ భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని ప్రతినిధిగా చాటి చెప్పారు.వేదికపై కాంగ్రెస్ సభ్యుడు శ్రీ థానేదార్, న్యూయార్క్ మేయర్ ఎరిక్ ఆడమ్స్, పార్లమెంటు సభ్యుడు సత్నామ్ సింగ్ సంధు తదితర ప్రముఖులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయుల ఐక్యత, శ్రమ, సంస్కృతి విశిష్టతను వారు కొనియాడారు. "భారత్ వెలుపల అతిపెద్ద పరేడ్ వేడుకను న్యూయార్క్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం రూపంలో జరుపుకున్నాం. వేడుకల్లో పాల్గొన్న అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ పరేడ్‌ను ఇంత గొప్పగా నిర్వహించినందుకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ %చ్-చీజీ-చీజు%కి ప్రత్యేక ధన్యవాదాలు అని కాన్సులేట్ పేర్కొంది.దేశం దాటి ప్రపంచానికి భారత్ గొప్పతనాన్ని చాటి చెప్పే ఈ వేడుక, భారతీయులు గర్వపడేలా చేసింది. ఇక ఈసారి న్యూయార్క్ లో జరిగిన ఇండియన్ పరేడ్ లో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న గెస్టులుగా హాజరు కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఇద్దరూ కలిసి పరేడ్ లో పాల్గొనడంతో వారి ఇద్దరి ఫోటోలు, వీడియోలు వైరల్ గా మారాయి. ఇక ఇప్పుడు సమ్మె కారణంగా షూటింగ్స్ ఆగడంతో పరేడ్ తర్వాత రష్మిక- విజయ్ వెకేషన్

# శ్రీదేవి, రాఘవేంద్రరావు వల్లే ఆ సినిమా హిట్టయింది



తన సినీ ప్రస్థానంలో మైలురాయిగా నిలిచిన 'ఆఖరి పోరాటం' సినిమాపై అగ్ర నటుడు అక్కినేని నాగార్జున ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఆ భారీ విజయం సాధించిన చిత్రంలో తానొక బొమ్మలా మాత్రమే ఉన్నానని, అసలు విజయం దర్శకుడు రాఘవేంద్రరావు, నటి శ్రీదేవిలకే దక్కుతుందని చెప్పారు. నటుడు జగపతి బాబు హెూస్ట్‌గా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్ షోలో పాల్గొన్న నాగార్జున, తన కెరీర్ ఆరంభంలోని అనేక సంగతులను గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కమర్షియల్ చిత్రాల్లో 'ఆఖరి పోరాటం' నాకు పెద్ద విజయాన్ని అందించింది. కానీ నిజం చెప్పాలంటే ఆ సినిమాలో నేను చేసింది ఏమీ లేదు. దర్శకుడు రాఘవేంద్రరావు, శ్రీదేవికే క్రెడిట్ దక్కుతుంది" అని నాగార్జున తన అనుభవాన్ని పంచుకున్నారు. కెరీర్ తొలినాళ్లలో తనను ప్రేక్షకులు 'నాగేశ్వరరావు గారి అబ్బాయి'గానే చూసేవారని, అయితే 'మజ్ను' చిత్రం తర్వాతే తనలోని నటుడిని గుర్తించారని ఆయన తెలిపారు.

నెల రోజులు ఆయన వెంటపడ్డాను!

ఇదే కార్యక్రమంలో 'గీతాంజలి' సినిమా అవకాశం ఎలా వచ్చిందో కూడా నాగార్జున వివరించారు. "మణిరత్నం తీసిన 'మౌనరాగం' చూసి ఆయన దర్శకత్వంలో నటించాలని బలంగా అనుకున్నా. ఆయన ఎక్కడ వాకింగ్‌కు వెళతారో తెలుసుకుని, దాదాపు నెల రోజుల పాటు ఆయన వెంటపడ్డాను. మొదట ఆ కథను తమిళంలో తీయాలని ఆయన అనుకున్నారు. కానీ, నేను పట్టుబట్టి తెలుగులో తీయమని ఒప్పించాను. అలా 'గీతాంజలి' నాకు మరపురాని హిట్‌గా నిలిచింది" అని వెల్లడించారు.తాను నటుడిగా మారడానికి నాగార్జున ప్రోత్సాహమే కారణమని జగపతి బాబు ఇదే షోలో తెలిపారు. నాగార్జున, జగపతి బాబుల మధ్య జరిగిన ఈ సరదా సంభాషణ ప్రస్తుతం 'జీ 5' ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో ప్రసారం అవుతోంది.

# నాకు మందు తాగే అలవాటు ఉంది

తెలుగులో వరుస విజయాలతో 'గోల్డెన్ బ్యూటీ'గా పేరు తెచ్చుకున్న నటి సంయుక్త మీనన్, ఇటీవల తాను చేసిన కొన్ని వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. తనకు మద్యం సేవించే అలవాటు ఉందని ఆమె బహిరంగంగా చెప్పడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.అయితే, తాను రోజూ మద్యం తీసుకోనని, కేవలం తీవ్రమైన ఒత్తిడి లేదా ఆందోళనగా అనిపించిన సందర్భాల్లో మాత్రమే కొద్దిగా తీసుకుంటానని ఆమె స్పష్టం చేశారు. మానసిక ప్రశాంతత కోసం అప్పుడప్పుడు ఇలా చేస్తానని సంయుక్త వివరించారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు.పవన్ కల్యాణ్ 'భీమ్లా నాయక్' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన సంయుక్త, ఆ తర్వాత 'సార్', 'విరూపాక్ష'తో పాటు పలు చిత్రాలతో విజయాలు అందుకున్నారు.బాలకృష్ణతో కలిసి నటించిన 'అఖండ 2' సినిమా ప్రీప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. 'స్వయంభు', 'నారి నారి నడుమ మురారి', పూరి జగన్నాథ్, విజయ్ సేతుపతి చిత్రాల్లో ఆమె నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాలు షూటింగ్ జరుపుకుంటున్నాయి.



# కూలీలో అదరగొట్టిన లేడీ విలన్

లోకేష్ కనగకార్ దర్శకత్వంలో తెరకెక్కిన కూలీ సినిమా ప్రస్తుతం థియేటర్లో దూసుకెల్తుంది. రజనీకాంత్ - లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో వచ్చిన ఈ చిత్రం భారీ విజయాన్ని సాధించగా, ఈ సినిమాలో లేడీ విలన్ గా కనిపించిన కళ్యాణి పాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అయితే, ఈ కళ్యానీ ఎవరో కారు.. కన్నడ నటి రచితా రామ్.. తమిళ చిత్రసీమలో తొలిసారిగా "కూలీ"లోని కళ్యాణి పాత్ర ద్వారా లేడీ విలన్‌గా పరిచయం అయ్యింది.2013లో దర్శన్‌తో కలిసి "బుల్బుల్" సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసిన రచితా రామ్, ఆ చిత్రం విజయంతో వరుస అవకాశాలు అందుకుంది. కన్నడలో ఉపేంద్ర, పునీత్ రాజ్‌కుమార్, దర్శన్ వంటి స్టార్ హీరోలతో పలు చిత్రాలలో నటించింది.రచితా రామ్ తెలుగులోనూ నటించింది. 2022లో కళ్యాణ్ దేవ్ హీరోగా వచ్చిన "సూపర్ మచ్చి" సినిమాతో తెలుగు తెరకు రచితా పరిచయమైంది. అయితే ఆ చిత్రం విఫలమవడంతో, ఆమెకు టాలీవుడ్‌లో మరో అవకాశం రాలేదు. కన్నడలో స్టార్ హీరోలతో పలు చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్న ఈ నటి, ఇప్పుడు కోలీవుడ్‌లో లేడీ విలన్‌గా అడుగుపెట్టడం సినిమా వర్గాల్లో ఆసక్తి రేపుతోంది.






# పవన్ కల్యాణ్ 'ఓజీ' నుంచి 'కన్మణి' ప్రియాంక అరుల్ మోహన్ లుక్ విడుదల

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'ఓజీ' నుంచి ఓ కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న ప్రియాంక అరుల్ మోహన్ ఫస్ట్ లుక్‌ను శనివారం చిత్ర బృందం అధికారికంగా విడుదల చేసింది. ఈ చిత్రంలో ఆమె 'కన్మణి' అనే పాత్రలో కనిపించనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ పోస్టర్‌కు అభిమానుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది.'రన్ రాజా రన్', 'సాహెూ' చిత్రాల ఫేమ్ సుజీత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. పవన్ కల్యాణ్‌ను మునుపెన్నడూ చూడని శక్తివంతమైన గ్యాంగ్‌స్టర్ పాత్రలో చూపించబోతున్నారు. ఈ చిత్రంలో పవన్ కల్యాణ్ 'ఓజాస్ గంభీర' అనే పాత్రలో నటిస్తుండగా, ఆయన సరసన ప్రియాంక అరుల్ మోహన్ నటిస్తున్నారు. తాజా పోస్టర్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.ప్రముఖ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. భారీ తారాగణంతో, ఉన్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com